# Voice of Truth International
# Vol - 18

## విషయసూచిక

### Editorials :


The Blessing of Persecution 3

Sharing The Feedback 6

దేవుడు-దేవుని వాక్యము

దేవుడు ఆత్మయై యున్నాడు 8

దేవుడు సదా కాలము మనకు దేవుడై యున్నాడు 12

దేవుడు స్టేజిమీద కాదుగాని సింహాసనము మీద ఉన్నారు 14

యెహోవా కొండలకు దేవుడే గాని లోయలకు కాదా? 16

బైబిలు-విజ్ఞాన శాస్త్రము

బైబిలు ఇచ్చుటను గూర్చిన గ్రంథము 19

ఆకాశములు వివరించుచున్నవి 23

ఇదంతా ఎట్లు ఆరంభమయ్యింది? 26

పరిణామమా? లేక సృష్టా? 28

సత్యవాక్యమును సరిగ విభజించుట 30

క్రీస్తు- క్రైస్తవ్యము

విధేయత 33

సత్రములో చోటులేదు 35

క్రీస్తు సువార్త యేమిటి? 37

యేసు తన కాలము నాటి సంస్కృతి పాటించెనా? 39


యేసు హృదయములోనికి 42

క్రియలో క్రైస్తవ్యము

నీలో యున్న క్రీస్తును నీముఖమే కనుబరచును 45

విశ్వాసమా లేక అవకాశమా? 47

| | |
|---|---|
| క్రైస్తవులను దేవుడు ఆదుకొనును | 50 |
| సత్యమును పంచుకొనుట సులువే | 52 |
| దేవునికి లోబడుడి | 54 |
| క్రైస్తవుడు నశించగలడా? | 55 |
| **విశ్వాసము- బాప్తిస్మము-రక్షణ** | |
| ఎవరి విశ్వాసము గొప్పది? | 57 |
| బాప్తిస్మము యొక్క ప్రత్యేకత | 60 |
| పరిశుద్ధాత్మ బాప్తిస్మము-నీటి బాప్తిస్మము | 63 |
| ఒక మంచి రోజు | 65 |
| మొదటి మానవుడైన ఆదాము | 67 |
| **సంఘము** | |
| దేవుని వాక్యము, రాజ్య విత్తనము | 70 |
| వ్యత్యాసమును వివేచించుట | 73 |
| సంఘాభివృద్ధి | 75 |
| క్రీస్తు ఎన్ని సంఘములు నిర్మించారు? | 77 |
| ఒక్క మాటలో యున్న శక్తి | 80 |
| **సంఘారాధన** | |
| నేను వారి మధ్య నుందును | 82 |
| ప్రభువు దినాన్ని నీవు ఎట్లు పరిగణించుచున్నావు? | 85 |
| పెంతెకొస్తు దినము | 87 |
| **ప్రసంగమాలిక** | |
| దేవుడు మానవునికిచ్చేది, పంపించేది | 90 |
| **ప్రత్యేకాంశములు:** | |
| ధనము యొక్క దీవెనలు | 92 |



# THE BLESSINGS OF PERSECUTION

*J.C Choate*

**Editor - in - Chief**

Persecution is a form of oppression, opposition, rejection, and punishment. It is directed to those who may not believe and practice things that others do. It is to hurt, punish, frighten, and to discourage its acceptance and practice. It is not something you want but something you may have to tolerate. The Bible has a lot to say about this.

In the sermon on the mount, Jesus said, "Blessed are they which are persecuted for righteousness sake: for theirs is the kingdom of heaven. Blessed are ye, when men shall revile you, and persecute you, and shall say all manner of evil against you falsely, for my sake. Rejoice, and be exceeding glad: for great is your reward in heaven: for so persecuted the prophets which were before you" (Matthew 5:10-12).

Jesus said that many of the prophets were killed and the Hebrew writer talked about all of the faithful of God and of the many things they suffered for the Lord. He said, "Who through faith subdued kingdoms, wrought righteousness, obtained promises, stopped the mouths of lions, quenched the violence of fire, escaped the edge of the sword, out of weakness were made strong, waxed valiant in fight, turned to fight the armies of the aliens. Women received their dead raised to life again: and others were tortured, not accepting deliverance; that they might obtain a better resurrection: And others had trial of cruel mockings and scourgings, yea, moreover of bonds and imprisonment: They were stoned, they were sawn asunder, were tempted, were slain with the sword: they wandered about in sheepskins and goatskins; being destitute, afflicted, tormented; (of whom the world was not worthy:) they wandered in deserts, and in

mountains, and in dens and caves of the earth. And these all, having obtained a good report through faith, received not the promise: God having provided some better thing for us, that they without us should not be made perfect" (Hebrews 11:33-40).

Even though Christ lived a good life and went about doing good, still there were those who opposed him, even the religious leaders of His day. This resulted in Him being betrayed, given a false trial, abused and mistreated, and finally crucified upon a cruel cross (Matthew 27, 28).

After the Lord's death, burial, and resurrection, and His return to the Father in Heaven, the Apostles gathered in Jerusalem as instructed by the Lord Himself (Luke 24:49; Acts 1:8). They received the power of the Holy Spirit and preached the gospel to the masses that were gathered there on the day of Pentecost (Acts 2:1-4; Acts 2:38). As a result, some 3,000 obeyed the Lord and the saved were added to the church (Acts 2:41,47).

It didn't take long for the enemy, even the religious leaders of the day, to take note of the Apostles' work and the growth of the church. They responded with threats, having Peter and John beaten, and then by putting them in prison. The Lord was with them, however, and they continued to preach Christ and the church continued to grow (Read Acts 3 and 4). Stephen was martyred for the Lord (Acts 7) and by the time we get to Acts 8 we read about a man by the name of Saul who took the lead in peresecuting God's people. As bad as this was, it only added fuel to the fire. We read that even though the disciples were scattered abroad that they went everywhere preaching the word (Acts 8:4).

In Acts 9 we read of Saul himself being converted to the Lord and he spent the rest of his life spreading the cause of Christ. He was persecuted, as were the other Apostles, and the Christians in general, but in spite of this, within less than 30 years the gospel was taken into all the world (Colossians 1:23). Actually, the persecution itself went a long way in making it possible for the gospel to spread so rapidly to all mankind. That does not mean that the Apostles and the disciples as a whole were mean and ugly and purposely did things to provoke the enemy to react as they did. They were not looking for trouble, wanting to suffer, and to die. Neither were they trying to force Christianity on their neighbors. Rather, their desire was to do good only and to live at peace with their fellowman. Those who chose not to follow Christ, how ever, struck back with a visciousness that was unbelievable. They did everything


they could to wipe out Christianity but they were not successful. The Lord was with His people and the persecution only caused them to be more determined to follow the Lord and to spread His cause.

What about today? There is some persecution in different parts of the world. There are those who will not allow freedom of religion. There are others who do all they can to slow Christianity down or to give it a bad name. There are numerous other forms of persecution and opprosition. But in spite of that, we generally live in a world where we can easily move about and preach Christ. The enemy of Christianity today is materialism, worldliness, and ourselves in that we do not do more than we do to spread the Lord's cause.

We may be assured, however, that when we believe in the Lord enough, and we as the Lord's people go throughout the world preaching, and converting, and doing good works, then that will get attention. And if we do enough of that in any one country, even in our own country, and the other countries of the world, then there will be opposition. That opposition will take many forms, but it can also become violent. It is not that we would want to do anything bad to bring about such persecution, and it is certainly not that we want to be persecuted, but when we do the Lord's will, and we teach enough, baptize enough, start enough new congregations, then that will automatically bring opposition.

What will be the result of all of this? If we will remain faithful to the Lord, and be determined to continue to do the work the Lord has given us to do, then it will result in the strengthening of the church, evangelizing the world, converting more souls to Christ than ever before, and changing the world for Christ. With persecution, the news media will help to spread the word. It will be in the newspapers, on the radios, and TV's of the world. This will result in people coming to know of Christ and His church that would have never known about it otherwise. And those who are doing the persecuting themselves will be helping to spread Christianity instead of wiping it out.

Because of the foregoing, as bad as it is, and the suffering that it brings, still persecution is a blessing in the end. Remember, that if we will be faithful to the Lord, He will be with us, bless us, and in the end, will give us and His people victory. Don't forget that Paul said, "Yea, and all that will live godly in Christ Jesus shall suffer persecution" (2 Timothy 3:12).



# SHARING THE FEEDBACK BYRON NICHOLS

*Byron Nichols*
**Managing Editor**

I decided that it might be well for me to use my space in this issue to let you see for yourself the kind of feedback that we continually receive regarding this work. As you read the following excerpts, please understand that you are seeing only a very small portion of the comments that come in regularly.

"TVOTI is such an attractive book that it makes you want to open and start reading, and the subjects are so timely and to the point. It has caused me to think more seriously about the mission field and the true love of the truth of God's Word". (Georgia)

"TVOTI just couldn't be improved upon any way you tried. I just couldn't wait to write you for additional copies to share with others."

(Oklahoma)

"I believe it is one of the finest publications to be found anywhere. Having spent ten years overseas, I can readily see how appealing it is to those in other lands." (Florida)

" I want to tell you that you are doing a marvellous job in the world, especially to some of us who have been deprived from getting resources to improve upon a spiritual development in the Lord." (Ghana)

"Recently we have had some family members go into denominationalism. These publications have been of great value in trying to bring them back." (Tennessee).

"We in the church here are so grateful to you for an easy to read, easy to understand publication . We look forward to each issue with much enthusiasm." (Texas).

"After picking up your book, **The Voice of Truth,** I knew I had to have it. It is so plain, honest, true, and spiritual." (Michigan)

"We like what you are doing with TVOTI. We believe there

definitely is a need for quality literature such as you are producing. We see a great potential with using TVOTI in our outreach here." (elder, Kansas)

"Keep up the good work. I'm still putting copies in seatback pocket of airlines we fly." (Texas)

"I do enjoy reading each issue so much. I think every congregation should provide these. I feel it would be worthwhile." (Mississippi)

"I have received so many comments of praise for your quarterly publication. Thank you for making it available to us. We surely do appreciate you" (Tennessee)

"I am a brother in the chruch of Christ, and after studying from your publication I saw the actual truth you are proclaiming in the ministry of Christ. I shall be very grateful if this application could be considered. Kindly send me useful magazine." (Nigeria)

"I appreciate the hard work you put into this effort. I know from my mission activity and some of the responses I get from individuals that this publications is making an impact." (missionary from Alabama)

"We are delighted to renew our subscription. The magazine has indeed been a blesssing to us. We appreciate the soundness of the articles and the variety of topics they cover. Thank you for such a useful, high-quality magazine." (Oklahoma)

"Without a doubt in my mind, TVOTI is the best publication by our brethren." (retired director of school of preaching)

"The articles are outstanding. I appreciate the commitment to the truth and the evangelistic fervor of this great publication. Every home could well use this book." (preacher, Alabama)

"These magazines are very helpful to us in teaching the saving Gospel to local people, and we use some materials for strengthening newborns in their faith. Some of the articles are translated into Russian and Latvian and used while preaching the Gospel." (Latvia)

"For worldwise soul-winning and evangelilzing efforts, your publication in the best in the brotherhood. TVOTI is an idea whose time was long overdue." (editor of a gospel publication)

"I have never enjoyed a church publication so much. I love the way it teaches the Gospel with every page." (Wisconsin)

"We just got several copies of the latest issue of the magzine and are using them here in our work. It continues to be a great tool." (New Zealand)

Brethren, please help TVOTI to have an even greater impact in the world.

# దేవుడు ఆత్మయై యున్నాడు

## (God is Spirit)

*-Otis Gatewood*

పరమందొక దేవుడున్నాడు! అది మనకెట్లు తెలియును? ఏలయనగా దేవుడు ఆత్మయై యున్నాడు. సమరయస్త్రీతో మాట్లాడుచు క్రీస్తు దేవుని అట్లు నిర్వచించారు (యోహాను 4:24).

**దేవుడు సర్వాంతర్యామి:**

దేవుడు ఆత్మయై యున్నాడనుటలో క్రీస్తు యొక్క భావం యేమిటి? అట్లు చెప్పుటలో దేవుడు ఒకపర్వతమునకుగాని, ఆలయము నకు గాని పరిమితి చేయబడిన వాడు కాదని యేసు సమరయ స్త్రీకి వివరించారు. దేవుడు భౌతిక స్థలములను,వస్తువులను అధిగ మించి అన్నిచోట్ల అన్ని సమయములయందు ఉన్నవాడు.

అపొ.కా.7:49 ఇట్లు చెప్పుచున్నది. "ఆకాశము నా సింహాసనము, భూమి నా పాద పీఠము, మీరు నా కొరకు ఏలాటి మందిరము కట్టుదురు? నా విశ్రాంతి స్థలము యేది? ఇవన్నియు నా హస్త కృతములు కావాయని ప్రభువు చెప్పుచున్నాడు అని ప్రవక్త పలికిన ప్రకారము సర్వోన్నతుడు హస్త కృతాలయములలో నివసింపడు."

సొలొమోను యిట్లు చెప్పాడు: "నిశ్చయముగా దేవుడు ఈ లోకమందు నివాసముచేయడు, ఆకాశమహాకాశములు సయితము నిన్ను పట్టజాలవు. నేను కట్టించిన ఈ మందిరము ఏలాగు పట్టును?" (1 రాజులు 8:27).

యిర్మియా 23:23-24 ఇట్లు చెప్పుచున్నది: "నేను సమీపమున నుండు దేవుడను మాత్రమేనా? దూరమున నుండు దేవుడను కానా? యెహోవా సెలవిచ్చిన మాట ఏదనగా-నాకు కనబడకుండ రహస్య స్థలములలో దాగగల వాడెవడైన కలడా? నేను భూమ్యాకాశముల యందంతట నున్నవాడను కానా? యిదే యెహోవా వాక్కు".

భక్తుడైన దావీదు ఇట్లు చెప్పాడు "యెహోవా, వెనుకను, ముందును నీవు నన్ను ఆవరించి యున్నావు, నీ చేయి నామీద ఉంచియున్నావు. నీ ఆత్మయొద్ద నుండి నేనెక్కడికి పోవుదును? నీ సన్నిధినుండి నేనెక్కడికి పారిపోవుదును? నేను ఆకాశమున కెక్కినను నీవు అక్కడను ఉన్నావు. నేను పాతాళమందు పండుకొనినను నీవు అక్కడను ఉన్నావు. నేను వేకువ రెక్కలు కట్టుకొని సముద్ర, దిగంతములలో నివసించినను అక్కడను నీ చేయినన్ను నడిపించును. నీ కుడిచేయి నన్ను పట్టుకొనును".

ఈ లేఖన భాగములన్నియు యేసు సమరయ స్త్రీతో చెప్పిన గొప్ప సత్యమును, అనగా దేవుని ఏదోఒక స్థలమునకు పరిమితి చేయలేమను సత్యమును నిర్ధారించుచున్నవి. దేవుడు సర్వాంతర్యామి, అంటే ఆత్మగా ఆయన అన్ని ప్రదేశములలో, అన్నివేళలలో యున్నవాడు గనుక మనం ఎక్కడ వుండి విన్నవించుకొనినను, ఆయన ఆలకించును. దేవుడు ఎంత గంభీరుడంటే ఆయన ఈ విశ్వాన్నంతటినీ ఆవరించుకొని యున్నాడు. అయినను ఆయన ఎంత చిన్నవాడంటే ఆయన మన హృదయాల్లో నివసించును! "నేను మహోన్నతమైన పరిశుద్ధ స్థలములలో నివసించువాడను, అయినను వినయము గలవారి ప్రాణమును ఉజ్జీవింప జేయుట కును, నలిగిన వారి ప్రాణమును ఉజ్జీవింపజేయుటకును వినయము గలవారి యొద్దను దీనమనస్సు గలవారి యొద్దను నివసించు చున్నాను" అని యెషయా 57:15లో ఆయన చెప్పారు. క్రైస్తవులు దేవుని ఆలయమై యున్నారని, దేవుడు వారిలో నివసించుచున్నాడని 2 కొరింధి 6:16లో చెప్పబడియున్నది, యిది క్రైస్తవులందరికీ గొప్ప ఆదరణ కలిగించును. ఆయన అన్నీ వీక్షించుచున్నారని, మన ప్రార్ధనలు విని వాటికి జవాబిచ్చునని తెలిసికొనుట ఎంతో ఆశ్చర్యము.

**ఆత్మ తనకు తానే ఎరిగియుండును:**
(Spirit is Self Conscious)

భౌతిక వస్తువులకు భిన్నంగా ఆత్మ ఎరిగియుండును. ఆత్మ తనకుగా తానును, తనతో సంబంధము గల సమస్తాన్ని ఎరిగియుండును. తమ యొక్క ఎరుకలో పరిమితిగల జంతువులకు మానవులకు భిన్నముగా పరిపూర్ణ ఆత్మయైన దేవుడు సమస్తమును ఎరిగియున్నారు. నేను ఉండునను వాడను అని దేవుడు మోషేకు ప్రకటించినప్పుడు (నిర్గమ 3:14), ఆయన తన ఉనికిని గూర్చి తాను ఎరిగినవాడనని, నిజానికి ఆయనే ఉన్నవాడనని ప్రకటించారు. మన గ్రహణశక్తి పరిమితి గలది గాని దేవుని గ్రహణశక్తి సంపూర్ణమైనది, పరిపూర్ణమైనది. ఆయన సమస్తమును ఎరిగి యున్నారు. గనుక ఆయనకు సలహాదారుడు గాని మధ్యవర్తి గాని అక్కరలేదు. నేను అనుదేవుడు నీవు అని పిలవబడుచు ఆయన అని సంభోధించబడుచున్నారు. వినడానికి, సహాయము చేయడానికి ఆయనకున్న శక్తిని గూర్చి ఆయన ఎరిగియున్నారు గనుక ప్రార్ధన ద్వారా మనం ఆయనకు విజ్ఞాపన చేయాలని మనలను ఆయన ఆహ్వానించు చున్నారు. పరిపూర్ణ ఆత్మ అట్టివాడు. దేవుడు అట్టివాడు.

**ఆత్మస్వీయ దర్షకత కలిగి యుండును:**
(Spirit is self Directive).

ఆత్మస్వీయ నిశ్చయతకు దర్షకతకు శక్తి కలిగియుండును. భౌతిక విశ్వానికి నిశ్చయించుకొనే శక్తి లేదు, అది తన ఉనికికి చలనానికి తనకు వేరైయున్న

శక్తులపై ఆధారపడియున్నది. అయితే తన యిచ్ఛ చొప్పున దేనికైనా ఎప్పుడైనా జరిగించుటకు దేవుడు స్వాతంత్రుడు. ఈ లోకం ఎప్పుడు అంతమవునో ఆయన మాత్రమే ఎరిగియున్నాడు. మరియు సమస్తము పైని ఆయన కంట్రోలు కలిగి యున్నాడు. అవుసరాన్ని బట్టి తగిన రీతిగా దేవుడు తనక్రియలను జరిగించును. మానవుడు పాపము చేస్తే దేవుడు ఖండించును, గాని మారుమనస్సు పొందితే ఆయన క్షమించును.

దేవుడు లోకమును సృజించినప్పుడు ప్రత్యేక ప్రయోజనము కొరకు సృజించెను. సమస్త ప్రయోజనములు తనచిత్త ప్రకారమైన సంకల్పమును బట్టియున్నవి (ఎఫెసీ1:11). యివన్నియు ఆయన చేసిన నిత్య సంకల్పము చొప్పునయున్నవి (ఎఫెసీ 3:11). అందువలన యేదీ ఛాన్సుకు విడిచి పెట్టబడలేదు, సంకల్పించుట యనగా గమ్య ములను ప్రతిష్ఠించుటయని అర్థము. దేవునికి దార్శకత్వ సంకల్పము లేనియెడల ఆయన వ్యక్తిగత ఉనికి యదార్థము కాదు. దేవుడు తనలో తాను సంకల్పించి నప్పుడు, సర్వజ్ఞానము స్వీయ దార్శకత్వము గల ఆత్మవలె ఆయన నిశ్చయించారు, నిర్ణయించారు.

**ఆత్మ ఆత్మతో లీనమవును:** (Spirit Communes with Spirit)

దేవుడు ఆత్మయై యున్నాడని యేసు చెప్పినప్పుడు ఆరాధనలో మానవుని ఆత్మకు దేవుని ఆత్మకు కలయిక సంభవించును. మానవుని ఆత్మదైవాత్మలోలీనమై ఆత్మయైన దేవుని ఆరాధించునని ఆయన యొక్క భావము. అయితే భౌతిక విశ్వములో యున్న దేనిని ఆరాధించినను మానవునికి యదార్థమైన సహవాసము లభించదు. ఏలయనగా దానిలో ఆత్మలకలయిక సంభవించదు. పాటలను వినువాడును, వాని ప్రార్థనల నాలకించు వాడునైన దేవుని మానవుడు ఆరాధించ గోరును. తాను అర్పించు బలులను చూడని, వినని, గ్రహించుకోలేని, స్పందించలేని దానిని మానవుడు ఎందుకు ఆరాధించాలి? గ్రహించు కోలేని దానితో మానవుని ఆత్మలీనమవదు, సహవసించదు, "నిశ్చయముగా కొండల మీద జరిగినది మోసకరము, పర్వతముల మీద చేసిన ఘోష నిష్ప్రయోజనము. నిశ్చయముగా మా దేవుడైన యెహోవా వలన ఇశ్రాయేలునకు రక్షణ కలుగును" (యిర్మియా 3:23).

మానవుని ఆరాధన ఆత్మతోను సత్యముతోను జరిగినప్పుడు దేవుడు దానిని మన్నించి సంతోషించును. ఒక ఆత్మ వేరొక ఆత్మతో లీనమవును, అందు వలన దేవుడు జ్ఞానమూర్తి, ఆయన తనకుగా తానును, తనతో సంబంధమున్న ప్రతి దానిని ఎరిగియున్నవాడు.

ఆరాధన ఆత్మల సహవాసము గనుక, ఉన్నత ఆదర్శములు అవునరము.

మానవుడు దేనినైతే కొనియాడతాడో, శ్లాఘింస్తాడో దానిని ఆరాధిస్తాడు, అనుకరిస్తాడు. భౌతిక వస్తువులలో గాని, జంతువులలో గాని, వృక్షములలోగాని అతడొక ఉన్నత ఆదర్శాన్ని కనుగొన లేడు. ఏలయనగా సహజంగా మానవుడు ఒక వృక్షమువలెగాని, రాతివలెగాని, కుక్కవలెగాని, ఏనుగు వలెగాని యుండగోరడు. మానవుడు కొనియాడి అనుకరించే లక్షణాలు, గుణగణాలు భౌతిక ప్రపంచములో యేమీ లేవు.


అయితే మానవుడు ఆత్మను కొనియాడగలడు, శ్లాఘించగలడు, అనుకరించి ఆరాధించగలడు. మానవుడు అనుకరించి కొనియాడే లక్షణాలను ఆత్మయైన దేవుడు కలిగియుండాలి. వాటితో మానవుడు తనలో అంతర్లీనమైన అవసరాలను తీర్చుకోగలడు. తాను ఆరాధించు ఆత్మయైన దేవుడు తన ఆత్మీయ తృష్ణను తీర్చుచున్నాడని మానవుడు గమనించినపుడు అతడు వినయ విధేయతలతో సాష్టాంగపడి ఆయాత్మను ఆరాధించును, శ్లాఘించును, కొనియాడును, అనుకరించును. దేవుడు ప్రేమించును. కృపచూపించును, దయ గలవాడు, దీర్ఘశాంతుడు, మంచివాడు, దాక్షిణ్యము కలవాడు. ఆదిలో దేవుని స్వరూపము నందు చేయబడిన మానవుడు, ఆత్మీయ వ్యక్తియై ఆగొప్పఆత్మను పునరుద్ధరించెను. దీనిని అపొ.పౌలు చాలచక్కగా ఇట్లు వివరించాడు. "మనమందరము ముసుకులేని ముఖముతో ప్రభువు యొక్క మహిమను అద్దము వలె ప్రతిఫలింపజేయుచు మహిమనుండి అధిక మహిమను పొందుచు ప్రభువగు ఆత్మచేత ఆ పోలికగానే మార్చబడుచున్నాము" (2 కొరింథీ 3:16).

–ఓటిస్ గేట్వుడ్

# దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నాడు

## (Our God Forever)

*-Bill Dillon*



గొప్ప జీవిత రహస్యమును తెలిసికొన గోరుచున్నావా? కీర్తనలు 48:14 యేమి చెప్పుచున్నదో చూడుము: "ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడై యున్నాడు, మరణము వరకు ఆయన మనలను నడిపించును".

ఈ గొప్ప సత్యము బలహీనులకు బలము నిచ్చును; నిరాశ జెందినవారికి ఆదరణ నిచ్చును. నిట్టూర్పులో యున్నవారి ఆత్మకు ఆరోగ్యమునిచ్చును, శ్రమల నొందు వారికి శాంతినను గ్రహించును మరణించు వారికి నిరీక్షణ నొసగును.

ఈదేవుడెవరు? ఆయన భూమ్యా కాశములను సృజించారు, అన్ని సంగతులు

ఆయన కంట్రోలులో యున్నవి. ఆయన సూర్యచంద్రులను, నక్షత్రములను కలుగ జేసారు. ఆయన సెలవు లేకుండా ఒక్క పిచ్చుక కూడ నేలకూలదు, ఆయన మన తల వెంట్రుకల సంఖ్య నెరిగినవాడై యున్నారు. ఆయన పక్షుల కాహారమును మానవులకు అనుదినాహారమునను గ్రహించును. ఆయన మనకంటే మనలనే బాగుగా సంరక్షించ గలరు. అవును ఆయనే మనలను సృజించెను. మనమాయన ప్రజలము, ఆయన మేపు గొర్రెలము (కీర్తన 100:3). ఆయన పరిశుద్ధుడు నీతి మంతుడు, కృపగలవాడు, మనలను ప్రేమించువాడు, మనదేవుడు!

ఇంతగొప్ప దేవుని కంటె వేరొకని యందుగాని, వేరొకదాని యందుగాని మనము నమ్మిక యుంచలేము. ఒకానొక దినమందు ఈ భూమియు దానిసమస్త కృత్యములునులయమై పోవును గాని దేవుడు యుగ యుగములు నిలిచియుండును.

దేవుడిచ్చిన జీవితం స్థిర మైనదికాదు. చలనం లేనిది కాదు. అన్ని కాలములలోను మనము కదలింపబడుచున్నాము. జీవితంలో మనం కదలాలి గాని ఏ దిశలో కదలాలి? మనం పైకి వెళ్లు చున్నామా? లేక దిగజారు చున్నామా? దేవుడే మన మార్గదర్శి. ఆయనే వెలుగు. ఆయనలో చీకటి యేమీ లేదు. ఆయన మార్గములు స్థిరమైనవి, ఖచ్చితమైనవి. ఆయన సలహాలు విలువైనవి. ఆయన జ్ఞానమునకు దేవుడు. జ్ఞానియైన దేవుడు. ఆయన మన శ్రమల నెరుగును. ఆయన మనలో ప్రతివానిని ప్రత్యేకముగా పోషించి సంరక్షించును.

యిది నీ జీవితకాల మంతయు మార్గదర్శిగా యుండ నిమ్ము. మరణము వరకు యుండ నిమ్ము. ఆయన తన దక్షిణబాహువు చేత ప్రేమతో నిన్ను నీతి మార్గములో నడిపించును. ఆయనతో నడిపించ బడితే నీవెన్నడు నశించవు.

–బిల్ డిల్లాన్

"యెహోవా రాజ్యము చేయుచున్నాడు జనములు వణకును.
ఆయన కెరూబులమీద ఆసీనుడై యున్నాడు. భూమి కదలును.
సీయోనులో యెహోవా మహోన్నతుడు
జనములన్నిటిపైన ఆయన హెచ్చియున్నాడు.
భయంకరమైన నీ గొప్ప నామమును వారు స్తుతించెదరు.
యెహోవా పరిశుద్ధుడు
యథార్థతనుబట్టి నీవు న్యాయమును ప్రేమించు
రాజును స్థిరపరచియున్నావు
యాకోబు సంతతిమధ్య నీవు నీతి న్యాయములను జరిగించియున్నావు.
మన దేవుడైన యెహోవాను ఘనపరచుడి ఆయన పాదపీఠము ఎదుట సాగిలబడుడి.
ఆయన పరిశుద్ధుడు" (కీర్తన 99 :1–5).

# దేవుడు స్టేజిమీద కాదు గాని సింహాసనము మీద వున్నారు

## (God is on the Throne, Not on Stage)

*-Dalton Key*



మనము సేవించుచున్న దేవుడు మహా భయంకరమైన దేవుడు. ఆయనను మనం ఆరాధింప బాధ్యులం, ఆయనను గౌరవించాలి. ఆయన మానవుని స్నేహితుడని లేఖనములలో చెప్పబడినను (యెష 4:8; యాకోబు 2:23), ఆయనను మనం ఏవిధముగాను చులకన చేయరాదు. మన దేవుడు ఇంకా సింహాసనముపై ఆసీనుడై యున్నారు (కీర్తన 45:6). మన మార్గముల కంటె ఆయన మార్గములు ఉన్నతమైనవి (యెష 55:9). ఆయన అధికారపూరిత వాక్కు మనందరికీ అంత్య దినమున తీర్పు తీర్చును (ప్రక 20:12).

దేవునికి మనం ఎంత సన్నిహితులమైనను ఆయనయొక్క ఘనతను ఏమాత్రము తగ్గించబడదు. మనదేవుడు మానవ భక్తి గౌరవములకు పాత్రుడు గనుక వినయ భయభక్తులతో మనం ఆయనకు ప్రీతి కరమైన సేవ చేయాలి (హెబ్రీ 12: 28). నిజముగా ఒక మతములో భక్తి భావములు ప్రాధమికమైనవి.

మనం బహిరంగముగా చేయు ఆరాధన భక్తిపూరితముగా యుండాలి. "పరిశుద్ధుల సభలో ఆయన (దేవుడు) మిక్కిలి భీకరుడు. తనచుట్టునున్న వారందరికంటె భయంకరుడు" (కీర్తన 89:7). ఆత్మతోను సత్యముతోను చేయు ఆరాధనలో వినయ విధేయతలు వ్యక్తమగును (యోహా 4:24).

మన ఆరాధనలు కృతజ్ఞతను, సంతోషమును వెలిబుచ్చునవిగా యుండాలనునది వాస్తవము. గాని అవి ఆట పాటలుగా, నాట్య శాలలుగా కనుబడకూడదు. ఆదివారపు ఆరాధన యైనా, సువార్త కూటములు, బైబిలు క్లాసులు అయినా మన ఆరాధన అంతయు వినయ భయభక్తులను సూచించు నవిగా ఉండాలి. "సమస్తమును మర్యాద గాను, క్రమము గాను జరుగ నియ్యుడి" (1 కొరింథీ 14:40).

మన సంఘకూటములలో అరుపులకు, కేకలకు, గంతులకు, చప్పట్లకు తావు లేదు. మానవులకు కాదు దేవునికే ఘనత ఆపాదించు టకు మనం కూడు కొందుము. ఫుట్‌బాల్‌గాని, క్రికెట్‌గాని వీక్షించుటకు ప్రేక్షకుల్లాగా మనం రాముగాని ఆయనను ఆరాధించుటకు కూడి వస్తాము. పరమందలి దేవుని ఆరాధన సమయంలో శారీరక భావోద్రేకములను బయలుపరచు విధానము ఏదయిననుసరే అది సరియైనది కాదు.


ఆరాధన విషయంలో జ్ఞాన హీనమైన ఆసక్తి ప్రమాదకరమైనది. అది విగ్రహారాధనకు, శారీరక కోరికలకు దారి తీయును. చాలమతశాఖలవారు ఈ మార్గమును ఎంచుకొన్నారు. వారి ఆరాధనలు కూటములు మానవుని వినోదము నకే ప్రాధాన్యత ఇచ్చునవిగా యుంటాయి. క్రీస్తు నందలి మన సంతోషాన్ని క్రీస్తువంటి మనస్సు కలిగి పరిశుద్ధమైన రీతిలో వ్యక్తపరచాలి. దాన్ని మన పిల్లలకు బోధించాలి. మన దేవుడు స్టేజి మీద కాదుగాని తన సింహాసనముపై ఆసీనుడై యున్నారు. దీనిని జ్ఞాపకముంచుకోవాలి!

–డాల్టన్‌కీ

# "యెహోవా కొండలకు దేవుడేగాని లోయలకు కాదా?

## (Jehovah is God of the Hills, but is He not of the Valleys?)

*-John Stacy*



"యెహోవా సెలవిచ్చున దేమనగా సిరియనులు యెహోవా కొండలకు దేవుడే గాని లోయలకు దేవుడు కాడని అనుకొందురు; అయితే నేను యెహోవానై యున్నానని మీరు తెలిసికొనునట్లు ఈ గొప్ప సమూహమంతయు నీ చేతికి అప్పగించెదను" (1 రాజులు 20:28).

యెహోవా మరియొక విగ్రహమైన దేవుడేయని సిరియా దేశస్థులు తలంచారు. సిరియనులు ఒక్కో సంగతికీ ఒక్కోదేవుడిని ఏర్పరుచు కొన్నారు. ఉదాహరణకు వారికి ఎండకో దేవుడు, వానకో దేవుడున్నాడు. యెహోవా కొండలకే దేవుడు గాని లోయలకు దేవుడు కాదని వారనుకొన్నారు.

"సిరియా రాజు సేవకులు అతనితో ఈలాగు మనవి చేసిరి. వారి దేవతలు కొండ దేవతలు గనుక వారు మనకంటె బలవంతులైరి. అయితే మనము మైదానమందు యుద్ధము చేసిన యెడల నిశ్చయముగా వారిని గెలుచుదుము" (1 రాజులు 20:23). గనుక ఇశ్రాయేలీయులు మైదానములో తమతో యుద్ధము చేయునట్లు సిరియనులు వారిని రెచ్చగొట్టిరి. మైదానములలో యుద్ధము చేస్తేతాము జయిస్తామని సిరియనులు నమ్మారు. ఏలయనగా వారి అంచనా ప్రకారము ఇశ్రాయేలీయుల దేవుడు కొండలకే గాని మైదానములకు కాదు!

దేవునిగూర్చి మనము కూడ తప్పుగా అంచనా వేస్తాము. దేవుని విషయాని కొచ్చేసరికి సిరియనులవలె మనం అనేక విషయాల్లో తప్పుగా భావిస్తాము. మన జీవిత సందర్భాలకు సంఘటనలకు కొన్నింటికే మనం దేవుని పరిమితి చేస్తాము. ఉదాహరణకు మనం దేవుడు అనారోగ్యానికే దేవుడుగాని ఆరోగ్యానికి కాదనుకొంటాము. మనకేదైనా అనారోగ్యం సంభవిస్తేనే దేవుని తలంచుకొంటాము. గాని ఆరోగ్యంగా యున్నప్పుడేమి చేస్తున్నాము? మన ఆరోగ్యానికి దేవుడే కారకుడని ఎందుకు తలంచము? ఆయనకు ఎందుకు స్తుతి చెల్లించము? రోగము రాగానే దేవుని ప్రార్థిస్తాము, గాని ఆరోగ్యముగా యున్నప్పుడు ఆయనకు స్తుతి చెల్లించము. అనారోగ్యంగా యున్నప్పుడు మనకు దేవుడెంత కావాలో, ఆరోగ్యంగా యున్నపుడు కూడ మనకు ఆయన అంతకావాలి! ఏలయనగా "నాకు వేరుగా యుండి మీరేమియు చేయలేరని" యేసు చెప్పారు (యోహాను 15:5).

రెండవదిగా, దేవుడు కష్టసమయాల్లో దేవుడే గాని సుఖసమయాల్లో కాదను కొంటాము. మనము కష్టాలను, లేమిని ఎదుర్కొనుచున్నపుడు సహాయం కొరకు దేవుని అభ్యర్థిస్తాము. గాని అంతా సుఖంగా యున్నపుడు ఆయనను గూర్చి ఎందుకు ఆలోచించము? ఆర్థిక విషయాల్లో అంతా సుఖంగా కొనసాగుచున్నప్పుడు దేవుని అవసరం మనకు ఇంకా ఎక్కువ యుండాలి. అంతా మంచిగా యున్నప్పుడు మానవుడు దేవుని మరచిపోయే లక్షణం గలవాడు. దేవుడు ఇశ్రాయేలీయులకు ఇట్లు హెచ్చరిక చేసారు: "మీరు మా సామర్థ్యము మా బాహుబలము ఇంత భాగ్యము మాకు కలుగ జేసెనని అనుకొందురేమో, కాగా నీ దేవుడైన యెహోవాను జ్ఞాపకము చేసికొన వలెను. ఏలయనగా...మీరు భాగ్యము సంపాదించుకొనుటకై మీకు సామర్థ్యము కలుగ జేయువాడు ఆయనే" (ద్వితీ 8:17-18). దీనిని మనం జ్ఞాపకం చేసికోవాలి.

మూడవదిగా, దేవుడు కొందరికి ఆదివారం ఉదయముననే దేవుడు గాని సాయంకాలమున కాదు. దేవునికి మనం స్తుతులు కృతజ్ఞతలు చెల్లించాలని ఆదివారం ఉదయం మనం జ్ఞాపకము చేసికొంటాము. ఉదయకాలపు ఆరాధనకు వెళ్తాము గాని

సాయంకాలవు వేళ ఆరాధనకు గైర్హాజరవుతాము. ఆయనకు మనం స్తోత్రం చెల్లింపతగదా? ఆదివారం దినమంతయు, ప్రభువు దినమే. మన యిష్టాను సారంగా సమయాన్ని గడుపుటకు అది మనదినము కాదు, ప్రభువు దినము! అపొ.ఆ. 20:7 ఇట్లు చెప్పుచున్నది: “ఆదివారమున మేము రొట్టె విరుచుటకు కూడి నప్పుడు పౌలు మరునాడు వెళ్లనై యుండివారితో ప్రసంగించుచు, అర్ధరాత్రి వరకు విస్తరించి మాటలాడుచుండెను.” క్రైస్తవులు ఆదివారం రాత్రికూడుకొనిన మంచి ఉదాహరణయిది.

నాల్గవదిగా, అనేకులు దేవుడు ఆదివారాన్నే దేవుడుగాని మిగతా రోజుల్లో కాదనుకొంటారు! ఆదివార మునగాక, మిగతా రోజులలో మన వేష, భాషలను గూర్చి జాగ్రత్తగా యుంటున్నామా? వారం రోజులలో మన ప్రవర్తన ఎట్లుంటాది? ఆది వారం మాత్రమే సత్ప్రవర్తన కలిగి యుండాలని మన దేవుడు కోరుచు న్నారా? 2 కొరింథీ 3:2లో పౌలు యేమి చెప్పాడో తెలుసా? “మను ష్యులందరు తెలిసికొనుచు చదువు కొనుచున్న మా పత్రిక మీరే కారా?” యని అతడు చెప్పాడు. మనం అన్ని రోజులలో అందరికి సజీవమైన మాదిరిగా యున్నాము, యుండాలి.

చివరిగా, దేవుడు మరణము నకే దేవుడు గాని జీవముకు కాదని మనం తలస్తాము. మనందరికీ మరణం తప్పక సంభవిస్తాది. గనుక అందరికి దేవుడు అవసరం. మనకు దేవుని సహాయం ఆదరణ అవుసరం. అయితే జీవించి యుండగానే దేవుని కలిగియుండాలనే కోరిక మనకు ఎంతో ఎక్కువగా యుండాలి. ఆయన శక్తి జీవమునకును భక్తికిని కావలసిన వాటన్నింటిని మనకు దయ చేయుచున్నందున దేవుని గూర్చి నట్టియునైన అనుభవజ్ఞానము మనం జీవించియుండగానే సమృద్ధిగా కలిగి యుండాలి (2 పేతురు 1:3). మానవుడు పరిపూర్ణుడుగా సంతుష్టిగా యుండడానికి దేవుడు సమస్తము దయచేసియున్నారు.

-జాన్ స్టేసీ.

# బైబిలు ఇచ్చుటను గూర్చిన గ్రంథము
## (The Bible, A Book on Giving)

*-V.P. Black*



మత్తయి సువార్తలో ఇచ్చుటను గూర్చి 33 సార్లు చెప్పబడింది. మార్కు సువార్తలో అది ఇరవైసార్లు చర్చించబడింది, లూకా సువార్తలో ఇచ్చుటను గూర్చి 53 సార్లు చెప్పబడింది. ఇచ్చుటను గూర్చి చెప్పని క్రొత్తనిబంధన పుస్తకములు యేమీ లేవు. మిగతా అంశాలన్నిటి కంటే ఇచ్చుటను గూర్చి బైబిలు ఎక్కువ బోధించుచున్నది.

**కయీను హేబెలు:**

"కొంతకాలమైన తరువాత కయీను పొలము పంటలో కొంత యెహోవాకు అర్పణగా తెచ్చెను. హేబెలు కూడ తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చెను. యెహోవా హేబెలును అతని యర్పణను లక్ష్యపెట్టెను; కయీనును అతని యర్పణను లక్ష్య పెట్టలేదు. కాబట్టి కయీనుకు మిక్కిలి కోపము వచ్చి అతడు తన ముఖమును చిన్నబుచ్చుకొనెను" (ఆది.కా. 4:3-5).

హేబెలు తన మందలో తొలుచూలున పుట్టిన వాటిలో క్రొవ్విన వాటిని కొన్ని తెచ్చి తన కృతజ్ఞతను దేవునికి తెలియజేసాడు.

దానివలన తాను పాపినని ఒప్పుకొన్నాడు, వాగ్దానము చేయబడిన మెస్సీయ యందు తన విశ్వాసాన్ని ప్రకటించాడు. అందువలననే "విశ్వాసమును బట్టి హేబెలు కయీను కంటె శ్రేష్ఠమైన బలి దేవునికి అర్పించెను. దేవుడతని అర్పణలను గూర్చి సాక్ష్యమిచ్చి నప్పుడు అతడు విశ్వాసమును బట్టి నీతిమంతుడని సాక్ష్యము పొందెను. అతడు మృతినొందియు ఆ విశ్వాసము ద్వారా మాటలాడుచున్నాడు" (హెబ్రీ 11:4).

విశ్వాసము ద్వారా హేబెలు శ్రేష్ఠమైన బలి అర్పించాడనుటలో, అందులో అతని అర్పణే గాక తన పాపముల కొరకై వధించబడు దానిని కూడ తెచ్చాడను భావము దానిలో యున్నది. దానికి తన మందలో తొలుచూలున పుట్టిన వాటిని ఎంచుకున్నాడు. అది దేవుని క్రమపద్ధతిని బట్టి ఈ లోక పాపములను తీసికొని పోవు దేవుని గొర్రెపిల్లకు గురుతుగా యున్నది. అందుకే "దేవుడతని యర్పణలను గూర్చి సాక్ష్యమిచ్చినప్పుడు" అని యన్నప్పుడు అతడు ఒకటి కంటె ఎక్కువ తెచ్చాడు. విశ్వాసమును బట్టి హేబెలు తన యర్పణలను తెచ్చాడనగా విశ్వాసమునకు అతడు విధేయత చూపించాడన్నమాట. అంటే దాన్ని గూర్చిన ఆజ్ఞ ఇయ్యబడిందని యర్థము. ఆజ్ఞలేని చోట అతిక్రమము కూడ యుండదు. యేమి తేవాలో ఎంత తేవాలో దేవుడు వారికి చెప్పియుండని యెడల కయీను ఏమీ తప్పుచేసి యుండకపోవును. అయితే దేవుడతని ఖండించినందున అతడు దేవుని ఆజ్ఞకు అవిధేయత చూపాడనుట వాస్తవము. అతడు దేవుని ఆజ్ఞను అతిక్రమించాడు.

హేబెలు శ్రేష్ఠమైన బలి అర్పించాడని చెప్పబడింది. అంటే తెచ్చిన వాటిలోను, మొత్తములోను శ్రేష్ఠమైన దానిగా తెచ్చాడు. (He brought greater in quantity as well as in quality) కయీనయితే తగినంత అర్పించలేదు. దేవుని ప్రజలు దేవునికి తగినంత అర్పించక పోతే అయన వారిని శిక్షించునని ఇందును బట్టి గ్రాహ్యమగుచున్నది.

### అబ్రాహాము ఇచ్చినది

మెల్కీసెదెకు "అబ్రామును ఆశీర్వదించి ఆకాశమునకు భూమికి సృష్టికర్తయు సర్వోన్నతుడునైన దేవుని వలన అబ్రాము ఆశీర్వదింపబడును గాకనియు, నీ శత్రువులను నీ చేతికి అప్పగించిన సర్వోన్నతుడగు, దేవుడు స్తుతింపబడును గాక అనియు చెప్పెను. అప్పుడతడు అన్నిటిలో ఇతనికి పదియవ వంతు యిచ్చెను" (ఆది.కా. 14:19-21).

అబ్రాము రాజులను ఓడించి కొల్లగొట్టిన సొమ్ము అంతటిలోను పదియవ వంతు సర్వోన్నతుడైన దేవునికి అర్పించెను. మోషే ధర్మశాస్త్రము ఇయ్యబడక 500 సంవత్సరములకు ముందు యిది జరిగెనని గమనించుదము. గనుక దశమభాగము అర్పించడం మోషే ధర్మశాస్త్రము వలన

గాని, యాకోబు వలన గాని ఆరంభించ బడలేదు.

### యాకోబు ఇచ్చినది

“అప్పుడు యాకోబు-నేను తిరిగి నా తండ్రి యింటికి క్షేమముగా వచ్చునట్లు దేవుడు నాకు తోడైయుండి, నేను వెళ్లుచున్నయీ మార్గములో నన్ను కాపాడి, తినుటకు ఆహారమును ధరించుకొనుటకు వస్త్రములును నాకు దయచేసిన యెడల యెహోవా నాకు దేవుడైయుండును. మరియు స్తంభముగా నేను నిలిపిన ఈ రాయి దేవుని మందిరమగును; మరియు నీవు నాకిచ్చు యావత్తులో పదియవ వంతు నిశ్చయముగా నీకు చెల్లించెదనని మ్రొక్కుకొనెను” (ఆది.కా. 28:20–22).

యాకోబు బెయెర్షెబా నుండి బయలుదేరి హారాను వైపు వెళ్ళుచు రాత్రివేళ ఒక చోట పండుకొనెను. అప్పుడతడొక కల కనెను. ఆ కలలో నిచ్చెన ఒకటి ఆకాశమున కంటుచుండెను. దానిమీద దేవుని దూతలు ఎక్కుచు దిగుచునుండెను. యాకోబు నిద్రలేచి నిశ్చయముగా యెహోవా ఈ స్థలమందున్నాడు అనుకొని అతడు భయపడెను.


మనుష్యులు భయపడిన ప్పుడు, శోధనలలో చిక్కుకొనినప్పు డేమి చేతురో దానినే యాకోబు చేసాడు. అతడు దేవునికి మ్రొక్కుకొన్నాడు! అదేమిటి? తన రాబడి యంతటిలో పదియవ వంతు దేవుని కిస్తానన్నాడు. తాను ఈ నిశ్చయత చేసినప్పుడు యాకోబు చాల బీదవాడే. తరువాత అతడు బహు ధనవంతుడ య్యాడు. అయినను అతడు దేవునికి దశమభాగము నిచ్చుటలో ఎన్నడు వెనుకాడ లేదు. యిదికూడ మోషే ధర్మశాస్త్రమునకు ముందే జరిగిందని గమనించుదము.

### రైతులకు హెచ్చరికలు

“మీరు మీ భూమి పంటను కోయునప్పుడు నీ పొలము యొక్క ఓరలను పూర్తిగా కోయకూడదు; నీ కోతలలో పరిగెను ఏరుకొన కూడదు. నీ ఫల వృక్షముల తోట పరిగెను కూర్చు కొనకూడదు. నీ ఫలవృక్షములు తోటలో రాలిన పండ్లను ఏరుకొనకూడదు, బీదలకును పరదేశులకును వాటిని విడిచి పెట్టవలెను” (లేవీ 19:9–10). ఒకడు తన పంటను కోయునప్పుడు బీదలను జ్ఞాపకం చేసుకోవాలని దీని అర్థము. విశాల హృదయము గల యూదులు తమ పొలము యొక్క ఓరలలో సాధ్యమైనంత ఎక్కువ కోయకుండా బీదలకొరకు విడిచిపెట్టేవారు.

“నీ మొదటి సస్య ద్రవ్యములను అర్పింప తడవు చేయకూడదు. నీ కుమారులలో జ్యేష్ఠుని నాకు అర్పింప వలెను” (నిర్గమ 22:29). దీనిని బట్టి దేవుడు ప్రథమఫలాన్ని, శ్రేష్టఫలాన్ని తనకొరకు అజ్ఞాపించినట్లు తెలిసి కొనగలము. తల్లి దండ్రులు తమ బిడ్డలను దేవునికి అర్పించి నప్పుడు వారిని విడిపించు కొనవచ్చును (లేవీ 3:46–48).

### ఇష్టపూర్వక అర్పణలు



"నీ దేవుడైన యెహోవాకు వారముల పండుగ ఆచరించుటకై నీ చేతనైనంత స్వేచ్ఛార్పణమును సిద్ధపరచవలెను. నీ దేవుడైన యెహోవా నిన్ను ఆశీర్వదించిన కొలది దాని నియ్యవలెను" (ద్వితీ 16:10). స్వేచ్ఛార్పణముగా యిచ్చునప్పుడు ఇచ్చు వాని దాతృత్వమును బట్టి ఇయ్యనగును. స్వేచ్ఛార్పణము విషయములో ఇశ్రాయేలీయుల హృదయ మెట్లుండునో మనం తెలిసికొనుటకు గాను నిర్గమ 36:6–7లో ఇట్లు వ్రాయబడి యున్నది: "మోషే – పరిశుద్ధ స్థలమునకు ఏ పురుషుడైనను ఏ స్త్రీయైనను ఇకమీదట ఏ అర్పణనైనను తేవద్దని ఆజ్ఞాపించెను గనుక పాళెమందంతటను ఆ మాట చాటించిరి; ఆపని అంతయు చేయునట్లు దాని కొరకు వారు తెచ్చిన సామాగ్రి చాలినది, అది అత్యధికమైనది. గనుక ప్రజలు తీసికొనివచ్చుట మానిరి".

ఇచ్చుటను గూర్చి మనం ప్రజలకు బోధించునప్పుడు వారు తప్పక సంతోషముతో యిస్తారు.

"మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు బోధ కలుగు నిమిత్తము వ్రాయబడియున్నవి. (రోమా 15:4). పాత నిబంధనలో ఎంత ఇయ్యాలో, ఎట్లు ఇయ్యాలో బోధింపబడిన దానిని గమనించినప్పుడు మనం ఎంత తక్కువ దేవునికి ఇచ్చుచున్నమో యని సిగ్గుపడాలి. ఇయ్యవలసినంత ఇయ్యనప్పుడు ప్రజలు శిక్షింప బడ్డారు. కయీను అందుకొక ఉదాహరణ.

కాలారంభము నుండే ఇచ్చుటను గూర్చి మానవునికి బోధింపబడినది. హేబెలు విశాల హృదయుడైనందున ఆశీర్వదించబడెను. అబ్రాహాము, యాకోబులు విశాలంగా దేవునికిచ్చారు గనుక ప్రఖ్యాత పురుషులయ్యారు. దేవుని వాగ్దానములన్నియు విశాలమైనవే. ఆకాశపు వాకిండ్లు విప్పి పట్టజాల నంత విస్తారమైన దీవెనలు ఆయన మనకను గ్రహించును. యేసు ఇట్లు చెప్పారు: "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును" (మత్త 6:33). నీవు దేవుని మాటలను నమ్ముచున్నావా?

-వి.పి.బ్లేక్

# ఆకాశములు వివరించుచున్నవి!
## (The Heavens Declare)

*- Betty Choate*



విజ్ఞానశాస్త్రము అనేక సంగతులను కనుగొని నందున మనం ఈ విశ్వాన్ని గూర్చి భూమిని గూర్చి, ఆకాశ గ్రహము లను గూర్చి శాస్త్రజ్ఞులు కృషి వలన అనేక సంగతులు తెలిసికొనుచున్నాము.

24గంటల సమయములో మనకొక రాత్రి, పగలు సంభవించు చున్నట్లయితే ఈ భూమి తనచుట్టూతాను 24గంటల కాలంలో సంపూర్తిగ తిరిగి యుండాలి. భూమియొక్క చుట్టుకొలత 24వేల మైళ్లు. అంటే 24వేల మైళ్లు 24గంటలలో తిరగాలంటే భూమి గంటకు వెయ్యి మైళ్ల వేగముతో పయనించు చున్నదని యర్థము.

ఈ రేయింబవళ్లు తిరుగు లాడుట మన అంతరిక్షయానంలో అతి స్వల్పభాగమే. 365 దినముల కాలములో ఒక సంవత్సరము పూర్తి చేసికొనుసరికి భూమి సూర్యుని చుట్టూ సెకనుకు 20మైళ్ల వేగముతో పయనించుచున్నది. అయితే సూర్యకుటుంబమంతయు (అందులో

మనము కూడయున్నాము) మన పాలపుంత యగు గేలాక్సీ చుట్టూ దానికంటె పదిరెట్లు వేగముతో పయనించు చున్నది. దీనిని నీవేమైనా గ్రహించుకొన గలుగుతున్నావా?

దీనిని ఆలోచించుము: నిజమైన విజ్ఞానశాస్త్రము దేవుని యొక్క మనస్సును, క్రియలను సుదీర్ఘముగా లోతుగా పఠించుటయే గాక వేరొకటికాదు.

డార్విన్ ప్రకారమైన పరిణామ సిద్ధాంతము గొప్ప మోసము. దానివలె విజ్ఞాన శాస్త్ర పేరుతో వచ్చిన అనేక సిద్ధాంతములు అసత్యములు. "అపవిత్రమైన వట్టి మాటలకును జ్ఞానమని అబద్ధముగా చెప్పబడిన విపరీత వాదములకును దూరముగా ఉండుమని" అందుకే పౌలు తిమోతిని హెచ్చరించాడు. (1 తిమో 6:20). గనుక సైన్సు పేరున వచ్చే ప్రతి సూత్రమును మనం అంగీకరింప వలదు. మనం ఎల్లవేళలా జాగ్రత్తగా యుండి దేవుని వాక్యానికి విరుద్ధముగా యున్నవాటిని నమ్మరాదు. సరిగదా దేవుని బిడ్డలమైన మనము, విశ్వాసులమైన మనము దేవుడే సమస్తానికి కారణ భూతుడని అంగీకరించాలి. సైన్సు ఎన్ని ఆశ్చర్య కార్యములను వివరించినా, దానికంతకు దేవుడే ఆధార భూతుడు. ఈ ఆశ్చర్య కార్యములన్నీ దేవుని వలన కలిగినవే. శాస్త్రజ్ఞులు వాటిని ఇప్పుడిప్పుడు కనుగొను చున్నారు. అవన్నీ దేవుని వాక్యము వలన సృష్టింపబడెను.

సైన్సు యదార్ధమని కనుగొన్న



ఆశ్చర్యముల వలన దేవుని ఆశ్చర్య కార్యములను తెలిసికొనుచున్నాము. ఈ భూమి గంటకు వెయ్యిమైళ్ల వేగముతో ఈ విశ్వములో పయనించుచున్నను, చిన్న మొక్క కూడ కదలుచున్నట్లగుపడదు. యిది ఊహకంకదనిది, మరియు అది సూర్యుని చుట్టూ తిరిగే కక్ష్యలో గంటకు 72వేల మైళ్ల వేగముతో పయనించుచున్నది. మరియు పాలపుంతలో యున్న సూర్య కుటుంబము కూడ గంటకు 72 వేల మైళ్ల వేగముతో పయనించుచున్నది. మరియు పాలపుంత అంతయు విశ్వములో అతి వేగముతో పయనించు చున్నదని శాస్త్రజ్ఞులు తలంచు చున్నారు.

ఎంతగొప్ప దేవుడో! ఎంతగొప్ప శక్తియో! ఎంతగొప్ప ఆత్మయో! ఎంతగొప్ప




జ్ఞానియో! ఎంతనిత్యుడో! గొప్ప విద్యా వంతులైన శాస్త్రజ్ఞులు పదార్థము, రోదసీ, కాలము అనువాటి రహస్యములను ఛేదించుటకు ప్రయత్నము చేయుచు అనేక మహిమలను కనుగొనుచుండగా, దేవుడు తన సింహాసనాసీనుడై కనిపెట్టుచు యున్నారు. వారు కనుగొనుచున్న లోతైన సత్యములను ఆయనే కల్పించారు, ఆయనే సృజించారు. కాలారంభము నుండి అన్నిటినీ ఆయనే చలింపజేయు చున్నారు.

ఆయన కనిపెట్టుచున్నారు, చూచు చున్నారు. మానవులు ఆయన మేధస్సును కనుగొనుచున్నారని సంతోషించుచున్నారు. తమ చుట్టుయున్న ప్రపంచాన్ని గూర్చి స్టడి చేయుచు మానవులు దేవుని కృత్యము లను కనుగొనుచున్నారు. నిజముగా "ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి. అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచుర పరచుచున్నది. పగటికి పగలు బోధ చేయుచున్నది. రాత్రికి రాత్రి జ్ఞానము తెలుపుచున్నది" (కీర్తన19:1–2).

–బెట్టీ చోట్

# ఇదంతా ఎట్లు ఆరంభమయ్యింది?
## (How did it all start?)

*-Bruce Buckley*



ఈ ప్రపంచము ఎట్లు ఆరంభమయ్యిందో తెలిసికొనడానికి చాల సమీపముగా యున్నామని ఒక శాస్త్రజ్ఞుడు ప్రగల్భాలు పలికాడు. అయినను వేలాదికోట్లు రూపాయలను వెచ్చిస్తూ పై ప్రశ్నకు జవాబును నేటికి వారు అన్వేషిస్తున్నారు.

అనాత్మావాదులు, పరిణామ సిద్ధాంత్రీకులు యేదీ లేకుండా ఏదోకొంత కలిగిందని విశ్వసిస్తారు. వారను కొనుచున్నట్లు యేమీకాదు. పదార్థము ఎల్లప్పుడూ యున్నదని వారు నమ్ముతారు, మరియు పదార్థము లేని కాలమొకటి యున్నదని వారు చెబుతారు. యేమీ లేనప్పుడు పదార్థమే పదార్థాన్ని సృజించెనని వారునమ్మాలి. మరియు పదార్థము ఈ ప్రపంచాన్ని, దానిలోని నమస్తాన్ని సృజించెనని వారు నమ్మాలి. గానివారు కీర్తనాకారుని నమ్మితే వారికి సరియైన జవాబు దొరు కును.“ఆయన మాట సెలవియ్యగా దానిప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచ బడెను” (కీర్తన 33:9).

"ప్రపంచములు దేవుని వాక్యము వలన నిర్మాణమైనవనియు అందును బట్టి దృశ్యమైనది కనబడెడు పదార్థములచే నిర్మింప బడలేదనియు విశ్వాసము చేత గ్రహించు కొనుచున్నాము" అని హెబ్రీ పత్రిక లేఖకుడు తెలియ జేయుచున్నాడు (హెబ్రీ 11:3). భౌతిక పదార్థము యేమీ లేకుండా యిదివరకు ఉనికిలేనివాటికి దేవుడు తనమాటద్వారా ఉనికి కలిగించారు. యిది ఆదియందు జరిగెనని మనకు చెప్పబడియున్నది. అది సృష్టి యొక్క ఆరంభము, దేవుని ఆరంభముకాదు. నేటి శాస్త్రజ్ఞుల కంటే దావీదును నమ్ముట శ్రేష్టము.

ఆదికాండము 1:1 కంటే విపులమైన ప్రకటన ఇంకొకటి యుండదు. "ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను". దేవుడు లేడనే నాస్తికత్వమును యిది తిరస్కరించుచున్నది. అది అనేక దేవుండ్లున్నారనే నంగతిని కూడ తిరస్కరించుచున్నది. ఏలయనగా అది ఒకే ఒక్క దేవుని గూర్చి చెబుతున్నది. దైవ సృష్టిని పరిచయం చేసే ఈ ప్రకటన అయిదు ప్రాముఖ్య అంశములను సంక్షిప్తముగా వివరించుచున్నది. "ఆదియందు (కాలము) దేవుడు (కర్త) భూమిని (పదార్థము) ఆకాశములను (రోదసీ) సృజించెను" (క్రియ–శక్తి).

"యెహోవా వాక్కుచేత ఆకాశములు కలిగెను. ఆయన నోటి ఊపిరి చేత వాటి సర్వ సమూహము కలిగెను. సముద్ర జలములను కొట్లలో కూర్చువాడు ఆయనే. అగాధజలములను కొట్లలో కూర్చువాడు ఆయనే. లోకులందరు యెహోవాయందు భయభక్తులు నిలుపవలెను. భూలోక నివాసులందరు ఆయనకు వెరవవలెను. ఆయన మాట సెలవియ్యగా దాని ప్రకారమాయెను. ఆయన ఆజ్ఞాపింపగానే కార్యము స్థిరపరచబడెను.

"అన్య జనముల ఆలోచనలను యెహోవా వ్యర్థపరచును. జనముల యోచనలను ఆయన నిష్ఫలములుగా జేయును. యెహోవా ఆలోచన సదాకాలము నిలుచును. ఆయన సంకల్పములు తరతరములకు ఉండును. యెహోవా తమకు దేవుడుగా గల జనులు ధన్యులు. ఆయన తనకు స్వాస్థ్యముగా ఏర్పరచుకొనిన జనులు ధన్యులు. యెహోవా ఆకాశము నుండి కనిపెట్టుచున్నాడు. ఆయన నరులందరిని దృష్టించు చున్నారు" (కీర్తన 33:6–13).

యిదంతా ఒక ఏక్సిడెంటు కాదు గాని దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంక ల్పమై యున్నది (ఎఫెసీ 3:11).

"ఆకాశములు దేవుని మహిమను వివరించుచున్నవి, అంతరిక్షము ఆయన చేతిపనిని ప్రచురపరచుచున్నది" (కీర్తన 19:1). అందరు దీనినెందుకు నమ్మరు?

–బ్రూస్ బక్లీ

# పరిణామమా లేక సృష్టా?
## (Evolution or Creation?)

*- Bert Thompson*



కొన్ని కోట్ల సంవత్సరముల క్రితము జీవించిన కోతిలాంటి జంతువునుండి నీవు ఉద్భవించి తివా? నీపూర్వీకులు ఒక చెట్టు మీద నుండి వేరొక చెట్టుపైకి దుమికేవారా? నీ పూర్వీకులు ఏదో ఒక రీతిగా పరిణామము జెంది చివరకు మానవులైనట్లు నీవు నిరూపించగలవా? మానవుడు ఏకకణాంగ జీవిగ ఆరంభమై దశలవారీగ పరిణామము జెందుచు చివరకు నేడున్న స్థితికి చేరుకొన్నాడని కొందరి వింత వాదన.

యిది నిజమా? మానవుడు కోట్ల కొలది సంవత్సరముల నుండి పరిణామము జెందుచు నేటి స్థితికి వచ్చాడా? లేదా దేవునిచే ఆయన స్వరూపమందు నిర్మించబడెనా? బైబిలు చెప్పుచున్న రీతిగ వారు పురుషునిగను స్త్రీగను దేవునిచే సృజింపబడిరా? (మత్త 19:4). కీర్తన కారుడైన దావీదు చెప్పురీతిగా మనము భయమును ఆశ్చర్యమును పుట్టురీతిగా నిర్మించబడితిమా? (కీర్తన 139:14).

నిజానికి రుజువులేమి చెప్పుచున్నవి?

మనం ఏదో ఒకని అభిప్రాయమును వెళ్లబుచ్చితే సరిపోదు. మనకు సరిపడినంత రుజువు ఇప్పుడు కావాలి. అట్టి రుజువేమైనా యున్నదా? నిజానికి అట్టి రుజువున్నది!

జీవశాస్త్రానికి జీవనోత్పత్తి సూత్రము (The Law of Biogenesis) మూలమై యున్నది. ఈ సూత్ర ప్రకారము జీవము దానికి పూర్వమందున్న జీవము నుండియే ఉద్భవించునని చెప్పుచున్నది. డాక్టర్ మెక్‌నైర్ విలియమ్స్ అనునతడిట్లు చెప్పాడు: "జీవము దానికిముందున్న జీవము నుండియే ఉద్భవించుననియు, మరియు జీవము దాని ప్రకారమున్నట్టి జీవము నుండియే కలుగుననియు అనుజీవనోత్పత్తి సూత్రముపై ఆధునిక వైద్యము, శస్త్రచికిత్స విధానమంతయు ఆధారపడి యున్నది".


పరిణామ సిద్ధాంతము జీవము లేని దానినుండి జీవముద్భవించెనని చెప్పు చున్నది. అయితే మనకు లభ్యమైన రుజువులన్నిటిని బట్టి నిర్జీవము నుండి జీవముద్భవించుట అసంభవము. ఎన్ని ప్రయోగాలు చేసినా జీవము నుండియే జీవముద్భవించునని రుజువైనది. ఇది ఈలాగుండగా, ఎప్పుడో, ఎక్కడో, ఏదోలాగున నిర్జీవము నుండి జీవముద్భవించినదని మనలను నమ్మించుటకు పరిణామ సిద్ధాంత్రీకులు ప్రయత్నము చేయుచునే యున్నారు.

పలు రీతులుగా ఉత్కృష్ట స్థితికి చేరుకొనుచు యున్న స్థితిని పరిణామము సిద్ధాంత్రీకరించు చున్నది. ప్రకృతి ఉన్నతస్థితికి, అక్రమము నుండి క్రమమునకు అభివృద్ధి జెందుచున్నదని మనకు చెప్పబడుచున్నది. అది సూక్ష్మ స్థితినుండి జటిల స్థితికి పెరుగుచున్నదని వారు చెబు తారు. ఈ రీతిగా పరిణామము సంభవించినదంటారు. గాని యిది అతి ప్రాథమిక ఎంట్రోపి సూత్రమునకు భిన్నముగా యున్నది. మన విశ్వం క్రమ స్థితినుండి క్రమములేని స్థితికి పయనించుచున్నది, క్రమములేని స్థితికి పోవుచు శక్తిని కోల్పోవుచున్నది. దీనినే ఎంట్రోపి యందురు. థెర్మోడైనమిక్స్‌లో యిది రెండవ సూత్రము. భూమి గనుక చివర వరకు నిలిచియుంటే అది తాప మరణమునకు గురియై క్షీణించును. ఏలయనగా విశ్వ ములో శక్తి క్రమేపి క్షీణించుచున్నది.

–బెర్ట్ తాంప్సన్

# సత్యవాక్యమును సరిగ విభజించుట
## (Rightly dividing the Word of Truth)


*- Don Norwood*



ఒకడు సత్యవాక్యమును సరిగ ఎట్లు విభజించగలడు? ఈ మాట యొక్క అర్థం యేమిటి? కొన్ని తర్జుమాలలో ఈ మాట "సత్య వాక్యమును సరిగ ఉపదేశించు వానిగ" యని తర్జుమా చేయబడి నది. దేవునివాక్యము సత్యము (యెహోను 17:17). దానిని మనం సరిగా ఉపదేశించాలియనునది దాని ముఖ్య ఉద్ధేశ్యము.

బయలుపరచబడిన దేవుని చిత్తము బైబిలులో మనకున్నది; దేవుని యెదుట మానవుని నిజస్థితిని అది చూపించు చున్నది. మానవునికి అది రక్షణ మార్గమును చూపించుచున్నది. మారు మనస్సు పొందని పాపులనాశనమును అది ప్రవచించుచున్నది. విశ్వాసము యొక్క ఆనందాన్ని దానిని సరిగ ఉపదేశించువారు జ్ఞానులై రక్షింపబడి, పరిశుద్ధులుగా యుందురని అది సూచించు చున్నది. క్రీస్తు బైబిలు యొక్క కేంద్రమైయున్నారు. మానవుని క్షేమమే దాని నిర్మాణము. దేవుని మహిమ దాని ఉద్ధేశ్యము.

బైబిలు బోధించు దానికి భిన్నముగా బోధించితే దానిని సరిగ ఉపదేశించలేము. (మత్త 15:1-13). ఒక వచనాన్ని గాని, మాటనుగాని వక్రీకరించి బోధించితే అది



సత్య వాక్యమును సరిగ ఉపదేశించినట్లు కాదు.

దేవుని వాక్యాన్ని సరిగ అర్ధము చేసికొనుటకు మనం దిగువ సంగతులను గమనించు కోవాలి:

1) మనం చదివే లేఖనంలో ఎవరు మాట్లాడుచున్నారు?

2) ఆభాగం ఎవరితో లేక ఎవరికి చెప్పబడినది?

3) అది ఏయుగములో చెప్ప బడినది?

4) చరిత్రలో ఏకాలమందు చెప్పబడినది?

ఈ సంగతులను మనం గమనించితే లేఖనములు ఎవరితో ఎప్పుడు ఎందుకు చెప్పబడెనో మనకు తెలియును.

బైబిలు నందు రెండు ముఖ్యమైన భాగము లున్నవి.

పాతనిబంధన–ఇందులో 39 పుస్తకము లున్నవి. వాటిలో

5 పుస్తకములు ధర్మశాస్త్రము

12 పుస్తకములు చరిత్ర

5 పుస్తకములు పద్య కావ్యములు

17 పుస్తకములు ప్రవచ నాత్మకములు

క్రొత్త నిబంధన–ఇందులో 27 పుస్తకము లున్నవి వాటిలో

4 పుస్తకములు క్రీస్తు చరిత్ర

1 పుస్తకము సంఘ చరిత్ర

21 పుస్తకములు పత్రికలు

1 పుస్తకము ప్రవచనాత్మకము

బైబిలు చరిత్ర అంతా మూడు యుగములు

**గోత్రకర్తల యుగము**– దేవుడు ఆయాగోత్రకర్తలకు తన చిత్తమును నేరుగా బయలుపరచిన కాలము.

**మోషేయుగము**– దేవుడు ఇశ్రాయేలీయులతో మోషే ద్వారా ఒడంబడిక చేసికొనెను. వారికొక ధర్మశాస్త్రము నిచ్చెను. దానివలన మిగతా జనాంగముల నుండి వారు వేరుచేయబడిరి. ఏర్పాటు చేసి కొనిన ప్రజలుగా క్రీస్తు ఆ జనాంగము నుండి ఉద్భవించవలసి యుండెను. సీనాయి కొండమీద మోషేద్వారా ధర్మశాస్త్రము ఈయబడిన నాటినుండి క్రీస్తు సిలువపై మరణించు వరకు అది అమలులో యుండెను. అది 1500ల సంవత్సరముల చరిత్రను సూచించుచున్నది.

**క్రైస్తవ యుగము**– క్రీస్తు సిలువపై చనిపోగా ఈ యుగము ఆరంభమాయెను. ప్రవచనములను నెరవేర్చి పాత నిబంధనకు బదులు మనకు క్రొత్త నిబంధనను ఆయన అనుగ్రహించెను (కొలస్స 2:11–14; గలతీ 3:19–29). కాలాంతమున క్రీస్తు మరల వచ్చునప్పుడు క్రైస్తవ యుగము అంతమగును. ఆయన అప్పుడు అందరికి తీర్పుతీర్చును (2 పేతురు 3:1–18).

కొందరు క్రీస్తును రక్షకునిగా అంగీకరించినను, అంగీకరింపకపోయినను ఈ లోకమంతా ఇప్పుడు క్రైస్తవ యుగములో యున్నది. అంటే మానవు లందరు క్రీస్తు చిత్తాన్ని తెలిసికొని ఆయన ఆజ్ఞలకు లోబడుట అత్యవసరము. లేనియెడల వారు పరలోకము చేరలేరు, నిత్యజీవాన్ని పొందలేరు (అపో.కా. 17:30–31; 2 థెస్స 1:7–9; మార్కు 16:15–16; 1 పేతురు 4:17–18).

యేసుక్రీస్తును, ఆయన అపొస్తలులును క్రొత్త నిబంధన ద్వారా మనకనుగ్రహించిన జ్ఞానములో జీవమునకు, భక్తికి కావలసిన దంతా యున్నది. దానిని మనం పాటించాలి.

–డాన్ నార్వుడ్

# విధేయత
## (Obedience)

*-Tom Kelton*



తండ్రియైన దేవునితో యేసుకున్న సంబంధమును బట్టి ఆయన బిడ్డల నుండి దేవుడేమి కోరుచున్నారో మనకు విశదమగుచున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన కోరుచున్నది......విధేయత.

యోహాను సువార్తను మనం క్లుప్తముగా పర్యవేక్షిస్తే యేసు తండ్రియైన దేవునితో ఎట్టి సంబంధమును కలిగి యుండెనో మనకు తెలియనగును. తండ్రియైన దేవునిపై ఆధారపడి యుండినట్లు యేసు తరచు చెప్పేవారు. "నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటయు, ఆయనపని తుద ముట్టించుటయు నాకు ఆహారమై యున్నదని" ఆయన చెప్పెను (యోహాను 4:34). "నాయిష్ట ప్రకారము నేను చేయగోరనని" కూడ ఆయన చెప్పెను (యోహాను 5:30).

యేసు తండ్రియైన దేవుని నుండి వినిన దానిని లోకమునకు తెలియజేసెను (యోహాను 8:26; 12:49-50). దేవుడు తనకప్పగించిన పనిని నిర్వర్తించుటకు ఆయన శ్రద్ధగా పనిచేసెను (యోహాను

9:4). తండ్రియైన దేవుని మహిమ పరచెను.

తండ్రియైన దేవుడేమి చేసెనో దానినే తాను చేయుచున్నట్లు యేసు చెప్పెను. ఆయన అద్భుతములను చేసెను (యోహాను 10:37-38). ఆయన తండ్రిని ప్రేమించి నందువలన ఆయన యేమి ఆజ్ఞాపించెనో, దానినే చేసెను (యోహాను 14:31). యేసు ప్రేమను, విధేయతను పరస్పర ముగా బంధించెను. "తండ్రి నన్ను ఏలాగు ప్రేమించెనో నేనును మిమ్మును ఆలాగ ప్రేమించితిని, నా ప్రేమ యందు నిలిచి యుండుడి. నేను నా తండ్రి ఆజ్ఞలు గైకొని ఆయన ప్రేమయందు నిలిచియున్న ప్రకారము మీరును నా ఆజ్ఞలు గైకొనిన యెడల నా ప్రేమయందు నిలిచి యుందురని" ఆయన చెప్పెను (యోహాను 15:9-10).

ఆయన ప్రేమయందు నిలిచి యుండాలంటే విధేయత ప్రాముఖ్య మని యేసు చెప్పెను, మరియు ఆయన తండ్రి యెడల చూపిన విధేయతను మనకు మాదిరిగా యుంచెను. "నా ఆజ్ఞలను అంగీ కరించి వాటిని గైకొనువాడే నన్ను ప్రేమించువాడు; నన్ను ప్రేమించు వాడు నా తండ్రి వలన ప్రేమింప బడును" అని ఆయన చెప్పెను (యెహాను 14:21). "మనమాయన ఆజ్ఞలను గైకొనుటయే దేవుని ప్రేమించుట; ఆయన ఆజ్ఞలు భారమైనవి కావని" యోహాను చెప్పాడు (1 యెహాను 5:3). మన పరలోక తండ్రియొక్క ప్రేమను మనం తెలిసి కోవాలంటే, మనం ఆయనకు విధేయుల మైన పిల్లలుగా యుండాలి.

క్రైస్తవ జీవితానికి విధేయత ఎంత ప్రాముఖ్యము? తండ్రియైన దేవుని భవిష్యత్ జ్ఞానమును బట్టి ఆత్మవలన పరిశుద్ధత పొందిన వారై విధేయులమగుటకును, యేసు రక్తము వలన ప్రోక్షింపబడుటకును మనము ఏర్పరచబడినవారమని పేతురు చెప్పు చున్నాడు (1పేతురు 1:1-2). దైవత్వములోని ముగ్గురు మూర్తులు ఈ వచనములో చెప్పబడియున్నారు. తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు క్రీస్తు రక్తము వలన మన విమోచనను సంకల్పించారు. మనం ఆయనకు విధేయులమై యుండాలి.


"ఆయన కుమారుడై యుండియు తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను. మరియు ఆయన సంపూర్ణ సిద్ధి పొందినవాడై మెల్కీసెదెకు యొక్క క్రమములో చేరిన ప్రధాన యాజకు డని దేవుని చేత పిలువబడి తనకు విధేయులైన వారందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను" (హెబ్రీ 5:8-9).

క్రీస్తుకు విధేయులు కాని వారెవ్వరు పరలోక రాజ్యములో ప్రవేశింపరు. గనుక మరణము పొందునంతగా, అనగా సిలువ మరణము పొందునంతగా విధేయత చూపిన వానికి మనం విధేయుల మవుటకు నేర్చుకొందము.

- టామ్ కెల్టాన్

# సత్రములో చోటు లేదు
## (No Room in the Inn)

*-Jack Harriman*



దేవుని కుమారుడు సత్రములో చోటు లేనందున పశుల పాకలో జన్మించెను (లూకా 2). ఆ సత్రపు యజమాని ఆయనకు చోటు ఎందుకు ఇయ్యలేక పోయెను? దేవుని కుమారునికి ఎలాగయినా వసతి కల్పించవచ్చును గదా?

ఆయన వస్తాడని అతడు ఊహించనందున స్థలము కల్పించ లేకపోయెను: అనేకులు యేసుకు ఈనాడు చోటియ్యలేకున్నారు. ఆయన వస్తాడని వారనుకొనరు. మన ప్రభువు రేపటి దినమున వస్తారని మనం ఎరిగియుంటే యోనా దినములలో జరిగినట్లు మారుమనస్సు సంభవించును. యోనా ప్రకటన విని నీవె వారు మారుమనస్సు పొందిరి. మన ప్రభువు మరల వచ్చుచున్నారు (అపొ.కా. 1:11). ఆయన బహుశా రేపే రావచ్చును (మత్తయి 25:13). మనం ఆయన రాకడకొరకు సిద్ధపడి యుండాలి.

సత్రపు యజమానుడు ఆయనను గుర్తించనందున బహుశ స్థలము సిద్ధపరచలేక పోయెను: యేసు ఒక కన్యకు జన్మించునని ప్రవచింపబడెను (మీకా 5:2). రోమా రాజుల కాలములో ఆయన జన్మించెను (దానియేలు 2). ఆ సత్రపు యజమానుడు ప్రతి గర్భిణి స్త్రీని ఆమె దావీదు వంశస్థురాలాయని అడుగు చున్నాడేమో. నేటి ప్రజలు యేసును గుర్తించనందున తమ జీవితంలో ఆనకు చోటియ్య లేకయున్నారు. భూమ్యాకాశము లను పరికించి దేవుని గుర్తించ లేనివాడు నిజముగా గ్రుడ్డివాడే; లేదా బైబిలు చదువుచు దేవుని లక్షణాలను దానిలో కనుగొన లేనివాడు గ్రుడ్డివాడే.


ఆయన తన సత్రములో ఉండకూడ దనుకొని సత్రము యజమానుడు ఆయన చోటియ్య లేదేమో: "ఇతడు మమ్మునేలుట మాకిష్టము లేదు" (లూకా 19:14). నేడు కూడ అనేకులు ఆయన వారిని ఏలుట కిష్టపడరు. ఇంకా కొందరు వారి షరతుల మీదనే ఆయన నంగీకరిస్తారు. వారు సువార్తకు లోబడకుండా యేసును కావాలనకొంటారు (2 థెస్స 1:78), సంఘము లేకుండా ఆయన కావాలను కొంటారు (ఎఫెసీ 5:22-27), పాపమును విసర్జించ కుండా ఆయన కావాలను కొంటారు (రోమా 6:1-2). అయితే అవి ఆయన షరతులు కావు. నీవు నీ జీవితంలో యేసుకు చోటియ్యగలవా?

–జేక్ హేరిమన్

"ఆ దినములలో సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని కైసరు ఔగుస్తువలన ఆజ్ఞ ఆయెను: ఇది కురేనియు సిరియదేశమునకు అధిపతియై యున్నప్పుడు జరిగిన మొదటి ప్రజాసంఖ్య. అందరును ఆ సంఖ్యలో వ్రాయబడుటకు తమతమ పట్టణములకు వెళ్ళిరి. యోసేపు దావీదు వంశములోను గోత్రములోను పుట్టినవాడు గనుక, తనకు భార్యగా ప్రధానము చేయబడి గర్భవతియై యుండిన మరియతో కూడ ఆ సంఖ్యలో వ్రాయబడుటకు గలిలయలోని నజరేతునుండి యూదయలోని బేత్లెహేమనబడిన దావీదు ఊరికి వెళ్లెను. వారక్కడ ఉన్నప్పుడు ఆమె ప్రసవదినములు నిండెను గనుక తన తొలిచూలు కుమారుని కని, పొత్తిగుడ్డలతో చుట్టి, సత్రములో వారికి స్థలము లేనందున ఆయనను పశువుల తొట్టిలో పరుండబెట్టెను" (లూకా 2:1-7).

# క్రీస్తు సువార్త యేమిటి?
## (What is the Gospel of Christ?)

*-Bob Prichard*



క్రొత్త నిబంధన యొక్క ముఖ్యాంశము అంతా సువార్తయే. ఈ అంశముపై ప్రతి పేజీలోను మనకు సమాచారం లభిస్తోంది. సూక్ష్మంగా చెప్పాలంటే యేసుక్రీస్తు సువార్త శుభవార్తయే. అది ఆయనను గూర్చిన మంచివార్త. ఈ రోజుల్లో అన్నీ దుర్వార్తలే. గనుక యేసును గూర్చిన శుభవార్త విశ్వవ్యాప్తముగా ప్రకటించబడుట అవసరం.

మానవుడు పాపియై మరణమునకు పాత్రుడే అయినను దేవుడు మానవుని ప్రేమించి రక్షణను అనుగ్రహించెననునది శుభవార్త. "అందరును పాపము చేసి దేవుడనుగ్రహించు మహిమను పొందలేక పోవుచున్నారని" పౌలు హెచ్చరించాడు (రోమా 3:23). మరియు పాపమువలన వచ్చు జీతము మరణమని అతడు హెచ్చరించాడు (రోమా 6:23). "అయితే

దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసునందు నిత్యజీవము" అను మాటల వలన ఆదరణ లభించును. "కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసు నందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు" (రోమా 3:24). దేవుని యొక్క ఆశ్చర్యకరమైన కృప నిజముగా సువార్తయే.

క్రీస్తు యొక్క మరణము, సమాధి, పునరుత్థానముల వాస్తవములు సువార్త యొక్క ముఖ్యాంశములు. అపొ. పేతురు పెంతెకోస్తునాడు మొట్టమొదటి సువార్త ప్రసంగము చేయుచు, "దేవుడు నజరేయుడగు యేసు చేత అద్భుతములను మహత్కార్యము లను సూచక క్రియలను మీ మధ్యను చేయించి, ఆయనను తన వలన మెప్పు పొందిన వానిగా మీకు కనబరచెను" అని చెప్పెను (అపొ.కా. 2:22). ఆయన చంపబడినను, మరణము ఆయనను బంధించి యుంచలేక పోయెను. "ఈ యేసును దేవుడు లేపెను!" (అపొ.కా. 2:32). "మీరు సిలువ వేసిన ఈ యేసునే దేవుడు ప్రభువుగాను, క్రీస్తుగాను నియమించెను. ఇది ఇశ్రాయేలు వంశ మంతయు రూఢిగా తెలిసి కొనవలెనని చెప్పెను" (2:36). ప్రజలు ఈ మాటల వలన హృదయములో నొచ్చుకొని సహోదరులారా, మేమేమి చేయవలెనని పేతురును, మిగిలిన అపొస్తలులను అడిగిరి. పేతురు– "మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి, అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు. ఈ వాగ్దానము మీకును మీ పిల్లలకును దూరస్థులందరికిని అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారందరికిని చెందునని చెప్పెను" (అపొ.కా. 2:38–39).

క్రీస్తు సువార్త అందరికీ. క్రీస్తు సంఘములో యూదులు, అన్యజనులు కూడ యుంటారు. సువార్త విన్నావారు కదలించబడ్డారు. అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆదినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి (అపొ.కా. 2:41). అనేకులు చేర్చబడుచున్నందున సంఘము త్వరితముగా అభివృద్ధి జెందెను (అపొ.కా. 2:47).


క్రీస్తు ఇట్లు ఆజ్ఞాపించారు:"మీరు వెళ్ళి సమస్తజనులను శిష్యులుగా చేయుడి; తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏయే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగ సమాప్తి వరకు సదా కాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను" (మత్తయి 28:19–20).

–బాబ్ ప్రిచర్డ్

# యేసు తన కాలమునాటి సంస్కృతిని పాటించారా?

## (Was Jesus culture sensitive?)

*-Joe C.Magee*



"ప్రయాస పడి భారము మోసికొనుచున్న సమస్తజనులారా, నాయొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగజేతును. నేను సాత్వికుడను దీన మనస్సు కలవాడను గనుక మీమీద నాకాడి ఎత్తి కొని నాయొద్ద నేర్చుకొనుడి. అప్పుడు మీ ప్రాణములకు విశ్రాంతి దొరకును. ఏలయనగా నాకాడి సుళువుగాను నా భారము తేలికగాను

ఉన్నవి" (మత్తయి 11:28-30).

నేటి మన సంస్కృతికి అనుగుణంగా సంఘము నడుచుకోవాలనే వాదన బలముగా వినబడుచున్నది. ఇంకోమాటలో ప్రభువా మా షరతులను బట్టి మా యొద్దకు రమ్ము, మా భారములను తొలగించుము గాని మాకాడిని మేమే ఎంచుకొన నిమ్ము అని దాని భావము. మొదటి శతాబ్దపు క్రైస్తవ్యము ప్రస్తుత శతాబ్దపు సంస్కృతికి సరిపోదు అని వారు వాదిస్తారు, మరియు రాబోవు శతాబ్దములో అనేక క్రొత్త సంగతులు ఆవిష్కరింపబడ్తాయి గనుక ఆదిమ క్రైస్తవ్యము దానిలో అసలే పొసగదని వారంటారు.

అయితే క్రైస్తవ్యము సాహసోపేతముగా, శక్తివంతముగా ఈ లోకంలో ప్రవేశించే సరికి యున్న సంస్కృతిని ఒకసారి గమనించుదాం. మరియు నాటి సంస్కృతి సంఘముపై ఏమైనా తన ప్రభావ మును చూపిందో లేదో తెలిసి కొందము.

మొదటిగా గ్రీస్తుదేశాన్ని, దాని సంస్కృతిని పరిశీలించుదాం. డెమొస్తెనిస్ అనునతడు జీవన విధానాన్ని ఇట్లు పాటించాలన్నాడు. అతడు దాన్ని ఖండించుట లేదుగాని నాటి దైనందిన విధానాన్ని ఇట్లు చెప్పుచున్నాడు: "మా సరదా కొరకు వేశ్యలను ఉంచుకొంటాము, శారీరకావసరముల కొరకు ఉపపత్నులను ఉంచుకొంటాము, మా పిల్లలకు తల్లులుగా యుండుట కును, కుటుంబ పరిరక్షణకును భార్యలను పెళ్ళిచేసి కొంటాము". నాటి గ్రీసు దేశంలో వివాహమునకు ముందు, దాని తరువాత కూడ ఇంటా, బయటా క్రమ లైంగిక సంబంధాలు సర్వసాధారణమే, ఆమోదయోగ్యమే.

రెండవదిగా రోమా దేశాన్ని చూద్దాం. చెప్పుకోవాలంటే విడాకుల పద్ధతి అంటూ వారికి యేదీ లేదు. భర్త చేయవలసిన దంతా, నీవు వెడలిపో అని భార్యతో చెబితే చాలు. ఆనాడు స్త్రీ ఒక వ్యక్తి కాదు గాని వస్తువు. ఆమెకు చట్టపరమైన హక్కులు యేమీ వుండేవికావు. స్త్రీలు పెండ్లి చేసికొనుటకు యున్నారని సెనేకా యను నతడు చెప్పాడు. జువెనెల్ అనునతడు ఒక స్త్రీకి 5 సంవత్సరములలో ఎనిమిది భర్తలున్నారని చెప్పాడు...... ఒక స్త్రీ తన 23వ భర్తను పెండ్లి చేసికొన్నట్లును ఆ భర్తకు ఆమె 21వ భార్యయైయున్నట్లును జెరోమ్ అనునతడు వ్రాసాడు.

మూడవదిగా ఆనాటి యూదుల సంస్కృతిని గమనించుదాం. వారికి విడాకుల పద్ధతి చాల తీవ్రమైనది. యూదుల చట్టము చాల విపులముగా యున్నది. ఒక స్త్రీ తన భర్తయొక్క అనుగ్రహమును కోల్పోయిన యెడల అతడు ఆమెకు పరిత్యాగ పత్రిక వ్రాయించి ఆమె చేతికిచ్చి తన యింటనుండి ఆమెను పంపివేయవచ్చును. అప్పుడామె వేరొకరిని పెండ్లి చేసికొనవచ్చును (ద్వితీ 24:1-4). మీ హృదయ కాఠిన్యమును బట్టి మోషే

పరిత్యాగ పద్ధతిని అనుమతించెను గాని నేటి పరిస్థితులను బట్టి మీ యిష్టం వచ్చినట్లు చేయవచ్చునని యేసు బోధించలేదు. మత్తయి 5:34; 19:9; మార్కు 10:11-12; లూకా 16:18లను విడాకుల విషయమై యూదులు అడిగిన ప్రశ్నకు జవాబుగా యేసు చెప్పిన మాటలు అన్ని సంస్కృతులను మించి ఏదెనులో దేవుడు నెలకొల్పిన సూత్రమును పున: ప్రతిష్టిం చుచున్నవి.

పరిత్యాగ పత్రిక యిచ్చి భార్యను విడనాడ వచ్చునని మోషే ఎందుకు సెలవిచ్చెనని పరిస య్యులు యేసును అడుగగా "ఆయన- మీహృదయ కాఠిన్యమును బట్టి మీ భార్యలను విడనాడు మని మోషే సెలవిచ్చెను, గాని ఆదినుండి ఆలాగు జరుగలేదు. మరియు వ్యభిచారము నిమిత్తమే తప్ప తన భార్యను విడనాడి మరియొకతెను పెండ్లి చేసుకొనువాడు వ్యభిచారము చేయుచున్నా డనియు మీతో చెప్పుచున్నానని వారితోననెను. ఆయన శిష్యులు భార్యభర్తల కుండు సంబంధము ఇట్టిదైతే పెండ్లి చేసికొనుట యుక్తము కాదని ఆయనతో చెప్పిరి. అందుకాయన అనుగ్రహము నొందిన వారు తప్ప మరి ఎవరును ఈ మాటను అంగీకరింపనేరరు. తల్లి గర్భము నుండి నపుంసకులుగా పుట్టినవారు గలరు, మనుష్యుల వలన నపుంసకులుగా చేయబడిన నపుంసకలును గలరు. పరలోక రాజ్యము నిమిత్తము తమ్మును తామే నపుంసకులుగా చేసికొనిన నపుంసకులును గలరు. ఈ మాటను అంగీకరింపగలవాడు అంగీకరించును గాక అని వారితో చెప్పెను" (మత్త 18:7-12).

సంఘములో స్త్రీయొక్క పాత్ర విషయమై అపొ. పౌలు నాటి సంస్కృతికి లోనై పోయెనని కొందరు వాదింతురు. ఆ రోజులలో స్త్రీకి హక్కులంటూ యేమీలేవు. అయినను పౌలు అన్ని సంస్కృ తు లను అధిగమించి ఆదిలో నెలకొల్పబడిన సూత్రమును వక్కాణించుట చూడగలము: "స్త్రీ మౌనముగా యుండవలసినదేగాని, ఉపదేశించుట కైనను, పురుషుని మీద అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను. మొదట ఆదామును తరువాత హవ్వయు నిర్మింపబడిరికారా? మరియు ఆదాము మోసపరచబడలేదుగాని స్త్రీ మోస పరచబడి అపరాధములో పడెను" (1తిమోతి 2:12-14). దేవుడు స్త్రీకిచ్చిన ముఖ్యపాత్రను గూర్చి పౌలు ఎరిగిన వాడై యుండెను.

మొదటి శతాబ్దపు క్రైస్తవ్యము లోనికి ఆనాటి సంస్కృతి ప్రవేశించిన యెడల అది ఒక తరములోనే తన రూపురేఖలను కోల్పోయి యుండును. సంఘమునాడున్న సంస్కృతితో వివాహమాడితే తదుపరి తరమునకు విధవరాలై యుండునని రాల్ఫ్ ఇంగె అను నతడు చెప్పాడు. అది సత్యము.

-జోమేగీ

# యేసు హృదయము లోనికి

## (Into the Heart of Jesus)

*-Michael L.King*

గత శతాబ్దములో అనేక క్రైస్తవ పాటలు వ్రాయబడ్డాయి. యేసు యొక్క మనస్సులో మంచి సంగతులన్నీ యున్నాయి. సమస్తా శీర్వాదములు ఆయన యొద్ద యున్నాయనే తలంపులు ఆ కీర్తనలలో వ్రాయ బడ్డాయి. ఆయన మనలను ఇంతగా ప్రేమించడానికి ఉన్నా కారణమేమిటో తెలిసి కొనుటకు ఆయన హృదయంలోనికి లోతుగా మనం వెళ్లాలి.

తల్లియొక్క మనస్సును పిల్లలు బాగుగా ఎరుగుదురు. యేసు హృదయంలోనికి వెళ్లి దేవునికి దగ్గరగా యుండుట అంటే యర్థము యేమిటి?

మానవుని యొక్క మనస్సు అతని ఆలోచనలకు భావాలకు నిలయం. ఒకని ఆలోచనలను ప్రవర్తనను కంట్రోలు చేసేదే అతని హృదయం. ఒకడు దేవుని హృదయం లోనికి, యేసు మనస్సులోనికి ప్రవేశించక ముందు మనస్సుల కలయిక ఏర్పడాలి. ఎవరిదైన ఒక యింటిలోనికి మనం ప్రవేశించక ముందు వారి అనుమతి కావాలిగదా. యాకోబు ఈ సత్యాన్ని ఈలాగు చెప్పుచున్నాడు: "దేవునికి లోబడి యుండుడి; అపవాదిని ఎదిరించుడి అప్పుడు వాడు మీ యొద్దనుండి పారిపోవును. దేవుని యొద్దకు రండి, అప్పుడాయన మీ యొద్దకు వచ్చును. పాపులారా, మీ చేతులను శుభ్రము చేసికొనుడి; ద్విమనస్కులారా మీ హృదయము లను పరిశుద్ధ పరచుకొనుడి" (యాకోబు 4:7-8).

మనము పైనున్న వాటిమీద గాక భూసంబంధమైన వాటిమీద మనస్సు పెట్టుకుంటే దేవుని యొద్దకు చేరలేము (కొలస్స 3:1-3). మనం దేవుని హృదయానికి దగ్గరగా యుండుటకు కాంక్షించు చున్నట్లయితే, ఆయన చిత్తాను సారముగ మనం యుండాలంటే, మన కోరికలు, విలువలు ఆయనకు తగినట్టుగా మార్చబడాలి. అందుకే యెషయా ఇట్లు ప్రకటించాడు: "మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు" (యెషయా 59:2). మానవుల హృదయము లోనికి మూడవ వ్యక్తి సాతానుడు ప్రవేశింపగా దేవునికి మానవునికి మధ్య వైరము ఏర్పడెను (ఆదికా 3:15). ఈ శతృత్వము మానవుని శారీరక మనస్సులో నేటికిని వ్యక్తమగుచున్నది (రోమా 8:7).

దేవుడు పాపమును ద్వేషించు చున్నట్లు లేఖనములలో అనేక వచనములు మనకు కనబడ్తాయి. పాపము వలన మానవుడు బయటికి తోలి వేయబడ్డాడు, దేవుడు వారిని అప్పగించెను. అక్కడ ఆక్రమము చేయువారలారా నా యొద్దనుండి పొండని వారికి చెప్పబడ్తాది. పరిశుద్ధత భక్తిహీనత విభిన్నములు. నీతి, అవినీతి ఎన్నడు కలువనేరవు. కొరింధీయులు తమ అభిమానములో అటూ ఇటూ ఊగిసలాడుచుండిరి. "కావున మీరు వారి మధ్యనుండి బయలువెడలి ప్రత్యేకముగా ఉండుడి (2 కొరింధీ 6:17).

దేవునికి దగ్గరగా యుండాలంటే అపవాదికిని వాని దుష్టత్వము నకును దూరముగా యుండాలి. దేవునితో సరియైన సంబంధము కలిగి యుండాలంటే ఈ లోకాశలను విసర్జించాలి. అపవాదినుండి, పాపమునుండి దూరముగా యుండాలి. "ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండ నేరడు" (మత్తయి 6:24). యేసు హృదయంలోనికి ప్రవేశింపగోరువారు ఆయన ప్రేమించు వాటినే వారును ప్రేమించాలి, ఆయన విలువలనే తమ విలువలుగా స్వీకరించాలి.

దేవుని రక్షణ సంకల్పమంతయు సమాధానము కొరకే. పాపము వలన మానవుడు వేరు చేయబడ్డాడు. అతడు దేవుని యొద్దకు తనకు తానే చేరుకోలేడు. మానవుడు కిటమిట లాడుచుండగా క్రీస్తు మన కొరకు చనిపోయెను. మనకు రావలసిన ఉగ్రతనుండి, నాశనమునుండి ఆయన మనలను రక్షించెను (రోమా 5:6-11).

గనుక క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సును మీరును కలిగియుండాలి (ఫిలిప్పీ 2:5). అందుకే మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురని యేసు చెప్పారు (యోహాను 14:15).

మనము యేసునొద్దకు చేరుకొని దేవుని

హృదయానికి దగ్గరగా యుండాలంటే, ఆయనకు విధేయత చూపితే అది సాధ్యమవుతుంది. ఒకడు ఆయనకు విధేయత చూపేకొలదీ ఆయన హృదయానికి దగ్గరవుతాడు. ఆయనకు విధేయులగువారి యెడల యేసు సున్నితమైన మనస్సు కలిగి యుండి వారి రక్షణకు కారకుడై యున్నారు (హెబ్రీ 5:8-10).

"మనము కూడ ప్రతి భారమును సుళువుగా చిక్కులపెట్టు పాపమును విడిచిపెట్టి విశ్వాసమునకు కర్తయు దానిని కొనసాగించు వాడునైన యేసు వైపు చూచుచు మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తు దము" (హెబ్రీ 12:1-2). యేసు ఒక శ్రేష్టమైన నిబంధన ద్వారా మనకొక శ్రేష్టమైన నిరీక్షణ నిచ్చారు. దాని ద్వారా మనము దేవుని యొద్దకు చేరుకొనుచున్నాము (హెబ్రీ 7:19-22). దీని భారమంతా పాపియైన మానవుని భుజములపైనే లేదు. "నేను భూమిమీదనుండి పై కెత్తబడిన యెడల అందరిని నా యొద్దకు ఆకర్షించు కొందునని యేసు చెప్పెను" (యోహాను 12:32-33).

మానవుడు తన యొద్దకు ఆకర్షింపబడాలని యేసు బలముగా కోరుకొనెను. అందుకే "ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్తమైన వారలారా నా యొద్దకు రండి; నేను మీకు విశ్రాంతి కలుగ జేతునని" ఆయన చెప్పెను (మత్తయి 11:28). ఆయన యెరూషలేమును గూర్చి బహుగా దుఃఖించెను. కోడి తన పిల్లలను రెక్కల క్రింద కేలాగు చేర్చుకొనునో ఆలాగే యెరూషలేమును తన రెక్కల క్రింద ఆయన చేర్చుకొన కాంక్షించెను (మత్తయి 23:27). గాని వారు రానొల్లరి.

"ఇదిగో నేను తలుపునొద్ద నిలుచుండి తట్టుచున్నాను. ఎవడైనను నా స్వరము విని తలుపుతీసిన యెడల నేను అతని యొద్దకు వచ్చి అతనితో నేనును నాతో అతడును భోజనము చేయుదుము. నేను జయించి నా తండ్రితో కూడ ఆయన సింహాసనము నందు కూర్చుండి యున్న ప్రకారము జయించువానిని నాతో కూడ నా సింహాసనమునందు కూర్చుండ నిచ్చెదను" (ప్రకటన 3:20-21). మనము దేవుని పరిశుద్ధ జనమును, ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును దేవుని సొత్తయిన ప్రజలమగుట వలన ఈ ఆశ్చర్యకరమైన అనుభవము సాధ్యమగును (1 పేతురు 2:9). మనము ఆశ్చర్యకరమైన ఆయన గుణాతిశయములను ప్రచురము చేయాలి. ఆయన హృదయము లోలోపలికి ప్రవేశించి ఆయనను అనుకరిస్తు జీవించాలి.

– మైకేల్ కింగ్

# నీలో యున్న క్రీస్తును నీ ముఖమే కనుబరచును

## (Christ in you shows on your face)

*- John Waddey*



'నీవెట్టివాడవో నీ ముఖమే చెబుతుంది' యనే పురాతన నానుడి కలదు. ఈమాట యదార్థమే యని మనం గమనించ వచ్చును. దేవుని పిల్లల ముఖముపై సంతోషము, నిరీక్షణ కనబడును. ఏలయనగా వారి పాపములు క్షమించ బడ్డాయి, దేవునితో వుండే నిత్య గృహాన్ని వారు నిరీక్షించుచున్నారు. "సంతోష హృదయము ముఖమునకు తేటనిచ్చును, మనో దుఃఖము వలన ఆత్మ నలిగి పోవును" (సామె 15:13). క్రైస్తవుల యొక్క అంతరంగిక మనశ్శాంతి వారి ముఖములపై కనబడును. దానియేలు యొక్కయు అతని మిత్రుల యొక్కయు ముఖములపై యిది తేటగా కనబడెను (దానియేలు 1:15). నీతిమంతుల ముఖకాంతి పాపపు అపరాధ భావము వలన పాడుచేయబడదు. వారి గతం

క్షమించబడెను. ప్రస్తుతం వారు నీతితోను భక్తితోను, జీవించువారు (తీతు 2:12). క్రైస్తవుల ముఖముపై నైతిక పవిత్రత, అణకువ కనబడును (1 తిమో 2:9).

క్రైస్తవులు భవిష్యత్తును గూర్చి ఆశావహులు. ఇదివారి ముఖముపై కనబడును. మద్యమువలన మత్తులైన ముఖములు వారు కనుబరచరు, మత్తు పదార్థముల వలన వారి నేత్రములు మూత పడిపోవు. వారినోటిలో బూతులు, పోకిరి మాటలు వుండవు. వారు యితరులను ద్వేషించరు, అసూయతోగాని కామాతురతతో గాని గాక పవిత్ర నేత్రములతో చూతురు. వారి ముఖములో జాలి కరుణ కనబడును. వారు సిగ్గుతో తలదించుకోరు. గౌరవంతో ధైర్యముతో యితరులను సమానముగా చూస్తారు. క్రీస్తువారి రక్షకుడు గనుక ధైర్యముగ యుందురు (ఫిలిప్పీ 4:13).

అది అట్లుండగా పైకి ఉబ్బిపోయిన ముఖము, ఎర్రబారిని నేత్రములు త్రాగుబోతును కప్పిపుచ్చలేవు. "భక్తి హీనుడు తన ముఖమును మాడ్చుకొనును. యథార్థవంతుడు తన ప్రవర్తనను చక్కపరచు కొనును."(సామె 21:29.) స్వార్థపరులు, క్రూరులు, అసూయ పరులు తమ ముఖములను బట్టి పసిగట్టబడుదురు. అబద్ధములాడు వారి కళ్లలోనికి చూచి మాట్లాడితే వారి కళ్లే వారిని అప్పగిస్తాయి. "మనుష్యుల జ్ఞానము వారి ముఖమునకు తేజస్సునిచ్చును, దానివలన వారి మోటు తనము మార్చబడును" (ప్రసంగి 8:1).


క్రైస్తవునిలో యున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయై యున్నారు (కొలస్స 1:27). క్రైస్తవుని హృదయములో యున్న పరిశుద్ధాత్ముడు అతని జీవితంలో అన్ని విధముల కనబడుచుయుండును (గలతీ 5:22-23). పరలోక రాజ్యమైన సంఘములో యుండుట వలన నీతియు, సమాధానమును పరిశుద్ధాత్మ యందలి ఆనందమును మనకు కలుగజేయును. నీ ముఖము ఎట్టి వర్తమానమును అందించు చున్నది?

-జాన్‌వాడీ

"యెహోవా యందు భయభక్తులు కలిగియుండుట జ్ఞానాభ్యాసమునకు సాధనము ఘనతకు ముందు వినయము ఉండును. హృదయాలోచనలు మనుష్యుని వశము. చక్కని ప్రత్యుత్తరమిచ్చుటకు యెహోవా వలన కలుగును" (సామెతలు)

# విశ్వాసమా లేక అవకాశమా?
## (Conviction or Convenience?)

*-Bill Nicks*



అపొ.పౌలు రోమా అధిపతియగు ఫేలిక్సు యెదుట నిలువబడినప్పుడు అతనికి నీతిని గూర్చియు ఆశా నిగ్రహమును గూర్చియు రాబోవు తీర్పును గూర్చియు బోధించినట్లు అపొ.కా. 24లో వ్రాయబడియున్నది. పౌలు మతభేదములు కల్పించుచున్నాడని కొందరు యూదులు నిందారోపణ చేయగా అతనిని కైసరయకు తీసికొని వచ్చిరి. "ఈ మనుష్యుడు పీడవంటివాడును, భూలోక మందున్న సకలమైన యూదులను కలహమునకు రేపువాడును, నజరేయుల మతభేదమునకు నాయకుడునై యున్నాడని" వారు పౌలును గూర్చి ఫిర్యాదు చేసిరి. మరియు అతడు

దేవాలయమును అపవిత్ర పరచాడని నిందించిరి. అయితే ఈ ఆరోపణలేమీ నిరూపించబడలేదు. నిందారోపణ చేయు వారి హృదయములు మత్సరముతోను, దురభిమాన ద్వేషముతోను నిండి యుండుట వలన వారు వాస్తవములను వక్రీకరించిరి.


పౌలు బోధించిన సత్యము లనే ఒకడు నేడు బోధిస్తే కొందరతని నిందిస్తారు, హేళన చేస్తారు, అసత్యారోపణలు చేస్తారు. సత్యానికివున్న శత్రువులు అసంఖ్యాకులు, గాని ఎన్ని హింసలు కలిగినను పౌలును తన విశ్వాసము నుండి తొలగించలేక పోయాయి.

యూదయప్రాంతానికి ఫేలిక్సు ఆరు సంవత్సరాలుగా అధిపతియై యుండెను. యూదుల యొక్క నిరీక్షణ యేమిటో అతడు ఎరిగియుండెను. పౌలును అతడు చెరసాలలో యుంచినా అతని మిత్రులు అతని కలసికోడానికి అనుమతినిచ్చెను (అపో.కా. 24:22). తన భార్యయైన ద్రుసిల్లతో వచ్చి యేసుక్రీస్తు నందలి విశ్వాసమును గూర్చి అతడు పౌలు యొద్ద వినగోరెను. అధిపతులు యేసును గూర్చి వినుటకు ఆసక్తి కలిగి యుండుట అభినందనీయము. అయితే అతనికి సత్యమును గూర్చిన ప్రేమ కాదుగాని పైపై కనుబరచే ఆసక్తి మాత్రమే యుండెను.

పౌలు అతనికి నీతిని గూర్చియు, ఆశా నిగ్రహమును గూర్చియు రాబోవు విమర్శను గూర్చియు బోధించెను. రాజులు, అధిపతులు సయితము రక్షింప బడాలంటే క్రీస్తుకు లోబడాలని పౌలు అతనికి బోధించి యుండవచ్చును. క్రైస్తవ జీవితము ప్రత్యేకమైనదని, తమతమ శరీరాశలను అదుపులో యుంచుకోవాలని బోధించి యుండవచ్చును. ఈ విషయంలో ఫేలిక్సు, ద్రుసిల్ల కూడ దోషులే.

తీర్పునాడు వారులెక్క అప్పగింప వలసినదని పౌలు చెప్పగా ఫేలిక్సు మిగుల భయపడెను. యిది మారు మనస్సుకు నాందియే గాని ఫేలిక్సు తన పాపముల నుండి ప్రత్యేక పరచబడుటకు సిద్ధపడలేదు. అతడు పౌలుతో, "ఇప్పటికి వెళ్ళుము,నాకు సమయమైన నిన్ను పిలువ నంపింతునని చెప్పెను" (అపో.కా. 24:25). దేవుడు చెప్పింది జరిపిస్తారనే నిలువరమైన నమ్మిక అతనికి లేకపోయెను గనుక అతడు సరియైన నిర్ణయమును గైకొనలేక పోయెను. సువార్తకు విధేయులగు టకు అనుకూలమైన సమయమును కనుగొనినవారు ప్రభువుని సేవిస్తూ, నీతిగ జీవిస్తూ యున్నారు. మంచిని చేయుటకు ఫేలిక్సువలె వారు వాయిదా వేయరు.

దేవుని సంతోషపరచాలంటే, సత్యముపై ఆధారపడిన విశ్వాసాన్ని కలిగి యుండాలి. ఆయన చిత్త ప్రకారమైన దృఢ విశ్వాసాన్ని మనం కలిగి యున్నప్పుడు మనకు అసౌకర్యమైనా అయన ఆజ్ఞలకు లోబడును. మన వ్యక్తిగత సుఖాన్ని కోరుకోవడం దేవుని చిత్త ప్రకారము కాదు. "సీయోనులో



నిర్విచారముగా (సుఖముగా) యున్న వారికి శ్రమ'' (ఆమోను 6:1). దేవునికి అంగీకారమైన సేవకులందరు అన్ని యుగాలలోను దృఢ విశ్వాసము గలవారు.

అయితే ఆ విశ్వాసము సత్యము వలన నడిపింపబడాలి. ఒకని గత విశ్వాసము సత్యముపై ఆధారపడినట్టిది కాదని గ్రహించిన తరువాత పౌలు వలె అతడు దానిని విడిచిపెట్టి క్రీస్తు నందలి వర్ణింప శక్యము గాని ఐశ్వర్యాన్ని పొందాలి.

ప్రతివాడు విశ్వాసాన్ని కలిగి యుండాలి. దృఢవిశ్వాసాన్ని కలిగిన వారిని మనం గౌరవిస్తాము. ఏదినమ్మినా ఫరవాలేదు, ఏ సంఘములో యున్న పరవాలేదు, బాప్తిస్మము పొందకపోయినా పరవాలేదనుకోకూడదు. మనం నిజమైన దేవుని బిడ్డలమైతే, ప్రజలేమన్నాసరే సత్యము కొరకే నిలబడుతాం, సత్యములోనే జీవిస్తాం. అటుయిటు వీచు అబద్ధ బోధలకు ఊగిపోము. గట్టిగా నిలబడుతాం.

-బిల్‌నిక్స్

# క్రైస్తవులను దేవుడు ఆదుకొనును
## (God cares for Christians)

*-Gary C. Hampton*

తమ ఇబ్బందులలో దేవుడు వారిని విడిచిపెట్టేసారని క్రైస్తవులు కొన్నిసార్లు తలంచవచ్చును. గాని చివరకు మేలు కలుగునిమిత్తము దేవుడు సమస్తము సమకూర్చి జరిగించును. "దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలుకలుగుటకై సమస్తము సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమా 8:28).


దేవుని ప్రేమించువాడు దేవుని చిత్త ప్రకారము జీవించునని యోహాను చెప్పుచున్నాడు (2 యోహాను :6). తాము మోయలేని భారములను మోయవలెనని దేవుడు తన ప్రజలను ఎన్నడు కోరడు (1యోహాను 5:3). నశించిన వారందరిని దేవుడు సువార్తద్వారా పిలుచుచున్నారు (2 థెస్స 2:13, 14). విశ్వాసముతో ఆయన పిలుపునకు లోబడిన వారికి మేలు కలుగుటకు సమస్తము సమకూడి జరుగును (మత్తయి 7:21). ఇంకోమాటలో వారు పరలోకము చేరుకొందురు.

ఆయనను ప్రేమించి స్వీకరించు మనుష్యుడెట్టివాడో దేవుడు ముందుగానే ఎరిగి యుండెను. మనము గతాన్ని ఎట్లు ఎరిగియున్నామో, దేవుడు భవిష్యత్తును అట్లు ఎరిగియున్నారు. గత చరిత్ర నెరిగినంత మాత్రమున అది సంభవించ లేదు. ఆయనకు విధేయు లైనవారు అపరాధభావము నుండి విడుదల పొందు దురని దేవుడు ముందుగానే నిర్ణయించెను. వారు నీతిమంతులని తీర్చబడి, పరలోక మునకు చేర్చబడి మహిమ పరచ బడుదురు (రోమా 8:29–30).

### క్రైస్తవులను గూర్చి దేవుడు చింతించును

"దేవుడు మన పక్షమున నుండగా మనకు విరోధి యెవడు?'' యని అపో.పౌలు అడుగుచున్నాడు (రోమా 8:31). తన వారిని గూర్చిన చింతనను బట్టి వారికొరకు ఆయన బలియాగము చేసెను. ''తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుక తీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్త మును మనకు ఎందుకు అనుగ్రహింపడు?" (రోమా 8:32). ఇతరులకొరకు తన సొంత కుమారుని అనుగ్రహించినవాడు వారికి ఏమేలును కొదువ చేయడు.

దేవుడేర్పరచుకొనిన వానిని దేవుడు తప్పమరెవడు నిందింపజాలడు. దేవుడు అపరాధముల నుండి విడిపింపబడినవారని మనలను గూర్చిపలికి యున్నారు. మన పక్షమున విజ్ఞాపన చేయుటకు క్రీస్తు



ఉత్తరవాదిగా సంసిద్ధుడై యున్నారు (రోమా 8:33-34).

## క్రైస్తవులు విజేయులకంటె గొప్ప వారు

శత్రువులు మనలను వధింప బడిన గొర్రెలవలె భావించవచ్చును, గాని మనము పాపమును మరణమును జయించిన వారము (రోమా 8:35-39). మనలను ప్రేమించు రక్షకుడైన యేసుక్రీస్తు ద్వారా మనకు గొప్ప విజయము అనుగ్రహించ బడియున్నది. "మరణ మైనను జీవమైనను దేవదూతలైనను ప్రధానులైనను ఉన్నవియైనను రాబోవునవియైనను అధికారులైనను ఎత్తయినను లోతైనను సృష్టింపబడిన మరి ఏదైనను మన ప్రభువైన క్రీస్తు యేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను" (రోమా 8:37-39).

## ముగింపు

దేవునికి నమ్మకముగా యున్నవాడు చివరకు పరలోకపు మేలును పొందునని నిర్ధారణ ఇయ్యబడెను. అపరాధమునుండి దేవుడతనిని విడిపించారు, మహిమకు అప్పగించారు. తనకు అవసరమైన మేలులనను గ్రహించుటకు సృష్టికర్త సిద్ధముగా యున్నారు. గనుక దేవుని ప్రేమనుండి ఎడబాపు శక్తి యేమీలేదు. దేవుడతని గూర్చి చింతించుచున్నాడనే నమ్మకముతో క్రైస్తవుడు తన జీవన యాత్ర కొనసాగించు కొనవచ్చును.

– గేరీ హేంప్టన్

# సత్యమును పంచుకొనుట సులువే
## (It is easy to share the truth)

*-Dan Wheeler*



మనం క్రొత్త నిబంధన క్రైస్తవులమయితే సత్యాన్ని ఇతరులతో పంచుకొనమా? దానిని నీవు నిర్లక్ష్యము చేస్తుయుంటే దానిని గూర్చినీవు తీవ్రముగా ఆలోచించాలి. ఈ లోకస్థులు లౌకికి సంగతులను ప్రచురము చేయుటలో తమ సమయాన్ని ఎక్కువ వినియోగించు చున్నారు. పేరు గాంచిన వారు అందు విషయమై గ్రంధాలను కూడ వ్రాసి ప్రచురించారు. గనుక మనం మొహమాటమును విడిచిపెట్టి యితరులతో ఆత్మీయ విషయాలను పంచుకోవాలి. వారి ఆత్మల రక్షణార్ధము ఆత్మీయ సంగతులను వారితో ముచ్చటించాలి. బంధువులు, మిత్రులు, క్రొత్తవారితో సహా సత్యమును పంచుకొనుటకు అనేక తరుణములు అనుదినము మనకు లభిస్తాయి.

మిత్రులతో దేవుని వాక్యాన్ని గూర్చి సంభాషించడం సులభమే. మిత్రులు ఒండొరుల క్షేమాన్ని కాంక్షిస్తారు. అందువలన వారితో సత్యమును పంచుకొనవచ్చును. "మనం చాల కాలము నుండి స్నేహితులము. గనుక అత్యంత ప్రాముఖ్య విషయాలను గూర్చి కొంత మాట్లాడుకొందామా?" యని సంభాషణను ప్రారంభించ వచ్చును.

బంధువులతో మాట్లాడటం కొంత కష్టమే. వారితో ఆత్మీయ సంగతులు

ముచ్చుడించడానికి కొంత ఇబ్బందిగానే యుండవచ్చును. అయినను సత్యాన్ని వారికి తెలియజేయడం అత్యవసరం. వారిని గూర్చిన ఆసక్తి మనకుంటే తప్పక వారిని సత్యములోనికి నడిపించగలము. అంద్రెయ తన సోదరుడైన సీమోను పేతురును యేసు నొద్దకు నడిపించాడు (యోహాను 1:41).

క్రొత్త వారితో సత్యాన్ని గూర్చి మాట్లాడడం సులభమని నేననుకొంటాను. క్రొత్తవారిని బహుశ మనం మరల కలసికొనక పోవచ్చును గనుక వారితో కొంచెం ధైర్యముగానే ప్రవర్తిస్తాము. ఆయా ఆఫీసులలోను, దుకాణములలోను క్రొత్తవారిని కలసికొనే తరుణాలు రోజూ సంభవిస్తాయి. అట్టివారిని ఆరాధనకు ఆహ్వానించాలి. ఆ ఆహ్వానాన్ని వారు సంతోషముతో అంగీకరిస్తారు.

దేనికైనా మనం ప్రాక్టీస్ చేస్తే ప్రతిభావంతులవుతాము. క్రీస్తును గూర్చి, ఆయన సంఘాన్ని గూర్చి నీవు యితరులతో మాట్లాడే కొలది దానిలో నైపుణ్యత సంపాదిస్తావు. క్రైస్తవులందరు ఇతరులకు సువార్తను గూర్చి చెబుతుయుంటే మొదటి శతాబ్దములో వలెనే ఆకాశము క్రిందనున్న సర్వసృష్టికి ఇప్పుడు కూడ సువార్త అందజేయబడ్తాది (కొలస్స 1:23). యేసుక్రీస్తు సహాయముతో అది సులువే (మత్తయి 28:20).

-డేన్ వీలర్

## How do you measure up?

**Which of you by worrying can add one cubit to his stature? ..Therefore, do not worry, saying, "What shall we eat?" or "What shall we drink?" ..for your heavenly Father knows that you need all these things. But seek first the kingdom of God and His right eousness, and all these things shallbe added to you. Therefore do not worry about tomorrow, for tomorrow will worry about its own things.Sufficint for lthe day is its own trouble (Matthew 6:27-34.**

# దేవునికి లోబడుడి
## (Obey the Lord)

*-Dale Grissom*

వ్యక్తిగత సువార్త సేవ చేయుటలో వెనుకబడు క్రైస్తవులు చాలసాకులు చెపుతారు. వారు క్రొత్తవారిని బైబిలు స్టడీకి తీసికొని రాలేరు. మాకు సాధ్యమవడం లేదని వారు చెబుతారు. బహుశా వారు కాని ప్రదేశములలో క్రొత్త వారిని వెదుకుచున్నారు.

సరియైన సమయంలో సరియైన రీతిగా వెదికినట్లయితే వారు విజయాన్ని సాధించగలరు. మిత్రులు, తోటి పనివారు, మానసికంగా కృంగినవారు దేవుని సన్నిధికి వచ్చుటకు సిద్ధపడగలరు. అట్టివారు మనకు తేలికగా దొరుకుదురు. క్రైస్తవ కుటుంబములలో యున్నవారు కూడ సువార్తకు లోబడు వారిలో కొందరుందురు. సంఘమునకు హాజరగు విజిటర్లు కూడ సువార్తకు లోబడుటకు మనస్కరింతురు. వారితో మనం కొంత సమయం వెచ్చించి బైబిలు స్టడీ చేయాలి.

నశించిన ఆత్మలను సంపాదించుట కష్టతరమైన పనియేగాని దానివలన కలుగు బహుమానము ఘనమైనది. యితరులు సువార్తకు లోబడుటకు నీవు సహాయ పడగలవు. దీనిని గూర్చి ఆలోచించుము. యితరులు క్రీస్తుతో నిత్యము జీవించునట్లు నీవు వారికి సహాయ పడగలవు. దీనికంటె ప్రాముఖ్యమైన పని ఇంకోటి యేదీలేదు.

నశించిన ఆత్మలను రక్షించే పనియే బహుశా నీవు ఎక్కువ ప్రేమించే పని కాగలదు. నీవు బోధించినవారు క్రీస్తు నొద్దకు వచ్చి ఆయన సువార్తకు లోబడి, బాప్తిస్మము పొందితే అది నీకెంత సంతోషము!

సువార్తను చాటుటకు దేవుడు మంటి ఘటములైన మనలను ఎంచుకొన్నారని జ్ఞాపకముంచుకోవాలి. దానిని ఈలోకానికి బోధించే బాధ్యత మనం కలిగి యున్నాము (మత్తయి 28:19,20; మార్కు 16:15-16). మనం దేవునికి ఇష్టులముగా యుండాలంటే, ఆయన పనిలో నిమగ్నులమై యుండాలి.

-డేల్ గ్రిసమ్

# క్రైస్తవుడు నశింపగలడా?
## (Can a Christian be Lost?)

*-Jerry Jenkins*

ప్రభువుచే పాపక్షమాపణ నొందినవాడు తదుపరి తానేమి చేసినను ఎల్లప్పుడు రక్షింపబడిన స్థితిలో యుండుననే సిద్ధాంతము వినసొంపుగానే యున్నది గాని అదిదేవుని వాక్యమునకు విరుద్ధముగా యున్నది.

"నా సహోదరులారా, మీలో ఎవడైనను సత్యమునుండి తొలగి పోయినప్పుడు మరియొకడు అతనిని సత్యమునకు మళ్లించిన యెడల పాపిని వాని తప్పు మార్గమునుండి మళ్లించు వాడు మరణము నుండి యొక ఆత్మను రక్షించి అనేక పాపములను కప్పివేయునని తాను తెలిసి కొనవలెను" (యాకోబు 5:19-20). ఈ లేఖనము రక్షింపబడిన వారికి చెప్ప బడినదని గమనించుము. వారు క్రైస్తవులు, దేవుని కుటుంబ సభ్యులు. యాకోబు వారిని సహోదరులని సంబోధిం చాడు. ఇంకా యేమంటే రక్షింపబడినవాడు సత్యము నుండి తొలగిపోయినప్పుడు లేక మార్పు నొందనప్పుడు అతని ఆత్మ నశించును. యిది మొదటి మరణం కాదు. అది అందరికీ సంభవించును (హెబ్రీ 9:29). గనుక ఇక్కడ చెప్పబడినది రెండవ మరణము. రెండవ మరణమును గూర్చి బైబిలులో ఇట్లు చెప్పబడు చున్నది: "మరణమును మృతుల లోకమును అగ్ని గుండములో పడవేయబడెను; ఈ అగ్నిగుండము రెండవ మరణము (ప్రకటన 20:14).

సత్యమునుండి తొలగిపోయిన వారు మార్పుచేయబడవచ్చును. అపో.పౌలు ఇట్లు చెప్పుచున్నాడు: "సహోదరులారా, ఒకడు ఏతప్పిదము లోనైనను చిక్కుకొనిన యెడల ఆత్మ సంబంధులైన మీలో ప్రతివాడు తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనుచు సాత్వికమైన మనస్సుతో అట్టి వానిని మంచి దారికి తీసికొని రావలెను" (గలతీ 6:1). వారిని పునరుద్ధరించుటలో వారెందుకు పడి పోయారో కారణాలను గమనించుట మంచిది. వాటిలో కొన్ని నిరుత్సాహము, ఆత్మీయ ఎదుగుదల లేకపోవుట, ఈలోకాశలు, ధనాశలు, కామాతురత, నిర్లక్ష్యము, గాయపరచబడిన హృదయము, దుష్టత్వము, అహంకారము మొదలగునవి.

అట్టివారు తిరిగి ఎట్లు రావాలి? మారుమనస్సు పొందాలి, తమ తప్పిదముల నొప్పుకోవాలి, ప్రార్థించాలి. "మన పాపములను మనము ఒప్పుకొనిన యెడల ఆయన నమ్మదగినవాడును నీతిమంతుడును గనుక ఆయన మన పాపములను క్షమించి

సమస్త దుర్నీతినుండి మనలను రక్షించి పవిత్రులనుగా చేయును" (1 యోహాను 1:9).

తప్పు చేయుచున్న తన బిడ్డలను గూర్చి దేవుడు చింతించుచున్నారు. మారుమనస్సు పొందు ఒక్కపాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును. తప్పిపోయిన కుమారుడు తిరిగి రాగా గొప్ప విందు చేయబడెను. పడిపోయిన తన బిడ్డలను గూర్చి దేవునికున్న ఆసక్తిని యిది మనకు వర్ణించుచున్నది.

దేవునితో నీ సంబంధము ఎట్లున్నది? తీవ్రముగా ఆలోచించు. నీ జీవితంలో యున్న ఆత్మీయక్షా మమును గుర్తించు, దేవుని సంఘము నుండి దూరమై నశించిన స్థితిలో యున్న దానిని గమనించు. తప్పిపోయిన కుమారునివలె "నేను లేచి నా తండ్రియొద్దకు వెళ్లుదునని" చెప్పగలవా? నీవట్లు చేస్తే పరలోకంలో నిన్ను గూర్చి గొప్ప సంతోషము కలుగును.

దావీదు ఇట్లన్నాడు: "నామార్గమును నేను పరిశీలన చేసికొంటిని. నీ శాసనముల తట్టు మరలుకొంటిని. నీ ఆజ్ఞలు అనుసరించుటకు నేను జాగుచేయక త్వరపడితిని" (కీర్తన 119:59-60).

-జెర్రీ జెంకిన్స్

"కక్షచేతనైనను వృథాతిశయము చేతనైనను ఏమియు చేయక, వినయమైన మనస్సుగలవారై యొకనినొకడు తనకంటె యోగ్యుడని యెంచుచు మీలో ప్రతి వాడును తనసొంత కార్యములను మాత్రమేగాక యితరుల కార్యములను కూడ చూడ వలెను. క్రీస్తుయేసునకు కలిగిన ఈ మనస్సు మీరును కలిగి యుండుడి. ఆయన దేవుని స్వరూపము కలవాడై యుండి దేవునితో సమానముగా ఉండుట విడిచిపెట్టకూడని భాగ్యమని యెంచు కొనలేదుగాని మనుష్యుల పోలికగా పుట్టి దాసుని స్వరూపము ధరించుకొని తన్ను తానే రిక్తునిగా చేసికొనెను. మరియు ఆకారమందు మనుష్యునిగా కనబడి మరణము పొందునంతగా అనగా సిలువ మరణము పొందినంతగా విధేయత చూపినవాడై తన్నుతానే తగ్గించుకొనెను. అందుచేతను పరలోక మందున్న వారిలో గాని భూమిమీద ఉన్నవారిలో గాని ప్రతివాని మోకాలు యేసునామమున వంగునట్లును ప్రతివాని నాలుకయు తండ్రి యైన దేవుని మహిమార్థమై యేసు క్రీస్తు ప్రభువని ఒప్పుకొనునట్లును దేవుడు ఆయనను అధికముగా హెచ్చించి ప్రతి నామమునకు పైనామమును ఆయనకు అనుగ్రహించెను". **(ఫిలిప్పీ 2:3-11)**

# ఎవరి విశ్వాసం గొప్పది?

## (Who has the greatest Faith?)

*-Jerry Bates*

నీకు తెలిసిన వారిలో ఎవరి విశ్వాసము అందరికన్నా గొప్పది? సాధారణంగా మా బోధకునిది, సంఘపెద్దలది లేదా కుటుంబానిది యని చాలమంది చెబుతారు. తమ బోధకుడు వారికొరకు ప్రార్ధన చేయాలని చాలమంది కోరుదురు. మిగతావారి కంటె అతని ప్రార్ధనలో శక్తి యున్నదని వారు తలుస్తారు. పైన చెప్పుకొన్నవారి విశ్వాసము గొప్పదనే మన ఆశాభావము, అయితే మిగతా వారికంటే వారి విశ్వాసము అంతగొప్పదేమి కాదు. ఏలయనగా బైబిలును పఠించి మనం అనుకొనని వారి యొక్క విశ్వాసము చాలసార్లు బలమైనదిగా కనపడును.

ఉదాహరణకు యేసుక్రీస్తు కొందరి విశ్వాసము అల్పమైనదని మూడుసార్లు చెప్పారు. రెండు సందర్భాలలో 12మంది శిష్యులే అల్ప విశ్వాసులైనట్లు కనుగొనగలము (మత్తయి 8:23-27; 16:5-12). మూడవ సందర్భములో నీళ్లమీద నుడుచుచున్న పేతురు మనకగుపడ్తాడు (మత్తయి 14:22-36). యిది ఆశ్చర్యము, ఏలయనగా ఎవరికైనా బలమైన విశ్వాసము వుంటే వారు వీరే అయ్యుండాలి! వారు అనుదినము యేసును వెంబడించుచు ఆయన చేయుచున్న అద్భుతములను చూస్తూ వచ్చారు. అయితే వారి విశ్వాసము తగురీతిగా అభివృద్ధి జెందలేదు.

సరిగదా యేసు కొందరిని తమ విశ్వాసమును బట్టి మూడు సందర్భాలలో కొనియాడారు. లూకా 7:1-10లో ఒక ఉదాహరణ మనకున్నది. రోమా శతాధిపతి యొకడు యేసునొద్దకు వచ్చి తన దాసుని స్వస్థతను గూర్చి యేసుకు మనవి చేసాడు. యేసు నొద్దకు తాను వచ్చుటకుగాని, యేసు అతని ఇంటికి వెళ్లుటకుగాని తాను పాత్రుడను కానని అతడు ఒప్పుకొన్నాడు. ఇశ్రాయేలులో సయితము అంత గొప్ప విశ్వాసాన్ని తాను కనుగొనలేదని యేసు చెప్పారు (లూకా 7:9).

రెండవ ఉదాహరణ మార్కు 5:25-34లో వ్రాయబడియున్నది. ఇక్కడ దీర్ఘకాల రోగియై యున్న ఒక యూదురాలు యేసు తన రోగమును బాగుచేయునని విశ్వసించినది. ఆయన శక్తియందు ఎంత బలముగా నమ్మినదంటే తాను యేసు యొక్క వస్త్రపు చెంగును ముట్టిన చాలు బాగుపడుదునని కొనెను. ఆమె అట్లు చేసి స్వస్థత పొందగా ఆమెయొక్క విశ్వాసము

ఆమెను బాగుచేసెనని యేసు చెప్పెను (మార్కు 5:34). ఆమె యొక్క విశ్వాసము గొప్పదని యేసు చెప్పక పోయినా, ఆయన ఆమె యొక్క విశ్వాసమును శ్లాఘించెననుట వాస్తవమే.

మూడవ ఉదాహరణ మత్తయి 15:21-28లో వ్రాయబడియున్నది. కానాను స్త్రీయొకతె యేసు నొద్దకు వచ్చి దయ్యము పట్టి బాధపడుచున్న తన కుమార్తెను స్వస్థ పరచుమని వేడుకొనెను. అందుకాయన ఆమెతో ఒక్క మాటయైనను చెప్పలేదు, గాని ఆమెను పట్టువిడువక ప్రార్థింపగా, ఆమెకోరిన దీవెనను పొందెను. "యేసు అమ్మా నీ విశ్వాసము గొప్పది" అని ఆమెతో చెప్పెను.

ఈ మూడు సందర్భములు గమనించుము. రోమా శతాధిపతి, రోగియై ఉండి బీదరాలైన యూదాస్త్రీ, మరియు కానానుస్త్రీ, నిజానికి గొప్ప విశ్వాసానికి మాదిరిగా ఇట్టి వారు కనబడరుగదా.

ఈ రెండు గుంపులను పరికించితే మనం యేమి నేర్చుకోగలము? కొందరితో సహవాసము చేసినంత మాత్రమున బలమైన విశ్వాసము చేకూరదు. శిష్యులే యేసుతో సన్నిహితముగా మెలిగినను అల్ప విశ్వాసులుగా అగుపడుచున్నారు. గనుక చాల కాలమునుండి క్రైస్తవుడనైనందున నా విశ్వాసము గొప్పదని మనం ఊహించరాదు. నిజానికి బలమైన విశ్వాసము గలవాడు క్రొత్తగా క్రైస్తవుడయినవాడు కావచ్చును.

రెండవది, మనం నేర్చుకోవలసినది యేమంటే గొప్ప విశ్వాసముతో గొప్ప వినయము కనబడును. శతాధిపతి యేసు నొద్దకు వచ్చుటకు తాను పాత్రుడను కానని తలంచాడు. కానాను స్త్రీ యేసు ఎదుట ఒక కుక్కపిల్ల లాంటిదానని తన్నుతాను తగ్గించుకొన్నది. రోగియైన స్త్రీ, యేసుయొక్క వస్త్రపు చెంగు ముట్టితేచాలనుకొన్నది. యిది ఇలాగుండగా శిష్యులైతే వారిలో ఎవడు దేవుని రాజ్యములో గొప్పవాడో యని తర్కించు కొనుచుండిరి.

దేవుని గొప్ప సేవకులందరు వినయ విధేయతలు గలవారు. ఉదాహరణకు బాప్తిస్మమిచ్చు యోహానును గమనించుము. "స్త్రీలు కనినవారిలో బాప్తిస్మమిచ్చు యోహానుకంటె గొప్పవాడు పుట్టలేదని" యేసు చెప్పెను (మత్తయి 11:11). యివి శ్లాఘనీయమైన చాల గొప్పమాటలు. అయినను యేసును గూర్చి చెబుతు, "ఆయన చెప్పులవారును విప్పుటకకైనను నేను యోగ్యుడను కానని" చెప్పెను (యోహాను 1:27). అంతగొప్ప మనుష్యుని నుండి వచ్చిన ఈ మాటలు నిజంగా గొప్పవే.

చివరిగా మనం నేర్చుకో వలసిన గొప్ప పాఠం యేమంటే, గొప్ప విశ్వాసములో యేసునందు సంపూర్ణ నమ్మిక ఇమిడియున్నది. సంపూర్ణ నమ్మిక అంటే, ఎన్ని అభ్యంతరములు కలిగినను ఆయనకు

విధేయుల గుటయే. శిష్యులైతే తరుచు ఈ లోకమువైపు చూస్తూ యుండేవారు. పేతురు యేసువైపు మాని నీటివైపు చూచేవరకు నీళ్లమీద నడువ గలిగాడు. యేసునందు సంపూర్ణ నమ్మిక కోల్పోయాడు. మునిగి పోయాడు. అయితే దేవుడు మనలను రక్షించును, రక్షించగలడుయని యేసు నిరూపించారు. దానిని మనం నిజంగా నమ్ముచున్నామా? లేక పోతే మనది అల్ప విశ్వాసమే (మత్తయి 6:30).

నిరుత్సాహ ఘడియలలో కూడ మనం యేసునందు విశ్వాసముంచాలి. మనందరికి అట్టి ఘడియలు సంభవిస్తాయి. గొప్ప విశ్వాసము వలన ఎట్టి అవాంతరాలనైనా అధిగమించగలము. రక్తస్రావములో బాధ పడుచున్న స్త్రీ గొప్ప జన సమూహములో నుండి సయితము యేసు వస్త్రపు చెంగును ముట్టుకొని గొప్ప విశ్వాసము వలన స్వస్థత పొందినది. అయితే గొప్ప జనసమూహ మున్నదని తలంచి ఎంత మంది వెనుకకు పోయారో గదా!

కానాను స్త్రీ తాను అన్యురాలనైనందున యేసు ఆమెను పట్టించుకోవడం లేదనుకొనినను తన పట్టు విడువలేదు. యేసు యొక్క మాటలను బట్టి ఆమె సులభముగా అభ్యంతరపడి యుండేది, గాని తాను ఆశించిన దీవెన పొందకుండా పోయేది. ఎవరో ఏదో అన్నారని అభ్యంతరపడి కొందరు ఆరాధనకు రాకుండా పోతారు. అవి చాల స్వల్పము గాని, వారికి ఘోరంగా కనబడ్డాయి. క్రీస్తు శరీరము నుండి తమ్మును తాము వేరైపోయినందున అనేక దీవెనల నుండి తమకు తాము వారు వేరైపోవుదురు, చివరికి పరలోకములో నిత్యగృహాన్ని కోల్పోదురు. గొప్ప విశ్వాసము గలవారు దేవునిని, ఆయన కుటుంబమును విడిచిపెట్టరు. మనముకూడ విడిచి పెట్టకూడదు. క్రీస్తుకు నమ్మకముగా యుండుటకు ఎవరెన్ని మాటలు చెప్పినా మనం నిరుత్సాహపడకూడదు.

నీ విశ్వాసము ఎంత గొప్పది? నీవు గొప్ప విశ్వాసము గలవాడవు కాగలవు. ఎన్ని అభ్యంతరములు కలిగినా, నీవు విశ్వాసములో బలవంతుడవ గుదువు గాక! (2 థెస్స 1:3).

-జెర్రీ బేట్స్

# బాప్తిస్మము యొక్క ప్రత్యేకత
## (The uniquenesss of Baptism)

*-T. Pierce Brown*



అపొస్తలులు బోధించినప్పుడు 'బాప్తిస్మము' అనే అంశముపై ఒక ప్రసంగమును కూడ చేసినట్లు మనము కనుగొనము, నిజమే, అందువలన మనం క్రీస్తును ప్రకటించాలి, బాప్తిస్మమును కాదు అని కొందరు చెబుతారు. అట్టి విమర్శ పనికిరానిది ఏలయనగా క్రొత్త నిబంధనలో బాప్తిస్మమును బోధించకుండా ఎవడు క్రీస్తును బోధించలేదు. గనుక బాప్తిస్మము యొక్క ప్రత్యేకతను మనం అర్థం చేసుకోవాలి.

క్రొత్త నిబంధనలో మార్పు జెందిన వారందరి విషయాల్లో బాప్మిస్మమును గూర్చి చెప్పబడినది. విశ్వాసము, మారుమనస్సు ఎంత ప్రాముఖ్యమైనా అన్ని సందర్భాలలో వాటిని గూర్చి కాదుగాని బాప్తిస్మమును గూర్చి చెప్పబడినది.

యేసు బాప్తిస్మమును గూర్చి ఆజ్ఞాపించినప్పుడు ఇహమందును పరమందును సమస్తాధికారము నాకీయబడియున్నదని వక్కాణిస్తూ బాప్తిస్మము యొక్క ప్రాధాన్యతను తెలియజేసారు. యేసు బాప్తిస్మము పొందినట్లు క్రొత్త నిబంధనలో నాలుగు సువార్తలు చెప్పుచున్నవి.

బాప్తిస్మమును గూర్చిన ఆజ్ఞ యేసు యిచ్చిన ఆజ్ఞలలో ఇంచుమించు ఆఖరుది.

నీ తండ్రి చనిపోకముందు ఆయన చెప్పిన మాటలు నీకు జ్ఞాపకము వుంటాయిగదా (మత్త 28:18, 19). బాప్తిస్మమును గూర్చిన ఆజ్ఞకు లోబడినవారికిని, లోబడని వారికిని యున్న వ్యత్యాసములో దానియొక్క ప్రాముఖ్యత మనకు తెలియనగును. పరిసయ్యులును, ధర్మశాస్త్రోపదేశకులును బాప్తిస్మము పొందక తమ విషయమైన దేవుని సంకల్పమును నిరాకరించిరియని లూకా 7:29–30లో వ్రాయబడి యున్నది. ఫేలిక్సు, అగ్రిప్ప, తదితరులు కూడ దేవుని అజ్ఞను నిరాకరించిరి. అయితే వాక్యము నంగీకరించినవారు సంతోషముతో బాప్తిస్మము పొందినట్లు అపొ.కా. 2:41 చెప్పుచున్నది. వారిలో పౌలు, కొర్నేలీ, ఫిలిప్పియి చెరసాల అధిపతి, మొదలగు వారందరు వున్నారు.

లేఖన ప్రకారమైన బాప్తిస్మము ఒకే సారి పొందాలి, గనుక అది ప్రత్యేకమైనది. ప్రతి బాప్తిస్మము సరియైన అధికారము పొందినది కాదు, సరియైన రీతిగా, సరియైన రీతిగా, సరియైన కారణము కొరకు పొందినది కాదు (అపొ.కా. 19:1–6).

బాప్తిస్మము విశ్వాసముపై ఆధారపడి యున్నది గనుక అది ప్రాముఖ్యమైనది. అది మానవా లోచనలను బట్టి యున్నదికాదు. హెబ్రీ 11:6 లాజికల్‌గా ఎట్లు సత్యమో మనం గ్రహించుకో వచ్చును. "విశ్వాసము లేకుండా దేవునికి ఇష్టుడై యుండుట అసాధ్యము. దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకు వారికి ఫలము దయ చేయువాడనియు నమ్మవలెను".

పాప విసర్జన కొరకు మారు మనస్సు అవుసరమని మనం లాజికల్‌గా ఆలోచింప వచ్చును. మరియు ఒకడు క్రీస్తునందలి విశ్వాసాన్ని ఒప్పుకొనని వానిని క్రీస్తు కూడ ఒప్పుకొనరని మనం లాజికల్‌గా ఆలోచింప వచ్చును (మత్త 10:32).

అయితే బాప్తిస్మము మాత్రము కేవలము విశ్వాస పూరితమైన చర్యయే. మానవా లోచనలను బట్టి బాప్తిస్మము ఎందుకు అవుసరమో ఒకడు గ్రహించుకోలేడు. అయితే ఒకడు రోమా 6వ అధ్యాయమును జాగ్రత్తగా చదివితే గ్రహించుకోగలడు. అక్కడ బాప్తిస్మము క్రీస్తు యొక్క మరణ, సమాధి, పునరుత్థానములు చిత్రీకరించు చున్నట్లు వర్ణించబడినది. తదుపరి ఒకడు క్రీస్తుయొక్క ప్రభుత్వమునకు లోబడి ఆయనతో ఐక్యముగుటకు తన అంగీకారమును అది సూచించుచున్నది. అది పాప క్షమాపణ కొరకు, ఏలయనగా అది క్రీస్తు రక్తము దరికి ఆత్మీయముగా మనలను చేర్చుచున్నది. అయితే మానవ జ్ఞానము వీటిని మనకు తెలియజేయదు. అట్టి జ్ఞానము ఆయన వాక్యముపై యున్న విశ్వాసము వలన కలుగును.

బాప్తిస్మము ప్రత్యేకమైనది ఏలయనగా క్రీస్తులోనికి, ఆయన యిచ్చు రక్షణలోనికి ప్రవేశించే మార్గము అదొక్కటి మాత్రమే (రోమా 6:3–4; గలతీ 3:26–27). విశ్వాసము, మారుమనస్సు, ఒప్పుకోలు

మనలను క్రీస్తు నొద్దకు, దేవుని యొద్దకు మనలను తీసికొని వచ్చును. అయితే బాప్తిస్మము మనలను క్రీస్తులోనికి ప్రవేశింప జేయును.

మారుమనస్సు పొందిన విశ్వాసి బాప్తిస్మము పొందును. గనుక అది ప్రత్యేకమైనది. విశ్వాసముంచగానే రక్షింపబడితి మనేవారు పొరబడుచున్నారు. బాప్తిస్మము పొందకుండా ఒకడు రక్షింపబడనేరడు. బాప్తి స్మము అక్కరలేదనే వారు మారుమనస్సు కావాలంటారు. బాప్తిస్మములో ఒకడు క్రీస్తు ఆజ్ఞలకు లోబడును. అనేక విధాలుగా బాప్తిస్మము ప్రత్యేకమైనది. దాని ప్రత్యేకతను నీవు గమనించి యుంటే చాల మంచిది.

–టి. పియర్స్ బ్రౌన్

**The Lord is my....**

**Provider - I am satisfied**

**Teacher - I am instructed.**

**Shelter - I am covered.**

**Rock - I am secure.**

**Victory - I am triumphant.**

**Shephered - I am cared for.**

**Captain - I am protected.**

**Encourager - I am built up.**

**Salvation - I am delivered.**

**Healer - I am whole.**

**Rest - I am comforted.**

**Guide - I am directed.**

**Confidence - I am assured.**

**Maker - I am loved.**

**Father - I am acepted.**

**Deliverer - I am free.**

**- Best to You**

# పరిశుద్ధాత్మ బాప్తిస్మము-నీటి బాప్తిస్మము

## (The Holy Spirit Baptism and Water Baptism)

*-Basil Overton*



"నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షింపబడును; నమ్మనివానికి శిక్ష విధింపబడునని" ప్రభువు చెప్పారు (మార్కు 16:16). బాప్తిస్మము రక్షించును అని పరిశుద్ధాత్మ బాప్తిస్మము రక్షించునని కొందరు చెబుతారు. అయితే యేసుపైన చెప్పినది పరిశుద్ధాత్మ బాప్తిస్మమును గూర్చి కాదుగాని నీటి బాప్తిస్మము. పరిశుద్ధాత్మ బాప్తిస్మమును బహుకొద్దిమందే పొందారు. 12మంది అపొస్తలులు, కొర్నేలి యింటివారు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్మిస్మమును పొందియుండిరి (అపొ.కా. 1:1-6; 2:1-5; 11:15). అపొస్తలులు కాలములోనే పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఎంత


అరుదైనదంటే కొర్నేలి యింటివారు దానిని పొందగా పేతురు సయితము ఆశ్చర్య పోయాడు. "పరిశుద్ధాత్మ మొదట మన మీదికి దిగిన ప్రకారము" కొర్నేలికిని అతని యింటివారి పైనను దిగెనని పేతురు చెప్పుటలో అది సాధారణమైన క్రియకాదని అర్థమవుచున్నది. పరిశుద్ధాత్మ మొదట పెంతెకొస్తునాడు అపొస్తలులపైకి దిగెను; అది క్రీస్తు సంఘ ఆరంభదినము, క్రైస్తవ యుగారంభదినము. పరిశుద్ధాత్మ బాప్తిస్మము సర్వసాధారణముగా జరిగే సంఘటన అయితే అతడు పెంతెకొస్తునాడే జరిగిన సందర్భమును గూర్చి ఎందుకు చెప్పాడు? దాని తరువాత ఏమైనా జరిగివుంటే వాటిని గూర్చి ఎందుకతడు చెప్పలేదు? కొర్నేలి యింటివారు పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందేసరికి అపొస్తలులు దానిని పొంది పది సంవత్స రములు గతించి పోయాయి.

అపొస్తలులు కాలములో పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఒక ప్రత్యేక ప్రయోజనము కొరకు ఉద్దేశించ బడెను. దాని వలన అపొస్తలులు సర్వసత్యము లోనికి నడిపించ బడిరి (యోహాను 16:13). రక్షింప బడుటకు ఎవరు ఎన్నడు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొందలేదు. బైబిలులో పరిశుద్ధాత్మ ద్వారా ఇయ్యబడిన నడిపింపునకు లోబడినవారిని ప్రభువు రక్షించును. కొంతమందికి కొన్ని ప్రత్యేక ప్రయోజనములు కొరకు తండ్రియైన దేవుడు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును వాగ్దానము చేసెను (లూకా 24:49; అపొ.కా. 1:4-5). క్రీస్తు యిచ్చిన గొప్ప ఆజ్ఞలోని బాప్తిస్మమునకు ప్రజలందరు లోబడాలి. దాని ద్వారా వారు క్రీస్తు రక్తము దరికి చేరుకొని తమ పాపక్షమాపణను పొందుదురు (అపొ.కా. 2:38). ఏదైనా ఒక సంగతి ఒకే సమయంలో ఆజ్ఞ, వాగ్దానము కాజాలదు. గొప్ప ఆజ్ఞలోని బాప్తిస్మమును మనుష్యులు అమలు పరుస్తారు. వారు అమలుపరచి ప్రజలను నీటిలో ముంచారు (అపొ.కా. 8:35-39). మన ప్రభువు మాత్రమే పరిశుద్ధాత్మ బాప్తిస్మమును యిచ్చారు (మత్తయి 3:11; యోహాను 1:33). పౌలు ఎఫెసీ పత్రిక వ్రాయు సరికే పరిశుద్ధాత్మ బాప్తిస్మము నిలిచిపోయెను. అది క్రీ॥శ॥ 64వ సంవత్సరము. ఏలయనగా అప్పటికే "బాప్తిస్మము ఒక్కటే" యని అతడు చెప్పెను (ఎఫెసీ 4:1-6).

-బేసిల్ ఓవర్టన్

# ఒక మంచిరోజు
## (A Better Day)

*-Don Walker*



యెహోవా యే రక్షణ అను అర్ధమిచ్చు పేరుగల ప్రవక్తయైన యెషయా తిరుగుబాటు చేయు దుష్టజనాంగమును గూర్చి వ్రాసాడు. ఒకప్పుడు గర్వకారణమైన సీయోను దోసపాదులలోని పాకవలెను, గుడిసెవలెను అగునని అతడు ప్రకటించాడు (యెష 1:78). నమ్మకమైన ఆ పట్టణము వేశ్యవలెనాయెను! ఒకప్పుడు నీతిమంతులు దానిలో నివసించు చుండిరి. ఇప్పుడైతే కేవలము నరహంతకులక్కడ యున్నారు (1:21). ఇట్టి తిరుగుబాటు ప్రజల యొక్క నాశనము ఎంత ఖచ్చితమంటే, దానిని గూర్చి యెహోవా ఇట్లు రికార్డు చేయించెను. "యెరూషలేము పాడైపోయెను, యూదా నాశన మాయెను. యెహోవా మహిమ గల దృష్టికి తిరుగు బాటు చేయునంతగా వారి మాటలును, క్రియలును ఆయనకు ప్రతికూలముగా యున్నవి" (యెష 3:8). భక్తిహీనులు అలుము కొనియున్న కారు మేఘముల

వంటి నాశనమును గూర్చి యెషయా తరుచు ప్రవచించేవాడు.

అయితే యెషయా ప్రవచనము లన్నియు నాశనమును గూర్చి మాత్రమే లేవు. నిజానికి పరిశుద్ధాత్మ ద్వారా యెషయా రాబోవు నిరీక్షణను గూర్చి, పునరుద్ధరణను గూర్చి తరుచు ప్రవచించేవాడు.

యెషయా నాల్గవ అధ్యాయ ములో రాబోవు ఒకమంచి దినమును గూర్చి చదువగలము. యెహోవా చిగురు మహి మయు భూషణమునగునని, ఇశ్రాయేలులో తప్పించుకొనిన వారికి భూమిపంట అతిశయాస్పదముగాను శుభ లక్షణము గాను వుండు ఒక రోజు రాబోవుచున్నదని అతడు వ్రాసాడు (యెషయా 4:2). "సీయోనులో శేషించిన వానికి యెరూషలేములో నిలువబడినవానికి అనగా జీవము పొందుటకై యెరూష లేములో దాఖలైన ప్రతివానికి పరిశుద్ధుడని పేరు పెట్టుదురు" (యెషయా 4:3). "పగలు ఎండకు నీడగాను గాలివానకు ఆశ్రయము గాను చాటుగాను పర్ణశాల యొకటి ఉండును" (4:6).

బైబిలుకు వున్న గొప్ప విశిష్టత యేమంటే నిశీధ ఘడియలలో అది మనకు నిరీక్షణ కిరణములను ప్రసరించును. ఆది కాండము 3లో మానవుడు అతిక్రమము చేయుట మనము చూస్తాము. తత్ఫలితంగా అక్కడవున్న వారిలో ఒక్కొక్కరి మీదను, సమస్త భూమిమీదను శాపము కలుగుట మనం చూస్తాము. అయినను దీని మధ్యలో దేవుడైన యెహోవా, "నీకును స్త్రీకిని, నీ సంతానమునకును ఆమె సంతానమునకును వైరము కలుగజేసెదను. అది నిన్ను తలమీద కొట్టును. నీవు దానిని మడిమె మీద కొట్టుదువని చెప్పెను" (ఆదికా 3:15). మానవుడు పాపము చేసి దేవుని నుండి వేరైపోయిన అతి ఘోరమైన ఘడియలో యెహోవా అతనికి రక్షకుని గూర్చిన నిరీక్షణ కిరణమునను‌గ్రహించెను.

యిట్టి దుష్ట ప్రపంచములో మనము నీతిగా భక్తిగా జీవించ యత్నించుచుండగా నిరుత్సాహపడిపోవుట చాల సులభమే. మనము తొట్రిల్లు కొన్ని సందర్భాలుండ వచ్చును. అయినను ఆయన మన పాపములను క్షమించుచు నిరీక్షణ అనుగ్రహిస్తునే యున్నారు. ఎంత నిశీధ ఘడియలలో మనమున్నను దేవుడు తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా మనకు నిరీక్షణ నొసగుచునే యున్నారు.

దేవుడు మనకు చేసిన వాటికి తగి నట్టుగా మనందరము నడుచుకోవాలి. అంతగొప్ప మేలు చేసిన దేవునికి కృతజ్ఞత పూర్వకముగా మనందరము నడుచు కోవాలి. మనము బైబిలును దినదినము చదువుచు ఆయన చెప్పినట్లు నడుచు కొనుచు మనందరము కృతజ్ఞతతో జీవించెదము గాక!

–డాన్ వాకర్

# మొదటి మానవుడైన ఆదాము
## Adam, the First man

*- Frances Parr*



"దేవుడు తన స్వరూపమందు నరుని సృజించెను; దేవుని స్వరూపమందు వాని సృజించెను" (ఆది.కా. 1:27).

"దేవుడగు యెహోవా నేలమంటితో నరుని నిర్మించి వానివాసికా రంధ్రములలో జీవ వాయువును ఊదగా నరుడు జీవాత్మ ఆయెను" (ఆది.కా. 2:7).

పెరిగి పెద్ద వానివలె పుడితే ఏలా గుంటాది? ఈ భూమి అంతటిలోను ఏకైక మానవునిగా దేవునితో సంబంధము కలిగి ఆదాము ఎట్లు భావించెను? సృష్టి యొక్క అందాన్ని గూర్చి, గంభీరతను గూర్చి ఆశ్చర్యపడ్డాడా? దాన్నంతా దేవుడు తనకిచ్చినప్పుడు తబ్బిబ్బులయ్యాడా? మొదటి మానవుని పరిస్థితిని మనం ఊహించుకోవచ్చును.

ఆదికాండము 2:19లో ఆ నరుడు ఆదాము అనిపిలువబడెను. ఆదాము అనగా హెబ్రీభాషలో మట్టి-మన్ను అని అర్ధము. మానవ జాతితో సమానమైనది

ఆదాము అనుపదము. కొన్ని భాషలలో మానవజాతిలో పురుషుని సూచించుటకు అది వాడబడెను. ఆదికాండము 5:1-5 వంశావళిలో మొదటి పురుషుడు ఆదాము అని పిలువబడెను.

దేవుడు సృష్టిఅంతాచేసి, ఆదామును ఏదెనువనంలో యుంచి, అతడు పేర్లు పెట్టునట్లు జంతువులన్నిటిని అతని యొద్దకు తీసికొని రావడం, ఆ దృశ్యం ఒకసారి ఆలోచించు. అది దేవునికి మానవునికి సంతోష సమయమే. ఆదాము జంతువులకు ఏ పేర్లు పెట్టెనో అవే నేటికిని వాడుకలో యున్నాయి.

గాని ఆదాముకు సాటియైన సహాయముగా జంతువులేమీ సరిపోలేదు. ఏఒక్క జంతువు మానవునికి సాటిరాలేదు. (ఆది.కా. 2:20). మనం కోతిలో నుంచి వచ్చామని కొందరు తప్పుగా అనుకొను చున్న కోతి కూడా అక్కడే యుండెను! దేవుడు ఆదాముకు గాఢనిద్ర కలుగజేసి అతని ప్రక్కటెముకలలో ఒక దానిని స్త్రీనిగా చేసి ఆదాముకు సాటియైన సహాయముగా యిచ్చెను. ఈ ఆశ్చర్య సృష్టిని చూడగానే ఆదాము యొక్క మాటలలోని అందాన్ని గమనించు "నా యెముకలలో ఒక యెముక, నా మాంసములో మాంసము; ఇది నరునిలో నుండి తీయబడినది. గనుక నారి అనబడును" (ఆది.కా. 2:23).

తరువాత రెండు వచనాల్లోను యున్న మాటలు చదువరులకు ఆసక్తికరంగా యున్నాయి. ఒక పురుషుడు, ఒక స్త్రీ ఒండొరులను ప్రేమిస్తూ, అందమైన వనంలో కాలం గడపడం నేడు అనేకుల కలలను స్ఫురించుచున్న దృశ్యము!

చిన్న పిల్లలు తల్లిదండ్రులపై సంపూర్ణముగ ఆధారపడి యుండునట్లు ఆదాము,తన భార్య సమస్తానికి దేవునిపై ఆధారపడి యుండిరి. శోధింపబడి పాపము చేసిన తరువాత వారు దేవునికి అవిధేయు లయ్యారని వారు గుర్తెరిగిరి.

వారి శిక్ష, ఏదెను వనం నుండి తోలి వేయబడడం అంతా ఆదాము హవ్వలకు భయంకరముగా ఉండి యుండేది. దేవుడు వారికి చర్మపు చొక్కాయిలు చేయించినా, వారు తమంతటతామే బ్రతుక వలసి వచ్చింది. ఇట్టి సమయంలో ఆదాము తన భార్యకు హవ్వయని పేరు పెట్టాడు; ఏలయనగా ఆమె మానవాళికందరకూ తల్లి. వారెన్నడు ఎరుగని అనుభూతి, ఇద్దరు చిన్న బిడ్డలకు తల్లిదండ్రులై యుండుట గదా!

బైబిలులో చెప్పబడక పోయినా, దేవుడు వారితో సన్నిహిత సంబంధముకలిగే యున్నారు. కయీను తన తమ్ముడైన హేబెలును చంపినప్పుడే సంగతి మనకు తెలుస్తాది. వారిద్దరు దేవునికి బలులు అర్పించుచుండిరి. తన తమ్ముని గూర్చి దేవుడు కయీనును ప్రశ్నించగా అతడు ఆశ్చర్యపోలేదు. సరిగదా అతడు ఎదురు ప్రశ్నలడిగాడు. "నా దోష శిక్ష నేను భరింపలేనంత గొప్పది" యని ఆది.కా. 4:13లో అతడన్నాడు. దేవుని సంరక్షణ

లేకుండా బ్రతుకు భయకంపితమైనదనే తలంపులను అతడు వ్యక్తపర్చాడు. మానవుల యెడల దేవుడు తన కృపను క్షమాపణను వ్యక్తపర్చుచునే యున్నారు. ఆదాము హవ్వలు మొదటిగా ఆజ్ఞను అతిక్రమించక ముందే మానవుని విమోచన కొరకు ఒక పథకమును సిద్ధపరచి యుంచెను. పాప పరిహారార్థ బలిగా తన కుమారుని అర్పించుటకు నిశ్చయించెను. ఆదికాండము 5:3లో దేవుడు ఆదాము హవ్వలకు షేతు అను కుమారుని, తదుపరి కుమారులను కుమార్తెలను అనుగ్రహించి నట్లు చూడగలము. ఆ పిల్లలు "తన పోలికెగా తన స్వరూపమందున్నట్లు" అతడు కనుగొనెను.

మొదటి పురుషుడైన ఆదాము మట్టి నుండి చేయబడినవాడు. 930 ఏండ్లు బ్రతికెను. మృతిబొందెను.

1 కొరింథీ 15:22, 23 లో అపొ. పౌలు ఆదామును క్రీస్తుతో పోల్చుట మనం చూస్తాము. ఆదాముతో మరణం ఆరంభ మాయెను. క్రీస్తుతో జీవము కలిగెను. ఆదాము పాపము వలన మనందరం మరణిస్తాము. క్రీస్తు యొక్క సిలువ మరణము వలన ఆయన యందు విశ్వాస ముంచువారు నిత్యము బ్రతుకుదురు.

-ఫ్రాన్సెస్ పార్.

**Divine Consolation**

Nobody came,
Nobody called,
Nobody cared,
And I cried.
Now I have found Jesus
And He cares for me
And with His help
I'll make it.
Now I can help someone
Who needs a friend
For I have been there
And I know.
Thank You, God,
For caring for me.

**- Mamie McGovern Corley**


# దేవుని వాక్యము, రాజ్యము యొక్క విత్తనము

## (God's Word, the seed of the Kingdom)

*-Jerry L. Davidson*



అపొస్తలుల వలెను, మొదటి శతాబ్దపు క్రైస్తవులవలెను విశ్వాసము కలిగియుండుట అసాధ్యమా? ఆదిమ సంఘములో వలె విశ్వాసులందరు ఐక్యత కలిగి యుండగలరా? రెండు వేల సంవత్సరముల క్రితము క్రీస్తు స్థాపించిన ఒకే సంఘములో అందరు సభ్యులుగా యుండుట నేడు సాధ్యమా? శతాబ్దముల తరబడి తన సంఘమును సంరక్షించుటకు దేవుడు ఏమైనా ముందు జాగ్రత్తలు గైకొనెనా? అయితే ఎట్లు? అమిత జ్ఞానియైన దేవుడు సృష్టిలో జీవముగల ప్రతీది తనకుతానే అభివృద్ధి జెందునట్లు విత్తన సూత్రమును నెలకొల్పెను. "దేవుడు గడ్డిని విత్తనము లిచ్చు చెట్లను భూమిమీద తమతమ జాతి ప్రకారము తమలో విత్తనములుగల ఫలమిచ్చు ఫలవృక్షములు భూమి మొలిపించునుగాకని పలుకగా ఆ ప్రకారము మాయెను" (ఆదికా 1:11). జీవముగల ప్రతిప్రాణి దాని బీజముపై ఆధారపడి యున్నది. విత్తనము విత్తబడినప్పుడు దాని జాతి ప్రకారము



నూతన జీవము ఉత్పత్తియగును.

ఈ విత్తన సూత్రము ఆత్మీయ విషయాల్లో కూడ వర్తించును. దేవుని వాక్యము జనింపజేసే విత్తనమని చెప్పబడినది. "ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్యవాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను" (యాకోబు 1:18). ఆత్మీయ జనన విధానములో దేవుని వాక్యము ఆత్యవసరము.

"మీరు క్షయ బీజము నుండి కాక శాశ్వతమగు జీవముగల అక్షయ బీజమునుండి పుట్టింప బడినవారు గనుక నిష్కటమైన సహోదర ప్రేమ కలుగునట్లు మీరు సత్యమునకు విధేయులవుటచేత మీ మనస్సులను పవిత్ర పరచుకొనిన వారై యుండి యొకనినొకడు హృదయ పూర్వకముగా ప్రేమించుడి" (1 పేతురు 1:22-23). దేవుని వాక్యమను విత్తనము ద్వారా మనము జనింపజేయబడిన వారమని ఇక్కడ మనకు తెలియజేయ బడుచున్నది.

విత్తువాని ఉపమానమును వివరించుచు యేసు, "విత్తనము దేవుని వాక్యమని" చెప్పెను (లూకా 8:11). గనుక దేవుని రాజ్యము లేక సంఘము యొక్క విస్తరణ వాక్యము ద్వారా సంభవించునని విశద మగుచున్నది (మత్త 16:18-19).

క్రీస్తు సంఘ చరిత్రను ఎక్కడ విడువ కుండా మొదటి శతాబ్దము వరకు

వెదుకగలమా? యని కొందరడుగు తున్నారు. ఎక్కడ విడువబడని రికార్డు అంటూ యేమీలేదు. గాని బైబిలును విశ్వసించి, బైబిలు ప్రకారము ఈ లోకములో జీవించు వారినిబట్టి అవును, క్రీస్తు సంఘము శతాబ్దముల తరబడి నిలిచే యున్నది.

ఇది మనకెట్లు తెలియును? ఏలయనగా తన రాజ్యమైన సంఘము యెదుట పాతాళ లోక ద్వారములు నిలువ నేరవని క్రీస్తే చెప్పెను (మత్త 16:18). పాత నిబంధనలోని ప్రవచనాత్మక లేఖములలో ఆయన రాజ్యము ఎన్నడు నాశనము కాదని పదేపదే వాగ్దానము చేయబడియున్నది (దానియే 2:44; యోవేలు 2:28; యెషయా 2:2–3).

ఇంకా యేమంటే, దేవుడు తన వాక్యమైన విత్తనమును భద్రపరిచారు. గనుక, ఆ విత్తనము ఏ కాలమందైనను, ఏదేశ మందైనను మానవ హృదయములో విత్తబడినప్పుడు అది మొదటి శతాబ్దములో కలుగజేసిన ఫలితములనే ఎప్పుడైనా ఎక్కడైనా కలుగ జేయును. దేవుని వాక్యము, యోగ్యమైన మంచి మనస్సుగల మానవులున్నంత వరకు సంఘము నిలిచియే యుండును.

అపొస్తలులు, ఆదిమ క్రైస్తవులు కలిగియుండిన విశ్వాసమునే నేడు మనము కూడ కలిగి యుండగలమా? క్రీస్తు 2000 సంవత్సరముల క్రితము స్థాపించిన సంఘములో యుండి క్రైస్తవులుగా మాత్రమే యుండుటకు వీలుపడునా? తప్పకుండా వీలు పడును! నిజమైన విత్తనముగా దేవుని వాక్యమున్నది గనుక మనము అదే సంఘమును, అదే రక్షణ సంకల్పమును, అదే ఆరాధనను, నిరీక్షణను కలిగియుండ గలము. దేవుని వాక్యమనే విత్తనముతో ఆదిమ క్రైస్తవ్యమును పునరుద్ధరించగలము!

–జెర్రీ దేవిడ్సన్

# వ్యత్యాసమును వివేచించుట
## (Discerning the Difference)

*-Frank Chesser*



సంఘస్థాపన దైవికం, దానితత్వం ఆత్మీయం, దాని మనుగడ నిత్యం. దేవుని జ్ఞానానికదొక చిహ్నం. అది అత్యంత మనోహరమైనది. వర్ణింపనలవిగాని సౌందర్యవంతమైనది.

దేవునికి మానవునికి మధ్య పాపము ఎడబాటు కల్పించినది. వారిద్దరిని సమాధానపరచు స్థావరము సంఘము. సిలువ ద్వారా వారిద్దరిని ఒక్క శరీరముగా ఏకము చేయాలనేది దేవుని చిత్తము (ఎఫెసీ 2:16). ఆ ఒక్క శరీరమే సంఘము (ఎఫెసీ 1:22-23). యేసు తన సంఘమును మాత్రమే రక్షించును (ఎఫెసీ 5:23), ఏలయనగా దానిలో రక్షింపబడినవారు మాత్రమే యుందురు. రక్షించుటకు దేవుని శక్తియైన సువార్తకు వారు లోబడినవారు (రోమా 1:16). నోవహు ఓడకు వెలుపలనున్న వారందరు ఎట్లు నశించిరో, సంఘమునకు వెలుపల యున్నవారు కూడ అట్లే నశింతురు.

పురాతన ఇశ్రాయేలీయులు దేవుని కనుపాపవంటి (ద్వితీ 32:10) వారయితే, సంఘము ఆయన హృదయానికి ఇంకెంత ప్రియమైనది! తన కుమారుని వధువైన సంఘము పరిశుద్ధతను ధరించుకొని నిత్యము తనతో యుండుటకు పరలోకములో ప్రవేశించు దినము కొరకు దేవుడు కనిపెట్టుకొని యున్నారు.

మత శాఖలు మానవ స్థాపితం, తత్వంలో శారీరకం, మరియు మనుగడలో తాత్కాలికం. మానవుని స్వార్థానికవి చిహ్నం. దేవుని మాటల చొప్పున గాక తమ స్వేచ్ఛానుసారముగానే చలింపనేర్చుకొనిన మానవుని స్వార్థానికవి ప్రతీకలు. అవి గజిబిజికి గందరగోళానికి చిత్రాలు. సాతాను చేతిలో అవి పనిముట్టులు. దేవుని స్వరూపమైన క్రీస్తు మహిమను కనుపరచు సువార్త ప్రకాశము ప్రజలకు కనబడకుండునట్లు వారి మనోనేత్రములకు గ్రుడ్డితనము కలుగజేయు నట్లు మతశాఖలు అపవాది చేతిలోయున్న పనిముట్లు (2 కొరింథీ 4:4).

మతశాఖలను యేసు స్థాపించలేదు. అవి పెల్లగింపబడును (మత్తయి 15:13). మతశాఖల ఆరాధన అంతా యాంత్రికం, మానవ కల్పితం. వాటి నిరీక్షణ రాజ్యం భౌతికం, వాటి చట్టములు సాంప్రదాయ బద్ధమైన ఆచారకర్మలు. "అబద్ధ మార్గములన్నియు నాకసహ్యములు" అని దావీదు పలికాడు (కీర్తన॥ 9:128). గనుక ప్రజలను ప్రేమింతము, వారి పద్ధతులను ద్వేషింతము. ప్రతిష్టితములైన వాటికిని, సాధారణములైనవాటికిని వ్యత్యాసమును ఇశ్రాయేలీయులు తెలిసికొనవలసి యుండెను. (యెహెజ్కేలు 22:26). క్రైస్తవులు క్రొత్తనిబంధన సంఘమునకును మతశాఖలకును వున్న గొప్ప వ్యత్యాసమును తెలిసికొని యుండాలి. ఈ రెంటికీ గొప్పతేడా యున్నది!

-ఫ్రేంక్ చెస్సర్



# సంఘాభివృద్ధి
## (Church growth)

*- Lewis Hale*



సంఘనాయకులందరు సంఘాభివృద్ధిని గూర్చి ఆసక్తి కలిగి యున్నారు. సంఘము అభివృద్ధి జెందకపోతే అనేక సందర్భాలలో స్థానిక బోధకుడినే బాధ్యునిగా ఎంచుదురు. సంఘము యొక్క ఆత్మీయ స్థితికి అతడొక కారణమై యుంటాడు.

ప్రకటన గ్రంథము 2, 3 ఆధ్యాయాల్లో ఆసియాలో యున్న ఏడు సంఘాలలో సంఘాభివృద్ధిని గూర్చి యేమీ చెప్పబడలేదు. అవి అనేక సంగతులను గూర్చి అభినందించబడ్డాయి. మరికొన్నిటిని గూర్చి ఖండించ బడ్డాయి గాని వాటిలో ఏ ఒక్కటి అభివృద్ధిని గూర్చిగాని లేక అభివృద్ధి లేకపోవుటను గూర్చిగాని కాదు.

సంఘము అభివృద్ధి జెందాలని నేను కోరుకొను చున్నాను! తప్పకుండా. ఆత్మలు రక్షింపబడుచున్నప్పుడు, సంఘము సంఖ్యలో తప్పక పెరుగును. అయితే సంఘ నాయకులు కాని కారణముల కొరకు సైజులో పెరగాలని చాలచోట్ల కాంక్షిస్తారు. అది గర్వము కావచ్చును. ఇతరులకంటె మనం తక్కువగా కనబడకూడదను

కొంటాము. మనము విఫలుల మయ్యామనుకోడానికి ఇష్టపడము. విజయాన్నేమనం కోరుకొందుము, కాంక్షిస్తాము.

పైకి లేచి పడిపోయేవి సంఘాలు మాత్రమే కాదు. స్కూళ్లు, పట్టణాలు కూడ పైకి లేస్తాయి పడిపోతాయి. ఆయా పట్టణాల్లో కొన్ని ప్రాంతాలు కూడ ఇంతే. కొన్ని వ్యాపార కూడళ్ళు, మరికొన్ని విలాసవంత ప్రదేశాలు. అయితే కొంత కాలానికి అవన్నీ తారుమారైపోతాయి. యేమి జరిగింది? ఒకప్పుడు వ్యాపారం జోరుగా సాగే ప్రాంతములో పోటీదారులు ఎక్కువగుదురు. మరికొన్ని షాపులు అనుకూలమైన స్థలానికి మారిపోయి యుందురు. సొమ్ముచేసుకోడానికి వస్తువులు ఖరీదును తగ్గిస్తారు. తద్వారా ఎక్కువ అమ్మకాలను కొన సాగిస్తారు.

కొన్ని పట్టణాలు యేమీ లేనిచోట వ్యాపార షాపులు నిర్మిస్తారు. అదికొంత మట్టుకు ప్రయోజనకరమే. కొన్ని రకాల వ్యాపారులు సన్నగిలి మూత బడిపోతాయి. అలాగ నశించి పోయేవి మూతబడిపోతేనే మంచిది అదే రీతిగా కొన్ని సంఘాలు క్షీణించి మూతబడిపోతాయి. అది మంచిదే.


బైబిలు ప్రకారము మన సమస్యలను పరిష్కరించు కొనకపోతే, ఆ సమస్యలతో మనం మునిగిపోవడం తథ్యం. దేవుని వాక్యాన్ని మనంసరిగ అందియ్యకపోతే మనం మృతమగుట న్యాయమే. మనకు ప్రేమ దయ, కరుణ లేకపోతే మృతమగుట న్యాయమే. మనం చురుకుగా పనియేయకపోతే, ప్రయోజనకారులుగా లేకపోతే మనం మృతులమగుట తగినదే, అట్టి సంఘమును పునరుద్ధరించుటకు చేయు కల్పనాక్రియలు వ్యర్థము. మనం జీవించి పెరుగుటకు ఒక మంచి కారణం వెదుకుదము.

–లూయిస్ హేల్



# క్రీస్తు ఎన్ని సంఘములు నిర్మించారు?
## (How many churches did Jesus build?)

*-Tom Moore*




ప్రపంచములో నేడు అనేక సంఘములు ఎందుకు ఉన్నాయో ఎన్నడైనా ఆలోచించావా? అవన్నీ ఎక్కడ నుండి వచ్చాయి? వాటి బోధలు అంత భిన్నముగా ఎందుకు వున్నాయి? అవి ఎందుకు వివిధ నామములు ధరిస్తాయి? అవన్నీ కరక్టేనా? భిన్న సూత్రములను బోధించు రెండు సంఘాలుంటే అవి రైటేనా? ఏదైనా రెండు సంగతులు పరస్పర విరుద్ధమైనవయితే అవి రెండూ రైటు కాదని లోకజ్ఞానం మనకు తెలియజేస్తాది. గనుక నేడున్న విభిన్న మతశాఖల సంఘాలసంగతి యేమిటి? అవన్నీ రైటేనా? లేక అవన్నీ తప్పా?

మొదట మనం ఈ అంశమును గూర్చి యున్న అధికారమును గమనించాలి. ఈ విషయములో నీవు, నేను తలంచేదిగాక బైబిలు చెప్పు దానిని మనం పరిగణించాలి. "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించునట్లు బోధింపవలెనని" అపొ. పేతురు చెప్పుచున్నాడు (1పేతురు 4:11). ప్రతి మనుష్యుడును అబద్ధికుడగును గాని

దేవుడు సత్యవంతుడు కాకతీరదు అని పౌలు చెప్పుచున్నాడు (రోమా 3:4).

ఇహపరములు యందు సర్వాధికారము కలిగియున్న క్రీస్తు పేతురుతో, "మరియు నీవు పేతురువు. ఈ బండ మీదనా సంఘమును కట్టుదును; పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవు" అని చెప్పెను (మత్తయి 16:18).


ప్రభువు ఏదో ఒక సంఘమును లేక అనేక సంఘములను కట్టుదునని చెప్పలేదు, గాని "నా సంఘమును కట్టుదునని" చెప్పారు. అది ఏకవచనమును, ఒకేఒక్క సంఘమును సూచించుచున్నది.

అబద్ధ సంఘములను గూర్చి చెబుతు యేసు "పరలోకమందున్న నాతండ్రి నాటని ప్రతిమొక్కయు పెల్లగింపబడునని" చెప్పారు (మత్తయి 15:13). తదుపరి ఒకే ఒక్క శరీరమున్నదని, అనేక అవయవము లున్నను ఒకేఒక్క శరీరమున్నదని పౌలు చెప్పాడు (1 కొరింథీ 12:20).

ఆ శరీరమే సంఘము. పరిశుద్ధాత్మా వేశము వలన అపొస్తలుడిట్లు వ్రాసాడు: "మరియు సమస్తమును ఆయన పాదముల క్రింద ఉంచి సమస్తముపైని ఆయనను సంఘమునకు శిరస్సుగా నియమించెను. ఈ సంఘము ఆయన శరీరము; సమస్త మును పూర్తిగా నింపుచున్నవాని సంపూర్ణతయై యున్నది" (ఎఫెసీ 1:22-23). ఈ న్యాయబద్ధమైన లేఖనముతో విభేదించు ఏవ్యక్తి యైనా సరే నాతోకాదు గాని దేవునితోనే విభేదించును. బైబిలు చెప్పుచున్నది గనుక దానినినేను నమ్ము చున్నాను. నీవు నమ్ముచున్నావా?

సంఘము ఒక కుటుంబ ముగా పోల్చబడుట ద్వారా క్రీస్తు సంఘము యొక్క ఏకత్వమును గమనించగలము. దేవుడు మన తండ్రిగాను, క్రీస్తు మన పెద్ద అన్నగాను, మనందరం సహోదరులము గాను బైబిలు బోధించుచున్నది. "మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు. మనము పిల్లలమైతే వారసులము, అనగా దేవుని వారసులము. క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల క్రీస్తుతోడి వారసులము" (రోమా 8:16-17). దేవునికి అనేక వందల కుటుంబా లున్నట్టు బైబిలు చిత్రీకరించుట లేదు. అవన్నీ వేర్వేరు నామములు కలిగి, ఒక దానితో నొకటి పోరాడుచు, వివిధ రీతుల నాచరించే వాటిగ బైబిలు అసలే చిత్రీక రించుటలేదు. ఒకటి కంటే ఎక్కువ సంఘములున్నట్టు చెబితే, దేవునికి ఒకటి కంటే ఎక్కువ కుటుంబములున్నాయనుటే యగును. యిది బహు భార్యతత్వమగును. సర్వశక్తుడైన దేవుని మానవులు అట్లు చిత్రీకరించ కూడదు.

క్రీస్తు ఒకే ఒక్క సంఘమును నిర్మించితే, ఈ మతశాఖలన్నీ ఎక్కడ నుండి పుట్టు కొచ్చాయి? అవన్నియు మానవుల నుండే ఉద్భవించాయి. మానవులచే నిర్మించ బడ్డాయి. క్రీస్తు ఒకే ఒక్క సంఘమును



నిర్మించి నందున నేనాయన సంఘములో యుండ గోరుదును. నీ సంగతియేమిటి? నీవు మానవ నిర్మిత సంఘములో యుండ గోరుదువా? లేక క్రీస్తుచే క్రీసు రక్తముతో కడుగ బడి, ఆయనకే చెందిన సంఘములో యుండ గోరుదువా? (అపో.కా. 20:28). సమస్తాత్మీయాశీర్వాదములు క్రీస్తు నిర్మించిన సంఘములోనే యున్నట్లు జ్ఞాపకముంచుకొనుము (ఎఫెసీ 1:3). యిది సింపుల్, అర్థం చేసికొనడం సుళువే, ఆ ఒకే ఒక్క సంఘాన్ని నీవు అన్వేషించుచున్నావా?

–టామ్ మూర్

# ఒక్క మాటలో యున్న శక్తి
## (The Power of One Word)

*-Owen Cosgrove*

1517లో మార్టిన్ లూథర్ కేథలిక్కు సంఘమునుండి విడిపోయి నప్పుడు వేరొక సంఘాన్ని స్థాపించాలని అతడెన్నడు కోరుకోలేదు. విశ్వాస భ్రష్టత్వములో పడిపోయిన కేథలిక్కు సంఘాన్ని సవరించి, లేఖనములలో ప్రకాశించుచున్న సంఘముగా దాన్ని తీర్చిదిద్దాలని అతడు ప్రగాఢంగా కాంక్షించాడు.

పోపుయొక్క ఆధిపత్యాన్ని, సంఘ కౌన్సిళ్లను అతడు నిరాకరించాడు. అవి ఒకదాని కొకటి పొసగనివియని అతడు చెప్పినప్పుడు పోపులియో .X అతనిని బహిష్కరించెను. జర్మనీలో వోరమ్స్ అను ఊరిలో అతడు విచారించబడినపుడు తాను చెప్పినదేమైనా లేఖన విరుద్ధము కానిదైతే దానిని ఉపసంహరించు కొనడానికి నిరాకరాంచాడు. జర్మనీ చక్రవర్తియగు చార్ల్స్ Vఅనునతడు లూథరును నిషేధించినప్పుడు అతని మిత్రుడగు ఫ్రెడరిక్ ఎలెక్టర్ అతనిని పదిమాసములు దాచి యుంచాడు. ఆకాలములో లూథరు క్రొత్త నిబంధనను జర్మన్ భాషలోనికి తర్జుమా చేసాడు. అది చాల గంభీరమైన పని. దానివలన జర్మన్‌భాష ప్రసిద్ధి కెక్కుటయే గాక ఆ దేశమునకు మత స్వాతంత్ర్యము లభ్యమయ్యింది.

క్రియల మూలముననే రక్షణ యనే సిద్ధాంతము అతనికి ఎంత హేయమైనదంటే అతడు దానికి భిన్నముగాయున్న విశ్వాసము వలన మాత్రమే రక్షణయని ప్రకటించాడు. ఒకడు క్రియలేమి చేయనక్కర్లేదు గాని విశ్వాసము వలన మాత్రమే రక్షింపబడునని అతడు ప్రకటించాడు, థియోలజీలో డాక్టరేట్ చదివిన లూథరు చాల ప్రజ్ఞగల విద్వాంసుడు. గాని విశ్వాసము వలన మాత్రమే రక్షణయను సిద్ధాంతము అతని ఆలోచనలనంతటిని ఆవరించుకొని యుండెను.

రోమా 3:28 వచ్చుసరికి అది "కాగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండ విశ్వాసము వలన మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము" అని చెప్పుచుండగా లూథరు "విశ్వాసము వలన మాత్రమే" యను మాటలను అందు చేర్చాడు. అయితే అతని సిద్ధాంతము యాకోబు 2:24ను నేరుగా వ్యతిరేకించుచున్నదని ఒకరు గమనించారు. "మనుష్యుడు విశ్వాస మూలమున మాత్రమే గాక క్రియల మూలముననను నీతిమంతుడని యెంచ

బడునని మీరు దీని వలన గ్రహించితిరి" యని అది చెప్పుచున్నది. దీనివలన ఇబ్బందిలో పడిన లూథరు యాకోబు పత్రిక అంతయు 'గడ్డిపరక పత్రిక' (epistle of straw) యని దానిని నిరాకరించాడు.

దేవుని వాక్యముకు కలిపిన ఒక్కమాటతో ఎంత తేడా వచ్చేసిందో! సదుద్దేశ్యంతోనే కలిపినా ఆ ఒక్క మాటలో ఎంత గందరగోళం వచ్చేసిందో! దేవుని వాక్యానికి మనం కలుపనూకూడదు, చేర్చనుకూడదు. ఒక్క మాటకూడ కలుప కూడదు. దానిని దేవుడు నిషేదించారు.

లూథరు చేసిన తర్జుమాను మనం అనుసరించిన యెడల అది మారు మనస్సును, ఒప్పుకోలును, బాప్తిస్మమును, కానుకలను, ప్రార్ధనను, పఠనమును, హాజర గుటను, ప్రభురాత్రి భోజనమును బయటకు నెట్టేయవచ్చును. మరియు క్రొత్త నిబంధన యిచ్చు ఆజ్ఞలు యేమీ నెరవేర్చ కుండగానే రక్షింపబడవచ్చును. ఒక్క మాటను చేర్చుటవలన కలిగిన విపత్తుయిది.

విశ్వాసము ద్వారా రక్షణ కలుగునని అనేక వచనములు చెప్పుచున్నవి. విశ్వాసము వలన మాత్రమే రక్షణ కలుగునని చెప్పే లేఖనము యేదీలేదు. ఒక్క మాటలో ఎంత తేడా యున్నదో! పది ఆజ్ఞలకు ఏదో ఒక్క మాట కలిపితే యేమగునో ఆలోచించుము! హవ్వతో సాతానుడు చెప్పిన ఒక్కమాట వలన ఎంత తేడా వచ్చినదో! అందువలననే దేవుని వాక్యాన్ని మనం అటుఇటు మార్చకూడదు. బైబిలు చెప్పుదానిని మనం అనుసరిద్దాం.

–అవెన్ కాస్‌గ్రోవ్

# నేను వారి మధ్య నుందును
## (There Am I in their midst)

*-J.A. Thornton*

"ఎక్కడ ఇద్దరు ముగ్గురు నానామమున కూడి యుందురో అక్కడ నేను వారి మధ్యన ఉందునని" యేసు చెప్పెను (మత్తయి 18:20). యిది గొప్ప ఆదరణకరమైన హెచ్చరిక. గొప్ప తలంపు. యేసు అందరి మధ్య వుండరు. "క్రీస్తు బోధయందు నిలిచి యుండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధ యందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించు వాడు" (2 యోహాను:9).

క్రీస్తునందున్న వారికి సమస్తాశీర్వాదములు వున్నాయి (ఎఫెసీ 1:3). ఆయాశీర్వాద ములలో రక్షణ ఒకటియై యున్నది. మరియు ఆ రక్షణ క్రీస్తునందున్నది (2 తిమో 2:10). నమ్మి బాప్తిస్మము పొందినవాడు క్రీస్తులో ప్రవేశించును (గలతీ 3:26, 27), తదుపరి మనం ఆయనలో నడువాలి (కొలస్స 2:6). మరియు ఆయన వెలుగులో యున్న ప్రకారము మనమును వెలుగులో నడిచిన యెడల యేసు రక్తము మనలను పవిత్రులనుగా చేయును (1 యోహాను 1:7). యేసు మనతో యుండాలంటే ఇవన్నీ అవుసరము.

**కూడు కొనాలి**

"ఎక్కడ ఇద్దరు ముగ్గురు నానామమును కూడియుందురో" అనే మాటలలో కూడుకొనుట యొక్క ప్రాముఖ్యతను గూర్చి చెప్పబడినది. ఒకడు ఏకాంతముగా ఆరాధించ వచ్చును గాని అతడు సంఘములో కూడుకొనకుండా ఆరాధించ లేడు, మరియు సంఘూరాధనలు వ్యక్తిగత ఆరాధనను బహిష్కరించవు.

ఇక్కడ మనం గమనించ వలసిన సంగతి ఏమంటే సంఘముతో కలసి ఆరాధించినా ప్రతివాడు వ్యక్తిగతముగానే ఆరాధించును. సంఘముతో కలిసి చేయు వ్యక్తిగత ఆరాధన దేవునికి అంగీకారమగును. ఉదాహరణకు ఆరాధనలో అందరు కలిసిపాటలు పాడినా, ప్రతివాడు వ్యక్తి గతముగానే పాడును.

హెబ్రీ పత్రిక లేఖకుడు ఇట్లు చెప్పుచున్నాడు: "కొందరు మానుకొను చున్నట్టుగా సమాజముగా కూడుట మానక ఒకని నొకడు హెచ్చరించుచు ఆదినము సమీపించుట మీరు చూచినకొలది మరియెక్కువగా ఆలాగున చేయుచు ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును ఒకనినొకడు పురికొల్పవలెనని ఆలోచింతము" (హెబ్రీ 10:24-25).

గొప్ప హింస, బానిసత్వము, బాధలు ప్రబలియున్న ఆరోజులలో కూడ సమాజముగా కూడుకొనుట మానకూడదని క్రైస్తవులు హెచ్చరింపబడిరి. అట్లయినప్పుడు అన్నీ సుఖముగా మనకు జరుగుచున్న ఈ రోజులలో మనం సమాజముగా కూడు కొనుటకు మరింత ఎక్కువ శ్రద్ధ వహించాలి గదా!

### యేసు నామమున


"ఇద్దరు ముగ్గురు ఎక్కడ నానామమును కూడయుందురో" యని యేసు చెప్పారు. ఆయన నామమున మనం చేయవలసిన అనేక సంగతులు మనకు చెప్ప బడ్డాయి. ఆయన నామమున బాప్తిస్మము పొందాలి, ప్రార్థించాలి, పాటలు పాడాలి, కృతజ్ఞత చెల్లించాలి మొదలగునవి. "మరియు మాటచేత గాని క్రియ చేతగాని మీరేమి చేసినను ప్రభువైన యేసుద్వారా తండ్రియైన దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లించుచు సమస్తమును ఆయన పేరట చేయుడి" (కొలస్స 3:17).

యేసు నామమున చేయడం అంటే అర్థం యేమిటి? అంటే యేసు యొక్క అధికారము చొప్పున అని అర్థం. గనుక ఇద్దరు ముగ్గురు ఎక్కడ నానామమున కూడి యుందురోయని యేసు చెప్పినప్పుడు, నా అధికారము చొప్పున ఇద్దరు ముగ్గురు ఎక్కడ కూడియున్నను అని ఆయన యొక్క అభిప్రాయము. 'యేసునామమున' అనే పదములకు మనం అర్థం గ్రహించి నట్లయితే మిగతా లేఖన భాగములు మనకు తేలికగా అర్థమగును. మార్కు 9:38లో "యోహాను–బోధకుడా, ఒకడు నీపేరట దయ్యములు వెళ్ళగొట్టుట చూచితిమి; వాడు మనలను వెంబడించువాడుకాడు గనుక వానిని ఆటంకపరిచితిమని చెప్పెను". అందుకు యేసు వానిని ఆటంకపరచకుడి, మనకు విరోధి కానివాడు మన పక్షమున నున్నవాడే యని చెప్పెను. యేసు యొక్క అధికారము చొప్పున చేయువారి విషయములో మాత్రమే ఈ సూత్రము వర్తించును.

### నేను వారి మధ్యనుందును

యిదొక గొప్ప వాగ్దానము. మనం ఆరాధనకు కూడుకొను నప్పుడు యేసు అక్కడ యున్నారంటే మనకు గొప్ప ఆనందము కాదా? ఆయన భౌతికముగా కాదుగాని ఆత్మీయముగా యుంటారు. ప్రతి బహిరంగ సభలోనుగాక, ఆయన నామము చొప్పున జరిగే ప్రతి సభలోను కూటములోను యుంటారు.

ఆయన ఉనికిని గూర్చి మనం ఎరిగియుండుట లేదని నా యభిప్రాయము. నీవు ఆలయ ములో ప్రవేశించునపుడెల్లా యేసు నీతో కూడ వచ్చి నీ ప్రక్కన కనబడేలాగున కూర్చున్నారనుకో, నీకెట్లుంటాది? పాటలు పాడుచు న్నప్పుడు ఆయన నీ ప్రక్కనే యుంటే పాడుదువా? ప్రార్థన సమయంలో ఆయన నీ దగ్గర యుంటే ఏవేవో కలలు కందువా? బోధించే



టప్పుడు? నీవు నిద్రలోకి జారిపోతావా? ప్రభురాత్రి భోజన సమయంలో మధ్యాహ్న భోజనం గూర్చి ఆలోచిస్తావా? యేసునీ ప్రక్కనే కూర్చుంటే ఎక్కువ కానుక యిస్తావా? ఆరాధన అనంతరం యేసు నీతో కూడ బయటికి నడిచి వస్తే మిగతావారిని పలకరించ కుండా త్వరగా వెళ్లిపోతావా?


నిజానికి నీవేమి చేస్తావు? నీవాయనను చూడలేవు, గాని ఆయన నిన్ను చూచుచున్నారు. ఆయన అక్కడే, నీ ప్రక్కనే యున్నారు, ఏలయనగా "ఇద్దరు ముగ్గురు ఎక్కడ నానామమున కూడి యుందురో అక్కడ నేను వారిమధ్య నుందునని" ఆయనే చెప్పారుగదా! (మత్తయి 18:20).

–జె.ఎ. తోరన్టన్

# ప్రభువు దినాన్ని నీవు ఎట్లు పరిగణించు చున్నావు?


## (Treatment of the Lord's Day)

*-Raymond Kelcy*



ఇదొక చిన్నకథ: బాలుడొకడు మంచిరైతు యొక్క మామిడి తోటకు వెళ్ళి ఆతోటలోని పండ్లనుగూర్చి ఆశపడుచు దానిఖిని చూస్తు యున్నాడు. ఆతోటలో బాగుగా పండిన మధురమైన పండ్లను అతడు చూనస్తూయుండగా ఆతోట యజమాని బాలుని కండ్లలో ఆశనుచూచి, వానిని ప్రేమించి ఆ చెట్టుకున్న ఆరు పండ్లను కోసి వానికిచ్చాడు. ఆబాలుడు వాటిని తీసికొని వెంటనే వెళ్లిపోయాడుగాని యజమానికి కృతజ్ఞత చెప్పలేదు, గాని అతడు మరలా వచ్చి ఆ చెట్టుకున్న ఏడవ పండును కూడ కోసికొని, దొంగిలించి వెళ్లి పోయాడు.

ఈ బాలుడస్సలు మంచివాడు కాదు, మంచివని చేయలేదని మనం అనుకొంటాము. అతడా యజమానికి కనీసము కృతజ్ఞత చెప్పలేదు, సరిగదా ఏడవపండును కూడ దొంగిలించాడు. అయితే వేలకొలది, లక్షలకొలదీ స్త్రీ పురుషులు నేడు చేయుచున్న పనియిదే! వారు దేవుడిచ్చిన ఆరు దినములను తమ స్వార్థ ప్రయోజనాల కొరకు వాడుకొంటారు. ప్రభువుకు కనీసం కృతజ్ఞత కూడ చెల్లించరు. సరిగదా ప్రభువుదినము వచ్చేసరికి దేవుని నారాధించుటమాని, దానిని కూడ తమకొరకే వాడుకొంటారు.




"ఆ రోజు ఒక్కటే మాకు సెలవు". "నేను చాల అలసి పోయాను, ఆ రోజుననే నేను కొంత విశ్రాంతి తీసికొంటాను" అని వారు నానావిధసాకులు చెబుతారు.

అయితే ప్రభువు దినము ప్రభువుది, మనదికాదు. మనకున్న రోజు అదొక్కటే కాదు. ఆలోచనాపరులైన ప్రజలు ఎందుకు అంత స్వార్ధపరులవుతారు? ప్రజలు ఆ రోజంతా నిద్రపోతారు, టి.వి. చూస్తూ యుంటారు ఆటలాడతారు, గాని దేవుని ప్రజలతో కూడి ఆరాధన చేయుటకు రారు ఎందువలన? వారు ప్రభవు దినమును దొంగిలించుట లేదా? "కొందరు మానుకొనుచున్నట్టుగా మీరు సమాజముగా కూడుట మానవద్దు" (హెబ్రీ 10:25).

-రేమండ్ కెల్సీ

యెహోవా మందిరమునకు వెళ్లుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని.

యెరూషలేమా, బాగుగా కట్టబడిన పట్టణమువలె నీవు కట్టబడియున్నావు

ఇశ్రాయేలీయులకు నియమింపబడిన శాసనము బట్టి యెహోవా నామమునకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుటకై వారి గోత్రములు యెహోవా గోత్రములు అక్కడికి ఎక్కి వెళ్లును. (కీర్తన 122:1-4)

# పెంతుకొస్తు దినము
## (The Day of Pentecost)

*-Charles Hodge*



"కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి ఆదినమందు ఇంచు మించు మూడు వేలమంది చేర్చబడిరి" (అపొ.కా. 2:41). అపొస్తలుల కార్యములు రెండవ అధ్యాయములో పెంతుకొస్తు దినమున క్రీస్తులోనికి మూడువేల మంది బాప్తిస్మము పొందిరి. వారు నాడున్న లోకమంతటి నుండి వచ్చిన వారు. ఎంత ఆశ్చర్యము! నాటి ప్రసంగీకుడైన పేతురు ప్రఖ్యాతిగాంచిన వాడు కాదు. యూదుల రబ్బీ కూడ కాదు! ఆ జన సమూహమునకతడు ఏమి చెప్పబోవుచుండెనో ముందుగా ఎరిగిన వాడు కాదు. పరిశుద్ధాత్ముడతని నోట తన

వాక్యముంచెను. యేసు ఎవరో, ఆయన యేమి చేసెనో వారికతడు వివరించాడు. చరిత్రయంతటి లోను గొప్ప స్పందనను కలిగించిన గొప్ప ప్రసంగమది, అన్నిటికంటే ఆశ్చర్యమైన సంగతి, సంఘము ఆశ్చర్యరీతిగా స్థాపించబడెను! అది సిలువను గూర్చిన వార్త ప్రకటించుట ద్వారా సంభవించెను.

అసంఘటితముగా జరుగు నట్లు దేవుడు దేనినీ విడిచి పెట్టలేదు. సమస్తము సమకూడి జరుగునట్లు ఆయన సంకల్పించారు. యూదులకు యెరూషలేము యాత్ర తమ మత సంబంమైన గొప్ప యాత్ర. జీవితంలో ఒకానొకసారి సంభవించే అనుభూతి అది. వారిలో కొంతమంది పస్కాపండుగ అయిపోయిన తరువాత యాభైదినముల మట్టుకు యెరూషలేములో నిలిచియుండిరి. వారంతా గుంపుగా గుమిగూడి యుండిరి. వారు పస్కా పండుగను గూర్చి, క్రీస్తు సిలువను గూర్చి, ఖాళీ సమాధిని గూర్చి సంభాషించు కోకుండా యుండలేక పోయారు.

ఇటువంటి పస్కాపండుగ మున్నెన్నడు జరుగలేదు! సంభవించిన దానిని గూర్చి ఇశ్రాయేలీయులు ఆలోచించు కొనుటకు దేవుడు యాభైదినముల గడువు నిచ్చారు. భూకంపము వలన వారి హృదయములు కంపించాయి (మత్త 27:45; మార్కు 15:33; లూకా 23:44). మధ్యాహ్నము మొదలుకొని రమారమి మూడు గంటలు ఆదేశమంతా చీకటికమ్మెను; ప్రజలు యేసును సిలువ వేయునట్లు దేవుడు సంకల్పించెను గాని ఆయన మరణమును గూర్చివారు సంతోషించుటకాయన నిరాకరించెను. గనుక ఆరోజు మధ్యాహ్నం నుండి మూడు గంటలవరకు వాతావరణం అంతా భయం, భయం! అంధకారం; అయో మయం; ప్రజలందరిలో ఆందోళన ఆవేదన, ఎటూ కదలలేని పరిస్థితి!

"మనమేమిచేసాము?" అనేది ప్రతి వాని మనసులోయున్న ప్రశ్న! కొండలు బ్రద్ధలయ్యాయి, సమాధులు తెరువబడ్డాయి, సమాధులలోనున్న వారు బయటికి వచ్చి అనేకులకు అగపడ్డారు (మత్త 27:51). మూడు గంటలవేళ దేవాలయములో యాజకులు పరిచర్యచేయుచుండగా దేవాలయపు తెర పైనుండి క్రింది వరకు రెండుగా చినిగిపోయింది (మత్త 27:51; మార్కు 15:58; లూకా 23:45). "సిలువ వేయుము, సిలువవేయుము" అని బిగ్గరగా అరచిన అరుపులు ఇప్పుడు ఆవేదన మయమయ్యాయి, జరిగిన కార్యములన్నీ చూచి వారు భయకంపితులై తమ రొమ్ము కొట్టుకొనిరి. ఆయనను సిలువ వేసిన రోమాశతాధిపతి కూడ యేసు నిజముగా దేవుని కుమారుడని గుర్తించాడు (మత్త 27:54; మార్కు 15:39).

యెరూషలేములో యున్న వారంతా యాభైదినముల మట్టుకు చూడగలిగినది అంతా ఖాళీ సమాధియే. పిలాతును, యూదుల నాయకులును యేసు తిరిగి

లేచారని ఎరుగుదురు. ఆయనను, లేక ఆయన శరీరాన్ని వెదకాలని వారు బంట్రోతులనేమీ పంపలేదు, అపొస్తలులను కూడ వారు ప్రశ్నించలేదు. యేసు తిరిగి లేచినట్లు శిష్యులు కంటె ముందుగా ఆయన శత్రువులే తెలిసికొన్నారు.

యేసు క్రీస్తు తిరిగి లేచారు! ఆయన మరలా చనిపోలేదు. సరిగదా నలువది దినముల మట్టుకు ఆయన తన శిష్యులకు ఆగుపడిన తరువాత పరలోక మందున్న తన తండ్రి దగ్గరకు ఆరోహణమయ్యారు (అపొ.కా. 1:3). ఆయన మేఘముల గుండా కొనిపోబడెను. ఇప్పుడు దేవుని కుడి పార్శ్వమున ఆయన ఆశీనుడై యున్నారు (ఎఫెసీ 1:20;కొలస్స 3:1). ఆయన ఆరోహణము కాక మునుపు తన శిష్యులతో, "పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశముల యందంతటను భూది గంతముల వరకు నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను" (అపొ.కా. 1:8). ఆ వాగ్దానము కొన్నిదినముల తర్వాత అనగా పెంతెకొస్తునాడు నెరవేరెను.

ఆ సందర్భములో వేగముగా వీచు గొప్పగాలి వంటి యొక్క ధ్వనివలె దేవుడు దిగి వచ్చెను. పరిశుద్ధాత్మ దేవుడు అపొస్తలులపై కుమ్మరింపబడెను, అగ్ని జ్వాలల వంటి నాలుకలు విభాగింప బడినట్టుగా వారికి కనబడి ఒక్కొక్కని మీద వ్రాలెను. అపొస్తలులందరు దేవుని గొప్పకార్యములను వారు యిదివరలో నేర్చుకొనని భాషలలో వివరించుటకు మొదలు పెట్టిరి.

అప్పుడు పేతురు లేచి యాభైదినముల క్రితము యేమి జరిగినదో గొప్ప ప్రసంగములో వారికి వివరింప బూనుకొన్నాడు. అతని మాటలు వినుచున్నవారు ఆ సంఘటనకు సాక్షులు మాత్రమే గాక దానికి కారకులు కూడా యని చెప్పాడు. వారు దేవుని కుమారుని హత్యగావించారని నిందించాడు. ఈ మాటలు విని వారు తమరహృదయములో పొడువ బడిరి. సహోదరులారా మేమేమి చేయాలి? అని వారు ప్రశ్నించారు. మారు మనస్సు పొందారు. మూడువేలమంది తమ పాప క్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందారు. వారు ఈ రీతిగా మార్పు జెందుట ద్వారా క్రీస్తు సంఘము పెంతెకొస్తు దినమున యెరూషలేములో ఆరంభ మాయెను.

ఈ లోకంలో యున్న సైన్యము లన్నీ, సమావేశ మవుచున్నన శాసన సభలన్నీ, పాలించిన రాజులందరు యేసుక్రీస్తు వలె మన జీవితాలను తాకినట్లు ఎవరు తాకలేదని చరిత్ర బయలు పరచుచున్నది. మూడువేల మంది ఆరోజు బాప్తిస్మము పొందుట ఒక ఆకస్మిక సంఘటన కాదు. సాతానుడు తానకుతానే ఓడిపోయాడు. సిలువకు మించిన మార్గం ఇంకోటి యేదీ లేదు!.

—చార్ల్స్‌హోడ్జ్

# దేవుడు మానవునికిచ్చేది, పంపించేది
## (What God gives and sends to Men)

*-Earl Edwards*

**పఠన వాక్యము: యాకోబు 1:13-18**

"దేవుడు కీడు విషయమై శోధింపబడ నేరడు, ఆయన ఎవనిని శోధింపడు గనుక ఎవడైనను శోధింపబడినప్పుడు నేను దేవుని చేత శోధింపబడుచున్నానని అనకూడదు. ప్రతివాడును తన స్వకీయమైన దురాశచేత ఈడ్వబడి మరులుకొల్పబడినవాడై శోధింపబడును. దురాశ గర్భము ధరించి పాపమును కనగా, పాపము పరిపక్వమై మరణమును కనును. నా ప్రియ సహోదరులారా మోస పోకుడి. శ్రేష్ఠమైన ప్రతి యీవియు సంపూర్ణమైన ప్రతి వరమును పరసంబంధమైనదై జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును. ఆయన యందు ఏచంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు. ఆయన తాను సృష్టించిన వాటిలో మనము ప్రథమ ఫలముగా ఉండునట్లు సత్య వాక్యము వలన మనలను తన సంకల్ప ప్రకారము కనెను".

**పరిచయము:**

ప్రజలు సాధారణముగా తమ తప్పులను ఇతరులమీద మోపుటకు ప్రయత్నిస్తారు. ఉదా: ఆదికా 3:12 యాకోబు కాలములో కొందరు పరీక్షింపబడుచున్న సమయ శోధనకు గురియై పోయారు (యాకో 1:12). తదుపరి వచనాల్లో యాకోబు ఆ యభిప్రాయము సరికాదని చెబుతున్నాడు.

**శోధనలకు దేవుడు బాధ్యుడు కాదు: (13-15వ)**

-దేవుడు కీడు విషయమై శోధింపబడనేరడు. మత్తయి 5:48 చూడము. గనుక

-ఆయన యితరులను శోధించడు.

1. మనలను బలపరచుటకు ఆయన పరీక్షించును. మనం జయించాలని ఆయన కోరును.

2. మనం పడిపోవాలనే కాంక్షతో ఆయన ఎన్నడు శోధించడు.

3. శోధించేవాడు సాతానే. 1 కొరింథీ 7:5

మనుష్యులు తమ స్వకీయ దురాశలను బట్టి శోధింపబడుదురు. కీడు కొరకు వారికున్న దురాశ వలన శోధింపబడ్డారు. ఉదా: యాకోబు కాలములో (మొదటి శతాబ్దములో), మరియు మన కాలములో కూడ.



**శ్రేష్టమైన ప్రతి సంగతి దేవుని నుండియే కలుగును: (17-18వ)**

-ఆయన శ్రేష్టమైన ప్రతి సంగతిని పైనుండి అనుగ్రహించును.

-ఆయన అప్పుడు ఇప్పుడు కూడ మంచినే జరిగించు చున్నారు.

-ఆయన జ్యోతిర్మయుడగు తండ్రి.

-ఆయన మనకు వెలుగు నిచ్చారు గనుక (మత్త 4:16), చీకటికి బాధ్యుడు కాదు.

-దేవుడిచ్చే శ్రేష్టమైన ఈవులకు క్రైస్తవులే మాదిరి (18వ)

-ఆయన తన చిత్తానుసారముగా మనలను కనెను.

-దానిని ఆయన తన సత్య సువార్త ద్వారా జరిగించెను. ఉదా: మొదటి శతాబ్దపు క్రైస్తవులు, నేటి క్రైస్తవులు కూడ

-ఆయన ఇంకను పైనుండి మనకు మేలు చేయుచున్నారు

-నిజానికి మనమాయన సృష్టించిన వాటిలో ప్రథమ ఫలమై యున్నాము.

**ముగింపు**

-జ్యోతిర్మయుడగు తండ్రియైన దేవునికి ఎవడును చీకటిని, దుర్మార్గతను అంటు కట్టలేదు.

-పాపము చేస్తు యున్నవాడు తన స్వకీయ దురాశలను అనుసరిస్తూనే యుంటాడు. గనుక మారుమనస్సు పొందవలెను.


-అతడు శోధనను తప్పించు కొను మార్గమును వెదకవలెను (1 కొరింథీ 10:13).

-ఎర్ల్ ఎడ్వర్డ్

# ధనము యొక్క దీవెనలు

## (The Blessings of Money)

*-Jim Palmer*



ధనమునుగూర్చి, ఐశ్వర్యమును గూర్చి బైబిలు తరుచు హెచ్చరించుచున్నది. వెర్రివాడైన ధనవంతుడు (లూకా 12:15-21) ధనవంతుడు లాజరు (లూకా 16:19-26), మరియు ధనవంతు డైన యువకుడు (మత్తయి 18:22-26)మొదలగు సందర్భాలను మనం బాగుగా ఎరిగియే యున్నాము. ధనవంతులను గూర్చి చెప్పబడిన ఒంటె సూదిబెజ్జము యొక్క సందర్భాన్ని మనం బాగుగా ఎరుగుదుము (మత్తయి 19:24). మరల యాకోబు 1:9-11లో ధనవంతులను

గూర్చి చెప్పబడిన గడ్డిపువ్వు సందర్భమును కూడ మనం ఎరుగుదుము. అయితే ధనాన్ని గూర్చిన మిగతా బోధను మనం ఎరుగుదుమా?

బైబిలు అంతటిలో ధనము కాదుగాని ధనమునందు నమ్మిక యుంచుట ఖండించ బడినది. యిది మనం ఎరుగుదుమా? (మార్కు 10:24; కీర్త 39:6-7). సమస్త కీడులకు మూలమైనది ధనాశే గాని ధనము కాదని గ్రహించుచున్నామా? (1 తిమో 6:9-10). ధనము దీవెన యని దేవుడు చెప్పినదానిని మనం గ్రహించామా? మరియు ధనధాన్య సమృద్ధి దేవుడిచ్చిన ఆశీర్వాదమని బైబిలు చెప్పుచున్నదని గ్రహించామా! (ప్రసంగి 5:18-19). లేఖనములో చెప్పబడిన అనేక ధనవంతులైన పురుషులు, స్త్రీలను గూర్చి వారి భక్తి విశ్వాసములను గూర్చి ఎన్నడైనా స్టడీ చేసావా?

దిగువ చూపించబడిన ధన వంతులను గమనించుము. వారు దేవునియందు గొప్ప నమ్మిక గలవారు, అయినను గొప్ప ఐశ్వర్య వంతులు. మనం ధన ధాన్యములతో దీవించబడిన వారమైతే ఆదీవెనలను ఎట్లు పయోగించుచున్నాము?

**అబ్రాహాము:** యితడు గొప్ప విశ్వాసవీరుల పట్టికలోయున్నవాడు (హెబ్రీ 11:8-10, 17-19). అతడు దేవుని స్నేహితుడని పిలువబడ్డాడు (యెషయా 41:8; యాకోబు 2:23). అయినను అతడు "వెండి, బంగారము పశువులు కలిగి బహుధనవంతుడై యుండెను" (ఆదికా 13:2), అబ్రాహాము గొప్పవాడాయెను; అతనికి గొర్రెలను గొడ్లను వెండి బంగారములను దాసదాసీజన మును ఒంటెలను గాడిదలును దేవుడు దయచేసెను (ఆదికా 24:35).

**ఇస్సాకు:** "అనేకులు వచ్చి అబ్రాహాముతో కూడను, ఇస్సాకుతో కూడను యాకోబుతో కూడను పర లోకమందు కూర్చుందురని" యేసు చెప్పెను (మత్త 8:11). ఆదికాండము 26:12-14లో గొప్పకరవు వచ్చినను "ఇస్సాకు ఆదేశముందున్న వాడై విత్తనము వేసి ఆ సంవత్సరము నూరంతలు ఫలము పొందెను. యెహోవా అతని ఆశీర్వదించెను గనుక ఆ మనుష్యుడు గొప్పవాడాయెను. అతడు మిక్కిలి గొప్పవాడగువరకు క్రమ క్రమముగా అభివృద్ధి పొందుచు వచ్చెను. అతనికి గొర్రెల ఆస్తియు గొడ్ల ఆస్తియు దాసులు గొప్ప సమూహామును కలిగి యుండెను" అని చదువగలము.

**యాకోబు:** అదేరీతిగా యాకోబు కూడ పశువులు, గాడిదలు మందలు దాస దాసీజనము కలిగి యుండినట్లు ఆదికాండము 32:5లో చెప్పబడి యున్నది.

**బోయజు:** ఇతడు యేసుక్రీస్తు యొక్క ఒక మూలపురుషుడు, రూతుయొక్క భర్త అయినను అతడు గొప్ప ఔదార్యము గలమనుష్యుడు. "అతడు చాల ఆస్థి పరుడని" బైబిలు చెప్పుచున్నది (రూతు 2:1).

**యెహోషాపాతు:** ఇతడు యూదారాజు. అతడు యెహోవా నియమించిన మార్గములో నడచినవాడు, నమ్మకమైన దేవుని దాసుడు. "అతనికి ఐశ్వర్యమును ఘనతయు మెండుగా కలిగెను. (2 దినవృ 17:3-5).

**హిజ్కియా:** ఇతడు యూదా యొక్క మరియొక రాజు. "అతడు తనపితరుడగు దావీదు చర్యయంతటి ప్రకారము యెహోవా దృష్టికి యదార్థముగా ప్రవర్తించెను (2 దినవృ 29:2). అతడు గొప్ప ఐశ్వర్య వంతుడు. అతనిగూర్చి బైబిలు ఇట్లు చెప్పుచున్నది. "హిజ్కియాకు అతి విస్తారమైన ఐశ్వర్యమును ఘనతయు కలిగెను. అతడు వెండి బంగారములను రత్నములను సుగంధ ద్రవ్యములను డాళ్లను నానావిధములగు శ్రేష్టమైన ఉపకరణము లను సంపాదించి వాటికి బొక్కసములను కట్టించెను. ధాన్యమును ద్రాక్షారసమును తైలమును ఉంచుటకు కొట్లను, పలు విధముల పశువులకు శాలలను మందలకు దొడ్లను కట్టించెను. మరియు దేవుడు అతనికి విస్తారమైన కలిమిదయచేసి నందున పట్టణములను విస్తారమైన గొర్రెల మందలను పసుల మందలను అతడు సంపాదించెను" (ఇదినవృ 32:27-29).

**యోబు:** మనము యోబు యొక్క ఓర్పును, సహనమును యదార్థతను బాగుగా ఎరిగి యున్నాము. "అతనికి ఏడు వేల గొర్రెలును మూడువేల ఒంటెలును, ఐదువందల జతల ఎడ్లును, ఐదువందల ఆడుగాడిద లును కలిగి బహుమంది పనివారును అతనికి ఆస్థిగా యుండెను గనుక తూర్పుదిక్కు జను లందరిలో అతడే గొప్పవాడుగా ఉండెను" (యోబు 1:3). విశ్వాసపరీక్షలో యోబు నిలిచిన తరువాత, అతడు తన స్నేహితుల నిమిత్తము ప్రార్థన చేసినప్పుడు యెహోవా అతని క్షేమ స్థితిని మరల అతనికి దయచేసెను. మరియు యోబునకు పూర్వము కలిగిన దానికంటె రెండంతలు అధికముగా యెహోవా అతనికి దయచేసెను. మరియు అతని సహోదరు లందరును అతని అక్క చెల్లెండ్రందరును అంతకుముందు అతనికి పరిచయులైన వారును వచ్చి అతనితో కూడ అతనియింటి అన్నపానములు పుచ్చుకొని యెహోవా అతనిమీదికి రప్పించిన సమస్తబాధను గూర్చియెంతలేసి దుఃఖము పొందితివని అతని కొరకు దుఃఖించుచు అతని ఓదార్చిరి. ఇదియుగాక ఒక్కొక్కడు ఒక వరహాను, ఒక్కొక్కడు బంగారు ఉంగర మును అతనికి తెచ్చి యిచ్చెను. యెహోవా యోబును మొదట ఆశీర్వదించిన దానికంటె మరి అధికముగా ఆశీర్వదిం చెను. అతనికి పదునాలుగు వేల గొర్రెలును ఆరువేల ఒంటెలును, వెయ్యిజతల యెడ్లను, వెయ్యి ఆడు గాడిదలును వుండెను"(యోబు 42:10-12).

**అరిమతయి యోసేపు:** ఇతడు చాల ఆసక్తిపరుడు. అతడు యేసుక్రీస్తు యొక్క రహస్యశిష్యుడు (మత్తయి 27:57; యోహాను 19:38). సమాజమందిరపు సభ్యుడు (మార్కు 15:43), యేసును

పట్టుకొనుటకు అసమ్మతి వ్యక్తపరచినవాడు (లూకా 23:51), రాజ్యము కొరకు ఎదురు చూచుచున్నవాడు (మార్కు 15:43; లూకా 23:51), అతడు సజ్జనుడు, నీతిమంతుడు (లూకా 23:50), యేసును సమాధిచేసిన తోట యజమానుడు (మత్త 27:50; లూకా 23:53; యోహాను 19:41). అతడు ధనవంతుడు (మత్తయి 27:57).

**జక్కయ్య:** అతడు యేసును చూడగోరి మేడిచెట్టు ఎక్కిన పొట్టివాడు మాత్రమే కాదుగాని అతడు మిగుల ఆస్థిపరుడు. యేసు వలన రక్షణ పొందిన వాడు (లూకా 19:1-10). అతడు పన్ను వసూలు చేసే ధనవంతుడు మాత్రమే కాదుగాని, దేవుని రాజ్యములో సభ్యుడుగా చేర్చబడుటకు అర్హత గలవానిగా యేసు అతనినిఎంచెను.

**తబితా:** ఈమె కూడ ఆస్థి పరురాలిగానే మనకు లేఖనములో కనబడుచున్నది. ఏలయనగా "ఆమె సత్క్రియలను ధర్మ కార్యములను బహుగా చేసియుండెను" (అపొ.కా. 9:36). ఆమె కష్టజీవి, తన చేతులతో అంగీలను, వస్త్రములను కుట్టుచుండెను. ఆమె చనిపోగా పేతురు ఆమెను బ్రదికించెను. ఆమె పలుకు బడి కలిగిన స్త్రీ. ఏలయనగా ఆమె తిరిగి బ్రదికినదని యొప్పేయందంతట తెలిసి నప్పుడు అనేకులు ప్రభువునందు విశ్వాస ముంచిరి" (అపొ.కా. 9:42ద).

**లూదియ:** ఫిలిప్పయి పట్టణములో పౌలు సువార్త బోధింపగా లూదియ బాప్తిస్మము పొందెను (అపొ.కా. 16:15). ఆమె ఊదారంగు పొడిని అమ్మేది. ఆరోజులలో ఊదారంగు రాజ రికమును, ఐశ్వర్యమును సూచించేది. గనుక ఆమె ధనవంతు రాలని మనము చెప్పుకో వచ్చును. ఆమె క్రైస్తవురాలవగానే తనకు రక్షణ సువార్తనందించిన వారికి ఆతిధ్య మిచ్చి తన ధనమును ప్రభువుకొరకు వినియోగించుటకు మొదలిడెను (అపొ.కా. 16:12-15).

ఇట్టి విధముగా ధనవంతులై యుండియు దేవునియెడల నమ్మకముగా యున్న వ్యక్తులను గూర్చి పదేపదే లేఖనములు మనకు తెలియజేయుచున్నవి. బైబిలు సూత్రములను బట్టి ఒకడు ఆర్థికముగా సంపన్నుడై యుండియు తండ్రియైన దేవునితో సత్సంబంధమును కలిగి యుండుట సాధ్యమే. మనము ధనము సంపాదించుకొనుటకు అవకాశము కల్పించినవాడు ఆయనే (ద్వితి 8:18; యాకోబు 1:17). మన ఆత్మవర్ధిల్లు ప్రకారము మనము అన్ని విషయముల లోను వర్ధిల్లాలని ఆయన కోరుచున్నారు (3 యోహా:2). తమ అవసరములను ఇతరుల అవసరములను తీర్చునట్టి దేవుని నమ్మకముగాయున్న క్రైస్తవులు సేవించు చున్నారు. లేమిలోయున్న వారికి క్రైస్తవులు సంతోషముతో సహాయము చేయుదురు. ధారాళముగా, హృదయ పూర్వకముగా ఇచ్చుట వలన దేవుడు మహిమ పరచ బడును. దానివలన యితరుల

అవుసరములు తీర్చబడును, సువార్త ప్రకటింపబడును, యితరులను క్రీస్తు ప్రేమకు పరిచయము చేయును. తన ప్రజలు బీదవారై యుండాలని దేవుడు కాంక్షించరు; వారు సంపన్నులైతే ఆయనకు అభ్యంతరము వుండదు. తాము ఏ స్థితిలో యున్నను ఆస్థితిలోనే దేవునికి నమ్మకముగా యుండాలని ఆయన కోరుకొనును. నీవు సంపన్నుడవైతే నీ ధనాన్ని ఎట్లు వినియోగించుచున్నావో అది లెక్కలోనికి వచ్చును.

ధనవంతుల యెడలను వారు సాధించిన విషయముల యెడలను మనం సంశయములు వెళ్లబుచ్చుట కంటే, పరలోకమందు ధనము కూర్చుకొనుటకు ప్రతివాడు ప్రయత్నించ వలెను. అట్లు చేస్తే ఉదార స్వభావము కలిగి దానధర్మ క్రియలను చేయువారిని అనేకులను మనము చూడగలము.

ఈ లోకమందు ధనవంతు లైనవారు అనేకులు దేవుని పనికి ధారాళముగా యిచ్చి, యితరులకు తమవంతు సహాయ పడుచు గొప్ప ఆనందమును ఇప్పటికే అనుభవించుచున్నారు. అలాగే క్రీస్తు యొక్క జ్ఞానమందు ధనవంతు లైనవారు, ఆయన యిచ్చిన వరమును, అనుగ్రహించిన భద్రతను, ఆశీర్వాదములను పొందుచు యితరులను క్రీస్తులోనికి తప్పక నడపాలి. దేవునిలో ధనవంతులుగా యుండాలంటే స్త్రీ పురుషులను క్రీస్తులోనికి నడపాలి.

-జిమ్ పామర్

